# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*

*************************************************************************************



*************************************************************************************

క్రిస్‌మస్, నూతన సంవత్సర అనేక శుభాకాంక్షలతో

*************************************************************************************

[redacted]

Non-Profit
Org.
Bulk Rate
US Postage
PAID
[redacted]

DECEMBER 1986

# WE GO HOME EVERY DAY.

When you want to go home to India you naturally think of Air-India. We go home every day. We depart every night from New York to London and India. We have the fastest flights, too.

What's more, you'll feel at home the moment you board an Air-India flight. We have Indian flight attendants. We have four channels of Indian music. We provide you with the latest Indian movies. And we offer you the authenticity of vegetarian and non-vegetarian Indian cuisine. And western cuisine, too.

There's no place like home. And no airline like Air-India.

Come home with us. We're your airline.




एअर-इंडिया

**AIR-INDIA**

**WE'RE YOUR AIRLINE**

For arrival and departure information 718-632-0100
TOLL FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; New York City 212-751-6200 • For Reservation Cancellations-212-751-8398

# కట్టు గుడ్డల్లేని కర్షకుడు

పడమర దిక్కున సూర్యుడు ఎర్రబడ్డాడు అయినా అప్పలయ్య దున్నటం మానలేదు. వంటి మీద చెమట బిందువులు నిలిచాయి. వాడి కళ్ళలో అలసట అలముకొంది. వాడి చేతులు బొబ్బలెక్కాయి.

దున్నిన భూమిలో పత్తిగింజలు నాటాడు. ఎరువులు అరువుగా తెచ్చి జల్లారు. మంచి పంట పండాలని ఊరి దేవత పోలేరమ్మకు మేకని బలిచ్చాడు.

కాలం గిరుక్కున తిరిగింది. అప్పుడు ఓ రోజు ప్రొద్దున



గంజినీళ్ళు త్రాగి పొలానికి బయలు దేరాడు. ప్రత్తి చెట్లు ఏపుగా పెరిగి ప్రత్తి విరగకాసింది. ఇక నాల్గురోజులుంటే ప్రత్తిని కోయవచ్చు అనుకొన్నాడు. నిప్పులు చెండే ఎండవాడి ఒంటిని కాలుస్తోంది. అయినా ప్రత్తి పంట సంరక్షణ వాడు మానలేదు. ఆ రోజు వాడి కళ్ళలో మెరపు మెరిసింది. పంట కోశాడు. తీసిన ప్రత్తి అమ్మగా రూ 400 లు మాత్రం వచ్చింది. మరలా పంట వెయ్యడానికి వాడు డబ్బుని దాచాడు. ప్రత్తి పండించినా, ఆ ప్రత్తితో తయారయ్యే మంచి బట్టను కట్టుకోలేక పోతున్నాడు. పట్టెడు మంచి అన్నం తినలేక పోతున్నాడు. ఇది భారత దేశంలోని ఓ కర్షకుని కథనం.

అది ఓ మహానగరం. ఆకాశాన్ని అంటే అంతస్థులున్న ఓ హొటల్లో ఒక మిల్లు బట్టల ఆఫీసర్ల సమావేశం జరుగుతోంది. గది అద్దె ఒక రోజుకి వెయ్యి రూపాయిలు. భోజనం 1కి 100 రూపాయిలు. ఆ సాయంత్రం త్రాగుడు ఖర్చు-1800 రూపాయిలు. వారి శరీరాల మీద 1500 రూపాయిల ఖరీదు చేసే కోట్లు. హోటల్ లైట్లు జిగేల్ మంటున్నాయి. ఆ కంపెనీ యజమాని 'లాభాల' జోరులో విలాసంగా "ఛీర్స్" అన్నాడు.

కానీ, అక్కడ-నిప్పులు చెరిగే ఎండలో, గంజినీళ్ళు త్రాగి, వంటిపై గుడ్డలు కూడా లేకుండా, మరనాగలి పట్టుకు దున్నుతూనే ఉన్నాడు ప్రత్తి పండించే రైతు ఓ బడుగు జీవి. ఇదేమీ పట్టనట్టు పడమర సంధ్యారాగం ప్రఫుల్లంగా ఉంది.

—కె.మురళీమోహన్

మీకందరకు క్రిస్మస్
శుభాకాంక్షలు
— తె. క. స. —









HOLIDAY GREETINGS FROM TELUGU FINE ARTS SOCIETY

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్య పత్రిక

సంపుటి: 3 డిసెంబరు, 1986 సంచిక: 12

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )

77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1986–1988**

President
Dr. Rama K. Jonnada
(201)267–1764

Vice President
Mr. Ram Ammanamanchi
(718)565–7543

Secretary
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick NJ 08816
(201)821–4268

Treasurer
Ms. Nirmala Akkapeddi
(201)267–7424

**Committee Chairpersons**

Cultural
Mr. Chintalpati S. Sastri
(201)390–4037

Educational
Mr. Sankara Rao Polepalli
(201)445–3279

Literary & Public Relations
Dr. K. V. Rao
(718)886–4647

Philanthrophic
Ms. Mangala Gouri Manikonda
(201)297–7422

Social
Ms. Vijayalakshmi Chimmiri
(718)445–6098



*Editor*
Dr. Kidambi Raghunath
1, Woodlake Dr.
Piscataway, NJ 08854
(201)463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.



అట్టమీది బొమ్మ: "నటరాజ"
చిత్రకారుడు: "నాని" (పురాణం రాజేంద్రప్రసాద్, విజయవాడ ఆంధ్రప్రదేశ్.


తొలి పలుకు: తెలుగు కళాసమితి స్థాపించి ఈ నెలతో మూడు సంవత్సరములవుతుంది. ఈ మూడు సంవత్సరములలో సాధించినవి ఎన్నో ఉన్నా సాధించవలసినవి కూడా వున్నాయి. సారస్వత సాంస్కృతిక కార్యక్రమములను ఎన్నింటినో దిగ్విజయంగా నడిపాము. మంచి sound system ను కూడా కొనడమయింది. ఇంకా కొన్ని మైక్రోఫోన్లు కొనగలుగుతే ఎంతో బాగుంటుంది. తెలుగు జ్యోతి" ఇంకా పటిష్ఠం చేయాలి. మీ సహాయం కావాలి.

సనత్ నగర్ సాంస్కృతిక సంఘము పర్యటన ముగిసింది. ఏప్రిల్ నుండి జూన్ 1987 వరకూ (ప్రఖ్యాత విద్వాంసుడు చిరంజీవి "మాండొలిన్" శ్రీనివాస్ అమెరికా పర్యటన గురించిన సన్నాహాలు జరుగుతున్నాయి. త్వరలోనే వివరములను తెలుపుతాము.

వచ్చే సంవత్సరం జూలై 11-12వ తేదీలలో St. Louis లో జరుగబోవు ఆరవ తెలుగు సమ్మేళనము గూర్చిన వివరములు ఈ పత్రిక 29వ పేజీలో వున్నవి.

జనవరి 8,9,10, 1987 హైదరాబాదులో జరుగుతున్న Primary Health care conference వివరములు 28వ పేజీలో వున్నవి.

ఇప్పుడే అందిన సమాచారమును బట్టి జనవరి 5,6, 1987 తేదీలలో హైదరాబాదులో TANA CHAMBER of Commerce, Telugu Scientists in America, Federation of Andhra Pradesh Chamber of Commerce and Industry సంయుక్తంగా Conference on Industry and Investments ను నిర్వహిస్తున్నట్లు తెలిసినది. CHRISTMAS and Holiday Greetings తో.

--కిడాంబి రఘునాథ (కి.ర.)

విషయసూచిక ............INDEX:


1. కట్టుగుడ్డల్లోని కర్షకుడు .. కె. మురళీమోహన్ ........ 3
2. మామూలు ........ 5
3. కే. కే. వేంకటావధాని దివాకర్ల ........ 6
4. 20 QUESTIONS .... KVRAO ........ 7
5. దీవెన .. పోటీ కథ ... కె. పాలజాస్వరి ........ 8,9
6. పెదమనిషి - గేయం .. రావి రంగారావు ........ 9
7. మాయావినోదం ... బి.వి. పట్టాభిరామ్ ........ 10
8. రిజర్వేషన్ - .. గేయం .. బి. వేణుగోపాలకృష్ణ ........ 10
9. Your Taxes - Dama Venkiah ........ 11
10. కొఢి .. కథ ... పాలకూర సీతాలత ........ 12
11. YOUR Q's .. OUR A's ........ 13
12. ఏజ్నూహై జిందగీ .. పోటీకథ .. శివల జగన్నాథరావు ........ 14,15
13. వార్తలు ........ 16,17
14. తెలుగు సాంస్కృతిక కేంద్రం ... సంక్రాంతి ........ 17
15. దీపావళి ... సమీక్ష ........ 18
16. సనత్ నగర్ సాంస్కృతిక సంఘం సమీక్ష ........ 19
17. శృంగార తరంగిణి .. మాదుగుల ఘనశర్మ ........ 20
18. Hindu Religion .. Dr. Venkat Kanumalla ........ 21
19. PROBLEM OF THE MONTH ........ 21
20. ముఖముల్ దుప్పటి ... కథ ... నందం రామారావు ........ 22,23
21. చేటుపెయ్యి .. పోటీకథ ... కాంపెల్ల విశ్వం ........ 24,25
22. ఆదుకోవయ్య దేవా .. గేయం .. కనకారావ్ సలాడి ........ 25
23. వంశీ సూక్తులు ........ 25
24. పంతులమ్మగారి పరితాపం .. రాణీ రెంబరాజు ........ 26
25. వంటా-వార్పు ... రాణీ రెంబరాజు ........ 26
26. Appeals ........ 27
27. చౌరస్తా .. కథ ... కాళ్లూరి వసుమతి ........ 27
28. PRIMARY HEALTH CONFERENCE ........ 28.
29. వెలుతురు జెండా .. గేయం .. సాంధ్యశ్రీ ........ 28
30 SIXTH CONFERENCE ........ 29
31 వ్యాధులతో యుద్ధం .. విజయలక్ష్మి రామకృష్ణన్ ........ 30
32. ANSWERS TO 20 Q's ........ 31
33. జన్మలక్షణము - ఇ. వేదవ్యాస ........ 32,33
34. వర్షంలో మనిషి .. పి. మస్తీ మురళి ........ 33,34



ADS: AIRINDIA .. 2; JEWELS INDIA ... 3; DATA GURU .. 5; THOGA VISWAN .. 6; ALI ... 6; SKYLINE .. 7; GUDAVALLI .. 9; PAUL R. RAJAN ... 9; DAMA ... 10; MUKKAVALL .. 12; SARI EMPORIUM .. 12; BANK OF BARODA .. 13; DELHI PALACE .. 15; LAKSMI PALACE ... 16; NEETHA CORALS .. 16; RADHIKA NAGUBANDI ... 17; INDIA BAZAAR .. 18; MANIKONDA .. 19; N. SETHIA .. 19; CORAL AND JADE NOVELTY .. 20; STATE BANK OF INDIA .. 22; RK VIDEO ... 23; VRD SYSTEMS ... 23; FORTH MARETING .. 25; KRISHNA VEMPATY – 26; SHAMIANA .. 26; STATE BANK OF INDIA ... 27; VIJAYA RADHA-KRISHNA .. 28; KAMALA ... 30; RAM KOLLURI ... 31; SAPNA SAREES .. 35; SAM & RAJ ... 36



**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

**మామాట:** ఈ సంచిక తెలుగు కళా సమితి ద్వారా నిరంతరాయంగా, నెలనెలా సర్వాంగసుందరంగా వెలువడుతున్న 36వ సంచిక. తెలుగు జ్యోతి అఖండంగా వెలుగుతోంది అన్న మీ అభిప్రాయాలే ఈ జ్యోతికి చమురు. దీన్ని రక్షించడం, భవిష్యత్తులో కడగండ్ల పాలుపడకుండా చేయగల శక్తి మీలోనే వుంది. ముఖ్యంగా సభ్యత్వం ఎక్కువగా చేయగలగాలి. వ్యాపార ప్రకటనలూ కావాలి. కానీ ఈ ప్రకటనదారుల వద్దనుండి ఓకేసారి ద్రవ్యం సమకూర్చడం కష్టమే. ఈ పత్రికకు తన కాళ్ళమీద నిలబడే శక్తి సభ్యుల దగ్గరనుండే రావాలి. వేయిపైన సభ్యత్వం స్వీకరించగలిగితే News-paper rate ద్వారా Mail చేయగలవీలుంటుంది. అప్పుడు ఏ కాలంలో నా పత్రిక మీకు అందుతుంది. మీ మీ స్నేహితులను, పరిచయస్తులను యావజ్జీవ సభ్యత్వము తీసుకోమనండి. ప్రతినెలా వెలువడుతూ యునైటెడ్ స్టేట్సులోని అన్ని రాష్ట్రములకు వెడుతున్న పత్రిక ఈ జ్యోతి ఒకటే!!! (సమర్పణ: Non profit organization ద్వారా) కనుక ఆదరం చేయక, విమర్శలను, విమర్శల మీద అభిప్రాయములను, అభిప్రాయముల మీద తాత్పర్యములను లెక్క చేయక ఈ జ్యోతి విస్తరణకు తోడ్పడండి. మీ సలహాలనివ్వండి. క్రొత్త IRS Rules ప్రకారం వచ్చే సంవత్సరం నుండి NON-ITEMIZERS, CHARITABLE CONTRIBUTIONS మీద DEDUCTIONS తీసుకునే వీలుండదు. కాబట్టి ఇప్పుడే త్వరపడండి. DEC. 31 లోపల పంపించండి. ప్రక్కన వున్న దరఖాస్తును నింపి పంపండి.

కి.ర

This is the 36th uninterrupted issue of TELUGU JYOTHI. Your cooperation and help are absolutely essential for its continued growthand self-reliancy. A thousand memberships will give it a newspaper status with mailing privileges. Please make many of your friends and acquaintances members. We believe that this is the only Telugu monthly from a non-profit organization that is reaching almost all states of the United States ACCORDING TO THE LATEST IRS RULES, THIS IS THE LAST YEAR FOR DEDUCTIONS FOR CHARITABLE CONTRIBUTIONS FOR THOSE WHO DO NOT ITEMIZE DEDUCTIONS. Please become a life member of TFAS to receive Jyothi without fail. (KR)

*****************************************

We are pleased to inform that the Board of Directors of IEEE (Institute of Electronic & Electrical Engineers) elected Dr. MURTY P. BHAVARAJU a FELLOW OF IEEE with the citation for leadership in advancement of the science of power system reliability assessment. Dr. Bhavaraju is employed by PSE&G for 17 years and he is the Reliability & Advance Technology Manager. He has his Bachelor's in EE from Andhra U., M.E. from IISc, Bangalore, M.Sc. & Ph.D. from U. of Sasketchewan, Canada. He is one of our ardent supporters and is a frequent contributor to JYOTHI. TFAS wishes him many more successes in future. CONGRATULATIONS!!!

## THE TELUGU FINE ARTS SOCIETY, Inc.

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )
77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళా సమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM

19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________ LAST ______ FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________________ LAST ______ FIRST

CHILDREN/ DATE OF BIRTH ____________ ____________

ADDRESS: ______________________ NO./STREET/APT.NO.

______________________ CITY/STATE/ZIP CODE

PHONE: ______________________

OCCUPATION: ____________ MEMBER'S ____________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18/YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS c/o Ms. Nirmala Akkapeddi, 40 Whitewood Drive, Morrisplains, NJ 07950. Phone: (201) 267-7424

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

Editorial Committee
Dr. Kidambi Raghunath
Dr. K.V. Rao, Mr. Laxminarayana Tangirala, Mr. Mahesh Saladi,
Dr. K.V.R. Chari.

WE DELIVER THE BEST IN THE BUSINESS!
SPECIAL SALE ON DEMO UNITS
LATEST IBM-PC AT IN STOCK
Hayes IBM HERCULES EPSON jr. PGS apple AMDEK COMPAQ QUADRAM CORPORATION OKIDATA WANG
(Our prices are the lowest in New York)
DON'T COMPROMISE: COME TO THE SPECIALISTS!
We Will Write Programs To Meet Your Business Needs.
PERIPHERALS: • MONITORS – all brands • PRINTERS • DISK DRIVES • MODEMS
SOFTWARE: • ACCOUNTING • EDUCATIONAL • MEDICAL • GAMES • TRAVEL AGENCY
DATAGURU
75-23 Broadway, Elmhurst, N.Y. 11373 (718) IBM-6100

## కీర్తి శేషులు ఆచార్య దివాకర్ల వేంకటావధాని

ప్రముఖ కవిపుంగవులు, సాహితీవేత్త, విమర్శకులు, వక్తలు నైన ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారు తమ 73వ యేట, అక్టోబరు 24, 1986న పరమపదించారని తెలుపుటకు చింతిస్తున్నాము. అది 1958 వ సంవత్సరం. హైస్కూలులో చదువుతున్నప్పుడు నేను, ఇంకో స్నేహితునితో కలిసి హైదరాబాదు శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయం లోని ఒక సభకు వెళ్ళాం. అప్పుడే శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి ప్రసంగం ముగిసింది. ఆ తరువాత ఒక స్ఫురద్రూపి, ఆజానుబాహుడు యైన వ్యక్తి గంభీర కంఠంతో, చక్కని తెలుగు నుడికారాలతో, తెలుగు సాహిత్యం లోని మెళకువలను, "మనుచరిత్ర" లో ప్రవరుడి మనోవేదన గురించి చెప్పడం మొదలెట్టారు. ఆయనెవరని అడగ్గానే ప్రక్కనున్న వ్యక్తి అంతమాత్రం తెలియదా అని ప్రశ్నార్థకంగా "దివాకర్ల" గారని రహస్యంగా చెప్పాడు. ఆ తరువాత కనీసం ఒక డజను సార్లు ఆయన ఉపన్యాసాలను వినే భాగ్యం కలిగింది. ఆయనే ఒక తెలుగు సంస్థ. సాహిత్యంలోని ఏ విషయాన్నైనా సరే తడుముకోకుండా, మూలమూలల్లోని పద్యములను, సంఘటనలను ఉదహరిస్తూ తెలుగు యొక్క అందాల్ని, లోతుల్ని విపులీకరించి చెప్పగల మహానుభావుడు. 1913 లో పశ్చిమ గోదావరి జిల్లా లోని ఎండగండి గ్రామంలో, తిరుపతి వెంకట కవులలోని దివాకర్ల తిరుపతి శాస్త్రి గారి అన్నగారికి జన్మించారు. 1934లో ఆంధ్ర విశ్వవిద్యాలయములో B.A. (HONS), 1936లో M.A. (HONS.), 1956లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో Ph.D. (నన్నయ పూర్వయుగం ఆయన థీసిస్), 1978 ఆంధ్ర విశ్వవిద్యాలయం "కళాప్రపూర్ణ" బిరుదులను చేకొన్నారు. సుమారు 200 విమర్శనలను, 34 పుస్తకములను రచించారు. అందులో "నన్నయ భారతం", "ఆంధ్ర వాఙ్మయ చరిత్ర" ప్రసిద్ధికెక్కాయి. తెలుగు చరిత్రలో మరో తార రాలిపోయినా, ఆయన మూర్తిం మనమధ్య ఎప్పుడూ వుంటారు ........

కె.ర.


Live the good life.

THE EQUITABLE
Financial Services

The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 549-7575
(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IRA New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE.



718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

Youth Forum

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.Rao.

In this forum, every month 20 interesting questions will be asked and the answers provided elsewhere in this issue. This time the questions are about the States of U.S.A.

1. Adolf Hitler of Germany once wanted to rule the entire world, including USA. He owned some land in USA. In which state was his land ?
2. Amongst all the states, in which state has a person has more chances of dieing by accident than by natural disease ?
3. Which state wanted to auction the famous Statue of Liberty and why ?
4. Which state has the least population ?
5. Which state produces highest amount of silver ?
6. Which state has the highest and lowest elevations of ground ?
7. Which is the 'Keystone State' and why is it called so ?
8. Which state has the telephone area code 907 ?
9. In which state, is one of the world's busiest airports located and yet not named after any person ?
10. Which two states share the continental divider ?
11. Which two states outlawed slavery first ?
12. Which two states were entirely created out of another state ?
13. Which two states produce the highest alcoholic beverages in U S A ?
14. Name two states where milk is the costliest.
15. Name the two states which have the highest French speaking people.
16. Name two New England states whose capitals have the highest populations also (in their respective states).
17. Which two states still have confederate battle sign on their flags.
18. Name four states in order of their size (area).
19. Name four states which held most of the baseball world series.
20. Name all states whose capitals start with 's'.

Answers on page no.31

IATA

**With Best Compliments From**

*" For a fare deal ........" dial*

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..................

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.**

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more information please call:-*
*Mr.VIVIAN or*
*Mr.CHALAPATHI N.RAO*
*Chairman*

*Tel : 212-573-9016*
*212-370-9392*
*Telex : (ITT) 4941370*
*(answer back) SKYLINE*

తెలుగుకళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన కథ

# దీవెన

## కె. పాలభాస్కరి

'గంట క్రితం సంధ్యకి, ఇప్పటి సంధ్యకీ ఎంత తేడా కనిపిస్తోంది! ఆ నవ్వు, గలగల కబుర్లు ఏమయ్యాయి. ఈ మౌనం ఏమిటి? శూన్యంలోకి చూసే ఆ చూపులు పక్కన ఉన్న నా ఉనికినే గమనించనంతగా ఎందుకు వుంది? ఆరోగ్యం బాగోలేదా?' మెల్లగా సంధ్యవైపు తిరిగి:

''సంధ్యా......సంధ్యా...''

''ఊ'' ఎటో చూపులు.

''అలా వున్నావేం?''

''..........................''

''రైలు టైముకే వచ్చింది'' నవ్వుతూ అన్నాను.

''మీ అన్నయ్య వాళ్ళ ఊరురమ్మన్నాడు''.

''ఊ''

''వెళ్దామా?''

''ఊ''

''నేను చేప్పేది వింటున్నావా?''

''ఊ''

''ఏమన్నానో చెప్పు''

''ఏమిటి?'' చిన్నగా అంది.

''నేను చెప్పింది వినలేదు కదూ!''

''ఊ''

''ఊ...ఏమిటి? వచ్చినప్పటి నుంచి చూస్తున్నాను. ఆ పరధ్యానం ఏమిటి? ఏమయింది నీకు? మీ అన్నయ్య వెళ్ళిపోయాడనిదిగులా?'' చివరి మాటకి నా స్వరం లాలనగా మారింది.

''కాదు''

''మరేమిటి?''

''అన్నయ్య దీవించిన దీవెన గురించి ఆలోచిస్తున్నాను''

''ఏమని దీవించాడేమిటి?'' నవ్వుతూ అన్నాను.

''నాకు కొడుకు పుట్టాలని''

''మరింకేం! ఆనందంతో గంతులువెయ్యక, ఈ నిరాశ దేనికి?''

''నాకేమీ గంతులు వెయ్యాలని లేదు!''

''అదే......ఎందుకని?''

''మొగపిల్లాడిని పెంచాలంటేనే భయంగా వుంది''.

''భయం దేనికి......మొగపిల్లాడి తల్లివయితే



నీకెంత గౌరవం''.

''ఏమో బాబు...అబ్బాయి అంటేనే భయంగా వుంది''.

''పెద్దవాడయి ప్రేమ వివాహం చేసుకుంటాడని భయమా?''

''కాదు''.

''మనల్ని వదిలేసి ఫారెన్ వెళ్ళిపోతాడని దిగులా?''

''మన అబ్బాయి ఫారెన్ వెళ్ళాలంటే చదువుకోవాలికదా!''

''చదివిద్దాము''.

''మనం చదివించినా వాడుచదువుకోవద్దూ!''

''ఎందుకు చదువుకోడు''.

''ఈ రోజుల్లో పిల్లలు చెప్పిన మాట వినరండి. తల్లితండ్రులంటె బొత్తిగా భయం లేదు. చెప్పిన మాట వినరు. స్ట్రయిక్‌లు అంటారు...అల్లర్లు చేస్తారు. వాళ్ళు హీరోలను కుంటారు. మనకి అబ్బాయి వద్దండి'' దిగులుగా అంది సంధ్య.

''మన బాబుని చాలాజాగ్రత్తగా పెంచుకుందాము'' ధైర్యం చెప్పాను.

''లాభం లేదండి'' నిరాశగా అంది.

''పోనీ...పాప బాగుంటుందేమో? నీలాగే అందంగా వుంటుంది. చెప్పిన మాట వింటుంది. బుద్ధిగా మన మాట వింటుంది. ఏమంటావు?''

''ఆడపిల్లయితే...మన పనులు చెయ్యాలా? ఎంత ములకనగా మాట్లాడుతున్నారూ'' ఆవేశంతో అంది సంధ్య.

''ఛ...ఛ...సరిగ్గా అర్థం చేసుకో సంధ్యా''

''.........'' కోపంతో మూతి ముడిచింది.

''మన పాపని బాగా చదివిద్దాము- సరేనా'' బ్రతిమాలే ధోరణిలో అన్నాను.

''ఏమిటోనండి...కాలేజీకి పంపాలంటేనే భయంగా వుంది. ఆడపిల్లకి రక్షణ లేదు. దేశంలో ఎన్నిమార్పులు వచ్చినా ఆడపిల్ల జీవితంలో మార్పులేదు. ఆడపిల్లకి గౌరవంలేదండి. ఆడపిల్లంటె ఆటవస్తువనుకుంటున్నారు. రోడ్డు

"తెలుగు జీవిత విధానం - నే జూసిన వైవిధ్యం" అనే శీర్షిక క్రింద ఈ పోటీలకు వచ్చిన కథలను చదివి మీ అభిప్రాయములను వ్రాయండి. మొత్తం కథలు 18. 12 కథలకు 250 రూ॥లు బహుమతులు. మిగతా వాటికి 100 రూపాయల చొప్పున. మీ అభిప్రాయము తే మాకు Encouragement.
— కె.వ.

మీద అమ్మాయిల్ని నడవనిస్తున్నారా? సాటి మనిషిగా గుర్తిస్తున్నారా? ఎన్ని అవమానాలో భరించాల్సి వస్తోంది''– సంధ్య కళ్ళుతడయ్యాయి చెప్పినప్పుడు.

''పాపకి ఇంట్లోనే 'ట్యూషన్' పెట్టి చదివిద్దాము. మంచి కుర్రాడిని చూసి పెళ్లి చేద్దాము. మన పాప సుఖంగావుంటుంది. అవునుకదూ?''

''అమ్మో... పెళ్ళే! పెళ్ళంటేనే గుండె దడదడలాడుతోంది.''

''ఎందుకు?''

''అమ్మో...పెళ్ళంటే మాటలా. ఎన్నో రకాలుగా ఆలోచించాలి! ముందు అబ్బాయికి ఎలాంటి వ్యసనాలు లేకుండా వుండాలి. వేలకి వేలు గుమ్మరించే శక్తి వుండాలి. అత్తా, ఆడబడుచులు మంచివాళ్ళయి వుండాలి. ఇవన్నీ మన చేతుల్లో వున్నాయా? మనం చెయ్యగలమా? మన పాపని సుఖపెట్టగలమా?'' బొంగురు పోయిన కంఠంతో దిగులుతో అంది.

''సంధ్యా...మీ అన్నయ్య దీవెనకి నీలో ఇన్ని రకాల ఆలోచనలు పుట్టుకొచ్చాయా. దేనికీ సరయిన సమాధానం దొరకలేదు. అవ[illegible]?''

## పెద్దమనిషి

సూర్యుడులేని సందుచూచి
చీకటి దొంగను పంపించేది - రాత్రి
తెల్లారేదాకా నక్షత్రాల కళ్ళతో
కాపలా కాస్తున్నానని
మళ్ళీ బుకాయించేదీ రాత్రే.

—రావి రంగారావు

''ఊ''

''ఎన్ని నెలల్లో తండ్రిని అవుతానో చెప్పు'' సంతోషంతో అన్నాను.

''నేను ఎలా చెప్పగలను''

''నీకు తెలియదా!'' ఆశ్చర్య పోయాను.

''అన్నయ్య దీవించాడని చెప్పాను కాని, మీరు తండ్రి కాబోతున్నారని చెప్పలేదు'' కొంటె నవ్వుతో జవాబిచ్చింది శ్రీమతి.

''మరి...మతి పోగొట్టేటంత నీ ఆలోచనలు ఎందుకు?''

''మీరూ ఆలోచించండి. నేను చెప్పిన దాంట్లో అబద్ధం వుందా? నాకేమిటో...ఒకటే భయం. ఆలోచనలు తెగటంలేదు''.

''నీ ఆలోచనలు అర్థంలేనివి. లేనిపోని భయాలు. అనవసరంగా ఏవేవో ఊహించుకుంటున్నావు''.

''ఏమో...''

''సంధ్యా...నీకిన్ని భయాలు వుంటే... మనకి పిల్లలే వద్దు. ఇదే నయం. ఏమంటావు''

''మనల్ని...అమ్మా నాన్నా అనేవాళ్ళు వద్దా. పిల్లలులేని ఇంటికి కళే వుండదు''

''ఆలోచిస్తూ తెల్లవార్లూ కూర్చో. నేను పడుకుంటాను'' విసుగ్గా అన్నాను.

''మీకు చీమ కుట్టినట్టయినాలేదు. తిన్నగా జవాబివ్వరు!''

''సంధ్యా......మనకి ఇప్పుడప్పుడే ఈ దిగుళ్ళ జోలికి పోవలసినవసరం లేదు.''

''ఎప్పటికయినా తప్పదు కదా! ఆ రోజు రాకపోతుందా!''

''వచ్చాకే ఆలోచించుకోవచ్చును. ఇంక నోరుమూసుకుని పడుకో'' కసురుకున్నాను

''మీరు ఎప్పుడూ ఇంతే'' గొణుగుతూ లైటు ఆర్పింది సంధ్య.

BE ENCOURAGE US TO CONTINUE THE RICH TRADITION OF TELUGUS


WITH BEST COMPLIMENTS FROM

DR.PRASAD R.GUDAVALLI

AND

GOOD CARE NURSING AGENCY

SUITE 1412,1 Hanson Pl,
BROOKLYN,N.Y.11243

(718) 622-4300

PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE

# మాయా వినోదం

బి.వి పట్టాభిరామ్

## మంత్ర తంత్ర మాయా ఉంగరం

మాజిక్కు

ఈ అంశాన్ని ప్రదర్శించడానికి మీకు పదిమంది ప్రేక్షకులు స్టేజీ మీదకు రావాలి. వారితో "డియర్ బ్రదర్స్, ఇప్పుడు నేను మీ అందరి ముందు ఒక మహాద్భుతమయిన ప్రదర్శన చేయబోతున్నాను. ఇటువంటిది ఇంతవరకు మీరు వినివుండక పోవచ్చు. నా దగ్గర ఒక మంత్రాల ఉంగరం వుంది. అది మీరందరూ చూస్తుండగా చేతిలోనే మాయమయిపోతుంది. మీరు పదిమంది వరుసగా ఒకరి ప్రక్కన ఒకరు కొద్దిదూరములో నుంచుని వుండండి. నేను ప్రదర్శన ప్రారంభిస్తాను" అని మీ జేబులోనుండి ఒక ఉంగరమును తీసి అందరికీ చూపించి ఎడమ అరచేతిలో పెట్టుకోండి. ప్రేక్షకులలో ఒకరివద్దనుండి అంతకుముందే తీసుకొని ఉంచిన జేబు రుమాలును దానిమీద కప్పివుంచి వరుసలో నున్నవారిలో మొదటివాని వద్దకు వెళ్ళి "డియర్ సర్, నా చేతిలో ఉంగరము ఉన్నదో లేదో మీరు దయచేసి పరీక్ష చెయ్యండి. జేబురుమాలును మాత్రం ఎత్తకుండా మీ చేతిని క్రిందనుండి దూర్చి నా చేతిలో ఉగరం ఉన్నదో లేదో స్వయంగా పరీక్ష చేసి చెప్పండి" అనాలి. వారు ఆ విధంగా రుమాలును తీసివేయక అట్లానే క్రిందనుండి చేయి దూర్చి ఉంగరమును చేతులతో ముట్టుకొని ఉంగరం ఉందని స్థిరపరుస్తారు. ఆ విధంగానే రెండవ వారిని పరీక్ష చేయమనాలి. వారుకూడా ఆ విషయం స్థిరపరచిన తరువాత మూడు, నాలుగు, అయిదు అట్లా పదవ వారిని కూడా చూడమనాలి. ఆ విధంగా అందరూ చూసి ఉంగరం ఉన్నమాట నిజమే అన్న పిదప అలాగే వారి మధ్యకు వచ్చి వారి ఎదురుగా రుమాలును తీసివేయండి! ఆశ్చర్యం! అక్కడ ఉంగరం ఉండదు. చేయి అటూ ఇటూ తిప్పి చూపండి అనుమానం లేకుండా. కానీ ఉంగరం జాడ లేదు. ఆ రుమాలును వారికి పరీక్షకు ఇవ్వండి. అయినా ఫలితం శూన్యం. మీకు అభినందనలు తథ్యం. ఇప్పుడు ఆ ఉంగరం మళ్ళీ సృష్టిస్తానని చెప్పి రుమాలు తీసుకుని, మళ్ళీ ఎడమ చేతిమీద కప్పుకొని అందరివద్దకు వెళ్ళి ఇదివరకు చేసిన విధముగా క్రిందనుండి చేయిదూర్చి పరీక్ష చేయమనండి. విచిత్రం! మళ్ళీ అందరూ ఉంగరం ఉందని అంటారు. తరువాత మీరు రుమాలును తీసివేసి ఆ ఉంగరాన్ని మిగతా వారికి కూడా చూపి ఆనందింప చేయండి.

దీనిలోని గమ్మత్తు అంతా మీ యొక్క నమ్మకమైన స్నేహితునిలో వుంది. పదిమందిలో ఒకరిగా మీ మిత్రుడు కూడా ఉండాలి. అతను వరుసలో పదవ మనిషిగా నుంచుని ఉంటాడు. ఈ పాటికి మీకు అర్థమయి ఉండాలి. ఉంగరం చేతిలో పెట్టుకుని రుమాలుకప్పి అందరినీ పరీక్ష చెయ్యమంటాడు. అందరూ ఉందని అంటారు నిజంగా వుంది కనుక. కాని ఆఖరి (పదవ) మనిషి కూడా పరీక్ష చేసినట్లు చేసి ఆ ఉంగరమును తీసుకొని తన దగ్గర రహస్యంగా వుంచుతాడు. మీరు అందరిముందూ ఇపుడు రుమాలు తీయండి. ఉంగరం వుండదు. మళ్ళీ సృష్టిస్తానని చెప్పి, మళ్ళీ కర్చీఫ్ చేతిమీద వేసుకుని మీ స్నేహితుడిని ముందు పరీక్ష చేయమనండి. ఆయన చేస్తున్నట్లుగా నటిస్తూ ఉంగరాన్ని మళ్ళీ మామూలుగా చేతిలో వుంచుతాడు. ఇంక మిగతా కథ మామూలే. మీ ఉంగరానికి మహత్యం ఉందని తప్పకుండా ఒప్పుకుంటారు. కానీ ఇది మాత్రం రిపీట్ చెయ్యవద్దు. స్నేహితుడిని జాగ్రత్తగా చూసుకోండి. పదిమంది లేనిచో నలుగురు అయినా చాలు. నాలుగోవాడు మనవాడు.

## రిజర్వేషను

ఆనాడే గాంధీజీ
అన్నారు పునర్జన్మ
అంటూ వుంటే
హరిజనుడై పుడతానని
ఆయనకు ముందే తెలుసు
రాబోయే రిజర్వేషన్ల గురించి.

— బి. వేణుగోపాలకృష్ణ

## ఉత్తరాల"లో మీ అభిప్రాయాలు కావాలి!

తల్లి (కొడుకుతో): పాలు నేలపాలు అవుతాయి. జాగ్రత్తగా పట్టుకో!

కొడుకు: ఇవి నేలపాలు కాదమ్మా. ఆవు పాలు....

❁

క్లాసులో కొంతమంది విద్యార్థులు బల్లలపై చప్పుడు చేస్తున్నారు. దానికి లెక్చరర్ ఈ విధంగా అన్నారు.

"కొంతమందికి వారి వారి వృత్తి విద్యలుంటాయి వాటిని వాళ్ళు ఎక్కడ కొచ్చినా సరే ప్రాక్టీసు చేసుకోకపోతే మరచిపోతారు" అన్నారు. అంతే క్లాసంతా నవ్వారు.

ఈ హాలులో ఏ సినిమా మారినా సరే. ముందుగా మా నాన్నకే తెలుస్తుంది" అన్నాడు వాసు బాబితో.

"ఏం. మీ నాన్న ఈ హాలు మేనేజరా?" అడిగాడు బాబి.

"కాదు. ఈ హాలు వాల్ పోస్టర్లన్నింటిని మా నాన్నే కదా అంటించేదీ" టక్కున చెప్పాడు వాసు.

— పేరి కామేశ్వరరావు. అమలాపురం

❁

"మన షష్టిపూర్తికి ధన్యవాదాలుచెబుతూ టెలిగ్రాం వస్తే ఆశ్చర్యపోతారేం?" అంది కనకం.

"అదిగాదే! షష్టిపూర్తి అయిందిగదా. మీరెందుకు ఇంకా రిటైర్ కాలేదని మా ఆఫీసు మానేజర్ టెలిగ్రాం ఇచ్చాడు" అన్నాడు కనకారావు.

❁




**Dama Venkaiah**
**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**
**718/762-7173**

Northwestern Mutual Life
The Quiet Company

Satisfied with your IRA Return?
NML ONE FUND a mixture of Stocks, Bonds and Money Market portfolios earned 22.5% in 1985, 69.4% in 4 years.

When is your C.D. maturing next?

Instead of renewing at 7 to 10% Taxable Interest consider NML Single Premium Taxdeferred Annuity and earn over 10%. Invest 10,000 today and get over

| | | |
|---|---|---|
| 15300 | in 5 | years |
| 25400 | 10 | years |
| 42000 | 15 | years |
| 69100 | 20 | years |

1) Your money available to you anytime tax free
2) Bonus Life Insurance between 60,000 and 150,000.

FOR TAX SEMINARS IN NOVEMBER & DECEMBER CONSULT/Call Mr. DAMA.

xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx
I R A, KEOUGH, and Deffered Annuities
Deductable Business Expense policies
Personal Disability Income Insurance
Life Insurance paid up in 6 to 9 years
Corporate/Partnership Pension plans
Corporate/Partnership Buy-Sell plans
xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx

*DAMA VENKAIAH

# 1986 YEAR-END TAX STRATEGIES
## Under the Massive New Tax Reform Law

### YEAR-END STRATEGIES FOR INDIVIDUALS

1. New Law Cuts Tax Rates for Everyone-But Does Not Cut Everyone's Tax Bill
2. Shift: 1987 Support Dollars into 1986 if possible
3. New Standard Deduction can save You TAX DOLLARS in 1986
4. Timing Expenses can Help you Make the most of the Bigger New Standard Deduction
5. Timing Itemized Deductions
6. Make the Most of Tax Breaks Going off the Books in 1986
7. Other Year-End Planning Ideas for Individuals

### INVESTMENT TAX MOVES FOR YEAR-END 1986

1. Six ways to Shift Dividend and Interest Income
2. New Law imposes Bigger Tax on Long-Term Capital Gain-Smaller Tax on Short-Term Gain
3. Three-Year-End Strategies to Minimise Tax On Capital Gain
4. Advantages of the Special Rules for Year-End Sales of Securities
5. Year End Moves that Turn Taxable Gains into Tax-Free Income
6. Salvage Some Tax Savings despite the Crackdown on Tax Shelters
7. Buy Income-Producing Real Estate before Year-End

### YEAR-END BUISNESS TIPS

1. Your Corporation can Sew Up Year-End Tax Savings
2. Year-End Action can Help Manufacturers cut their tax Bills
3. Last Chance to Rack up Big Deductions for Business Entertainment
4. Immediate Tax Action Helps lock in Big Automobile Write Offs
5. Your Company-And You- Can Come Out Big Tax Winners on Year-End Bonuses

### YEAR-END MOVES TO CUT MINIMUM TAX

1. Slash Your 1986 Minimum Tax
2. Your Company can cut back on its 1986 Minimum Tax
3. What you can Do Now to Avoid Next Year's Tougher-Than-Ever Minimum Tax

Real Estate remains an attractive investment for those seeking tax-free income and capital appreciation. Investments in 1986 have several advantages.

1. Faster Write Off: The deals made in 1986 can use 19 year accelerated depreciation that goes over 8% in the 1st year and 23% in the first 3 years. Those placed in service after 1986 have to use straight line depreciation with a lire of 27½ years for residential and 31½ years non-residential.

2. Smart Year End Moves: (a) An owner who puts business property in service before year end 1986 can chose big up-front write offs without worrying about a big tax bill on the recaptured tax benefit from accelerated depreciation. (b) Owners who already use accelerated depreciation should wait until 1987 to sell. Any recaptured depreciation will be taxed at a much lower rate.

3. Vacation Homes: Under TRA vacation homes rented when not used by owner remain a double winner for many taxpayers. (a) Expenses and depreciation offset rental income (b) upto $25,000 tax losses can shelter other taxable income if adjusted gross income is less than $150,000 and personal use is 10% or less.

4. At-Risk Rules: Curreantly the investor is considered at risk on a non-recourse loan from a bank or government and even from a related party if the terms of the laon are "commercially reasonable." After 1986 at risk rules limit the deductions to the cash invested.

*Tax, Insurance, Pension Consultant

# కాఫీ

"రేపట్నుంచి నేను కాఫీ తాగను..." అన్నాడు సంగమేశ్వర రావు కాఫీగ్లాసు క్రింద పెడుతూ.

"ఏం?" అంది ఆశ్చర్యంగా రాజ్యలక్ష్మి.

"ఏం లేదు...కాఫీ తాగడం అన్నది చెడ్డ అలవాటే గదా!... ఆ అలవాటు ఎందుకు మానుకోకూడదూ అన్పించింది..." అన్నాడు.

భర్త వంక విచిత్రంగా చూసి—

"కాఫీ రోజుకి అయిదారు సార్లు తాగే మీరు ఇంత త్వరగా అలవాటు మానగలరా?"

"నాకు మనోబలం ఎక్కువ..." అన్నాడు.

కాబోలు అనుకుంది... ఆమెకు భర్త గురించి




పూర్తిగా తెలియదు... ఎందుకంటే ఆమె కాపురానికి వచ్చి రెండు రోజులే అయ్యింది.

"నేను మాత్రం మానుకోలేను..."అంది.

"నువ్వు తాగు..." అన్నాడు.

ఆ మర్నాటి నుంచీ నిజంగానే కాఫీ మానేశాడు.భర్తకుగల మనోబలానికి సంతోషించింది. అతన్ని పొగిడింది.

గర్వంగా ఇరుగుపొరుగువాళ్లతో చెప్పుకుంది ఈ విషయం రాజ్యలక్ష్మి.

రెండు రోజుల తర్వాత

"అన్నయ్యగారు ఆఫీసులో కాఫీ తాగుతున్నారట... మా వారు చెప్పారు..." అంది పక్కింటావిడ.

భర్తను అడిగింది.

"అదా!... ఒక రోజు ఎవరో బలవంతం చేస్తే తాగాను... అంతే... కాఫీ మానేసినట్లే..." అన్నాడు.

మరొక నెల రోజుల తర్వాత రాజ్యలక్ష్మి తమ్ముడు జగన్నాధం వచ్చాడు. అతనికి కాఫీ తాగే అలవాటు లేదు.

ఒక రోజు ఉదయం లేచి కడుపు పట్టుకుని మూలిగాడు జగన్నాధం.

"కడుపులో తిప్పుతోంది... ఒక వాంతి అయితే బాగుండు నని పిస్తోంది..." అన్నాడు.

సంగమేశ్వరరావు బావమరిది దగ్గరకు వెళ్లి నెమ్మదిగా అన్నాడు—

"మీ అక్కను ఒక కప్పు కాఫీ ఇయ్యమని అడుగు... అది తాగు... పని జరుగు తుంది..."

"కాఫీ నాకు అలవాటు లేదు బావగారూ!..." అన్నాడు జగన్నాధం.

"మందు అనుకుని తాగవోయ్..." సలహా ఇచ్చాడు.

రాజ్యలక్ష్మి చేత కాఫీ చేయించుకుని బలవంతంగా తాగాడు జగన్నాధం.

ఆ తర్వాత అతని కడుపులో గందరగోళం ప్రారంభం అయ్యింది. మరో అరగంట కల్లా భళ్లున వాంతి అయ్యింది.ఆ తర్వాత జగన్నాధంకి హాయిగా వుంది.

"ఎలా వుందోయ్ ఇప్పుడు?" అడిగేడు.

"థాంక్స్ సార్... మీరు చెప్పినట్లే జరిగింది..." అన్నాడు జగన్నాధం.

సంగమేశ్వరరావు జగన్నాధం చెవిలో రహస్యం చెప్పాడు—

"ఆ కాఫీ తాగితే వాంతి రావడం ఖాయం అని తెలుసు... అందుకే ఇంట్లో కాఫీ తాగడం మానేశాను... కాఫీ పూర్తిగా మానేశానని అబద్ధం చెప్పాను మీ అక్కతో... బయట మాత్రం కాఫీ తాగుతాను... చాలా రుచికరంగా వుంటుంది. కనుకే ఈ కాఫీ తాగను... నాక్కూడా వాంతులు రావూ?"

"ఇందుకా మీరు కాఫీ ఇంట్లో తాగడం మానింది?" అడిగేడు జగన్నాధం.

—పాలకూర సీతాలత




MURTHY V. MUKKAVALLI

Certified Public Accountant

offers

Professional Services In :

* Taxation *

* Auditing *

* Budgeting *

* Accounting *

* Cash Management *

* Financial Planning *

97-25, 64th Avenue
Rego Park, N.Y. 11374.

Bus : (718)830-9221

Res : (718)544-4043

**Sari Emporium**

A UNIQUE SARI AND FABRIC STORE

SERVING CENTRAL NEW JERESEY

KIND OF A STORE
YOU HAVE BEEN WAITING FOR
WHERE QUALITY COSTS LESS

§§§§§ GRAND DIWALI SALE §§§§§
is going on/save
upto 40%

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768
¶ Exit 131 off Garden State Parkway
- Take left at the exit. Then
Sharp left - Right at next light.

§§§§§§§§§§§§§§ YOUR Qs & OUR As §§§§§§§§§§§§§§

As mentioned in the last issue, this forum is for expressing your opinions and to answer any quesitons you may have. Your name and address will be known to the editor only. Names will be published under scrambled initials.
Theboard of trustees, the editor, members of TFAS aor anybody connected with the association are not responsible any consequences arising our of this forum. If you do have any reservations, you are advised not to participate here.

## మీ ప్రశ్నలు - మా జవాబులు

ఈ శీర్షిక మీ సమస్యలను చర్చించుకోవడానికి. పేర్లు, చిరునామా ఒక్క సంపాదకునికి మాత్రమే తెలుస్తుంది. Initials ను కలగా పులగం చేసి ప్రకటిస్తాము. "తెలుగు కళాసమితి బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు, సంపాదకులు, తె.క.స. సభ్యులు, దానితో అనుబంధము కలవారు, ప్రశ్నలకు జవాబు ఇచ్చేవారూ, ఈ శీర్షిక వల్ల కలిగే పరిస్థితులకు ఏ మాత్రము బాధ్యులు కారు. మీకే విధమైన సంకోచములుంటే ఇందులో పాల్గొనకండి" [ఏ విషయము మీదనైనా మీ ప్రశ్నలడగవచ్చును

Q. Can I pay Tax Preparer's fee due next March-April in December 86? R.P.V.

Ans: I am glad you asked this question. Generally any deductible expense paid late this year is beter than early next year as it is deducted this year. But 1986 has a definite significance. Tax Reform Act limits miscellaneous deductions to the extent they exceed 2% of adjusted gross income. Those in 50% bracket and $100,000 AGI could save as much as $1000 if they can pay upto $2000 now than next year. These include investment expenses, tax return preparation fee, professional dues, publications, exam fee, conferences expenses tuition, instruments etc.

(DAMA)

Q. I earn over $40,000 and I am not sure if I can itemize deductions. How does contributions affect me under T.R.A? R.G.

Ans: While itemizers can continue to deduct contributions even after 1986, for non-itemizers 1986 is the last year to get the tax break on deductions. Whether you are itemizer or non-itemizer what you paln to give to temples and other non-profit social, cultural and educational organisations in the near future may as well be paid now and get the tax advantages. Most itemizers get the higher tax break in 1986 because of higher tax rates.

(DAMA)


# We bring you 78 years of service. Dedication and Experience... ...We bring you our image —

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

**Services:**
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Member FDIC

తెలుగుకళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన కథ

# ఏజో హై జిందగీ

శివల జగన్నాథరావు



ఆకాశం ఇంకా ఒక్క పిసరు కూడా తెల్ల బడలేదు. చీకటింకా బోలెడు వుండనే వున్నది. అయినా కేశవ పంతులు ఎవరో తన్ని లేపినట్టు నిద్దట్లోంచీ లేచిపోయే డవాళ.

లేస్తూనే అతను పళ్ళు పరపరా తోమేస్కుని, పెళ్ళాం దగ్గరకెళ్ళేడు. రత్నం దళసరి దుప్పట్లో మూడంకేస్కుని పడుకున్నదాన్ని, తుంటిమీదోటి చరిచి లేపేడు. "ఇదిగోనే, నా రతనం! వజ్రం! లేలే! ఇవాళేంటో మర్చిపోయేవా? అట్లతద్దే! నిన్నరాత్రి ఏం అనుకున్నాం? మూడోగంట కొట్టకుండా లేవాలనుకోలేదూ?"

రత్నం మూలిగితే, దుప్పటి లాగేసేడు కేశవ పంతులు. కప్పెడు నిద్దరకి చెదిరిపోయిన, ఆ నలభయి అయిదేళ్ళ సౌందర్యాన్ని, మూడేచోట్ల, మూడే ముద్దులు తాకగానే, మురిపెంగా విసుక్కొంటూ లేచీ నించున్నాది. "అబ్బ! ఛీ! మీరు మరీనూ!"

ఆ తర్వాత ఆ ఇద్దరూ వాళ్ళ ఇద్దరు పిల్లల్నీ లేపేసేరు. పద్మాలయం, రాజేంద్రప్రసాదూ లేచీ, అంతాకల్సీ ఇంటెని దీపాలతో, హడావుడితో నింపేసేరు. వుట్టికింద ముద్ద తిన్నారు. వుయ్యాళ్ళూగేరు. సావట్లో తాల్నాడు ఓ వుయ్యాల దిట్టంగా కట్టివుంచేరు. కేశవ పంతులికి ప్రతీ అట్లతద్దికీ, వుయ్యాలూగడం సరదా. తనుకూచునీ, రత్నాన్ని వూపమంటాడు. ఆవిణ్ణి కూచోపెట్టి తనూపుతాడు.

తలంట్లోస్కుని, దేవుడికి దీపాలూ, దణ్ణాలూ పెట్టుకున్నారు.

ఆ రోజంతా వుపవాసాలే, కేశవపంతులు మూడోమారు కాఫీతాగి, ఆఫీసుకెళ్తూ, ఆరోమారామాటని చెప్పేడింట్లో. "అట్లు ఎర్రగా కాలాలి జార్త! నేను వేగరవే వొచ్చేస్తాన్లే!"

"మీకంటె ముందర చంద్రుడు రాడుగానీ, ఇంక వూర్కోండి" అంది రత్నం కాస్త విసుగుతో.

అన్నట్టే కేశవపంతులు సాయంత్రం అయిదో గంట కల్లా ఇంటి ముందున్నాడవాళ. ఇంట్లో భార్యని, కూతుర్ని వెంటబెట్టసాగాడు. అలా తొందర చేయందే తోచదతనికి. జీవితం అంటే తొందర, వేగం, హడావుడి, చేతినిండా పని వుండి తీరాలి అని కేశవ పంతులు అభిప్రాయం. చచ్చేంత పనేదో వుండాలి ప్రతీ మనిషికి. అది కాస్తంతా మంచిదీ, మనస్సుని సంతృప్తి పరిచేది అయి వుండాలన్నదాయన సిద్ధాంతం.

ఆ మధ్య రత్నం తమ్ముడు ముకుందం వాళ్ళింటికేదో పనిమీదొచ్చి వారం రోజులున్నప్పుడు, మాటలాడ్తుంటే, పండగలు, పబ్బాలు, నోములూ, వ్రతాలూ వీటి చర్చ వచ్చింది. "ఎబ్బే! ఏదో ఆ కాలంలో ధరలన్నీ తక్కువ గనక, అనేకమంది కాస్తుపాస్తులుండేవి గనకా. ఈ చాదస్తాలన్నీ షష్టపూర్తిగా చేసే వారుగానీ... ఈ రోజుల్లో ఇవన్నీ అక్కర్లేదు, బావా! అసలు దండగ కూడా! ఏదో ఇంత తిండీ, బట్టలే సంపాయించిందేదో హారతి కర్పూరం అయిపోతే, ఈ పండుగలు, నోములూ ఏవిటెంక? "అని ఉపన్యాసం ఇచ్చేడు ముకుందం.

అతనింకా ఇలా అన్నాడు. "అయినా నా కని

పిస్తుందీ... చంద్రుడు ఒక మండలం! ఈ భూమి లానే అదీనూ! అక్కణ్ణించీ అది దాఖలాగా రాళ్ళూ, మట్టే వాళ్ళే తెచ్చినా, మీరింకా, చంద్రుడికి మహాత్యం, ఆధిక్యతా అవీ ఇస్తున్నారేవిటి? చంద్రుణ్ణి మాసీ అక్షింత లేసోక్కడం ఏంటి? కొండెక్కిరావడం ఏవిటి? కోటి వేలు తేవడం ఏవిటి?''

ఇంక ఆ మాటలు ఆలకించలేక, ''ఆగవయ్యా!'' అన్నాడు కేశవ పంతులు. ''మాడబ్బాయ్! నువ్వు చెప్పే దంతా ఏమోగానీ... నాకు మాత్రం మన ఆచారాలు, సంప్రదాయాలు అంటే వల్లమాలిన ఇష్టం సుమా! వాటిని చేయడంలో, జరుపుకోడంలో ఎంత సంతోషం, సంతృప్తీ వుందో? నీకేం తెల్సు? మాకది తెల్సు! పోతే ధరలు! ఖర్చు అంటావా? వున్నంతలోనే చేస్కుంటాం! పూర్వం అట్లతద్దికి మనిషి పది అట్లు తింటే, ఇప్పుడు మూడే తింటాం!''

ముకుందం మూసిన నోరు, మరింక తెరవ లేదు.

కేశవ పంతులు కూతురు పద్మాలయం పెళ్ళయ్యేం దాక పుట్టింట్లో, తల్లితోపాటు నోములు నోచుకుంది. పెళ్ళయ్యేక అత్తింట్లో ఆ సంబరం జరగలేదు. అత్తగారు పరమ గొంటియా మనిషి. మొగుడు వట్టినంగిరి మనిషి. అతడికి పెళ్ళాం కొంగో, తల్లి చెంగో ఏదో ఓటుం డాలి! ఎటుగాలేస్తే అటువెళ్ళిపోతాడు, తండ్రితో తన గోడు చెప్పుకుంది పద్మాలయం. ''అదేవిటే? నోములు చేస్తే ఎంత డబ్బయిపోతుందే?'' కేశవ పంతులు వాపోయాడు. ''నీకు తెలీదు నాన్నా! ఆవిడ అన్నం కూడా కొల్చి పెడ్తుంది!'' అంది పద్మాలయం. పోనీ తమ ఇంటికి కూతుర్ని పంపమన్నాడు కేశవ పంతులు. ''చస్తే పంపను!'' అని ఆవిడ జవాబు.

కేశవ పంతులుకిప్పుడు రోజులు బరువుగా, కాంతి హీనంగా కళవెళ పడుతూ కనిపిస్తున్నాయి. భార్యతో తను చేసే సరససల్లాపాలు లేవిప్పుడు. ''ఏదో వున్నా వంటే వున్నాం. తిన్నావంటే తిన్నాం'' అన్నట్టున్నారు.

ఆ అట్లతదియనాడు కేశవపంతులు, ఆకాశంలో చంద్రుణ్ణి చూసి, ''నువ్వు నిజంగా మట్టీ, రాళ్ళేనా? అయితే, నీ బతుకూ, మా బతుకులూ ఒక్కలాగే వున్నాయన్నమాట అయితే'' అని వాపోయేడు.

రత్నం ఆ సంక్రాంతినాడు, వాకిట్లో రథం ముగ్గు వేస్తూ, గుండెపోటొచ్చి, ముగ్గులో పడి, ప్రాణం విడిచింది. ''రథం ముగ్గేసేవు! దేవుడు నిన్ను ఆ రథం మీదే తీసుకుపోయేడే! రత్నం!'' అని ఆవురుమన్నాడు కేశవ పంతులు.

పండగ వెళ్ళింది.

పంతులింటి నించీ కళాకాంతులెళ్ళిపోయేయి.

వీధి అరుగుమీద మఠం వేసుక్కూచున్నాడవాళ కేశవ పంతులు. రాజేంద్ర ప్రసాదుకి పెళ్ళయింది. పందిరి పెళ్ళికాదు. దండలపెళ్ళి, ప్రేమ దండలు మెళ్ళో వేస్కుని వచ్చి, తండ్రికి దండం పెట్టేడు రాజేంద్రప్రసాదు పెళ్ళంతో.

కోడలు తారకి కోటి కోర్కెలు. వాట్లో కొన్ని వుద్యాపనలూ. వుపవాసాలూను.

వులిక్కిపడ్డాడు కేశవపంతులు.

''వొద్దు తల్లీ! నా మడులూ, తడులూ నన్ను వెక్కిరించేయి! కూతురలా, పెళ్ళం ఇలా! రెండు విధాలా దూరం అయిపోయారు! సంప్రదాయాలూ! ఆచారాలు జెల్లకొడ్తాయనుకోలేదు నన్ను! మరి నువ్వూ ఆ దోవనపోతానంటున్నావ్! నాకు బెంగ, భయంగా వుంది!'' కళ్ళు తుడుచుకున్నాడు.

తార నవ్వేసింది. దేన్నీ మనం శాసించలేం! ఇది జీవితం! నా ముచ్చటకే అవాంతరం రాదనే అనుకొంటున్నాను'' అన్నది.

** ** **

భోగిమంట దగ్గర మనుమరాలితో ముడుచుక్కూచుని చలికాచుకొన్నాడు కేశవ పంతులు.

విజయకి భోగి పళ్ళుపోస్తూంటే పక్కన్నుంచుని కళ్ళారా ఆ దృశ్యాన్ని తన మనసు కెమేరాలో బంధించుకొన్నాడు.

''నిజమే! ఇది జీవితం! దేన్నీ ఒకేలాగ అంచనా వేయలేం! పగలూ, రాత్రీ రెండూ వుంటాయి!'' అనుకున్నాడు విజయని, కోడల్ని రెండు కళ్ళతో తృప్తిగా చూస్తూ.

●

---

మంత్రి : ఏమిటోయ్ ఉన్నట్లుండి జనమంతా మీటింగు నుంచి వెళ్ళిపోతున్నారు నా ఉపన్యాసం వినకుండా?

మరోకతను : మిమ్మల్ని ముఖ్యమంత్రిగారు మంత్రి వర్గం నుంచి తీసివేసినట్లు ఇప్పుడే రేడియోలో చెప్పారట అందుకని ..........

"ఏమండీ! వ్యాపారంలో రెండు కోట్ల రూపాయలు సంపాదించారు కదా! తర్వాతేం చేద్దామనుకుంటున్నారు?"

"ఏముంది! ప్రాంతీయ పార్టీ ఒకటి పెట్టి సోషలిజం మీద ఉపన్యాసాలు ఇద్దామనుకుంటున్నాను."




## వార్తలు

1. వంశీ - బర్కిలీ అవార్డ్స్: హైదరాబాదు వంశీ ఆర్ట్స్ థియేటర్స్ వారు గత పద్నాలుగు సంవత్సరాలుగా కళాసేవ చేస్తున్నారు. ఈ సంవత్సరం ఈ అవార్డ్స్‌ను ఈ క్రింది వారికి బహూకరించారు.

1. వేదాంత జగన్నాధశర్మ స్మారక బహుమతి :- నాట్యరంగంలో విశిష్టత నొందిన వారికి: పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మగా
2. వంశీ బర్కిలీ లలిత సంగీత అవార్డు - లలిత సంగీతంలో విద్వాంసులకు - డా. బాలాంత్రపు రజనీకాంతరావు గారికి.
3. వంశీ బర్కిలీ విశిష్టవ్యక్తి అవార్డు - కళాసేవకులకు, సంఘసంస్కర్తలకు - శ్రీ ఈడ్పుగంటి లక్ష్మణరావు గారికి.
4. యస్వీ రామారావు బహుమతి - చిత్రకారులకు - తెలుగుతల్లి చిత్రకారులు - శ్రీ కొండపల్లి శేషగిరి రావు గారికి.
5. వంశీ బర్కిలీ సాహితీ అవార్డు - సాహిత్యకారులకు - శ్రీ గొడవర్తి భాస్కరరావు (ఎల్లోరా) గారికి
6. దాసరి నారాయణరావు ఫిలిం జర్నలిస్టు అవార్డు - ఈనాడు ఉప సంపాదకులు - శ్రీ జి. ఎస్. వరదాచారి గారికి
7. వంశీ బర్కిలీ జర్నలిస్టు సాంస్కృతిక అవార్డు - జర్నలిస్టులకు - శ్రీ గుడిపూడి శ్రీహరి గారికి
8. మల్లాది విజయలక్ష్మి స్మారక అవార్డు - నటీమణులకు - శ్రీమతి మద్దూరి విజయలక్ష్మి గారికి
9. కే. వెంకటేశ్వరరావు స్మారక నాటకరంగ అవార్డు - శ్రీ ఇ.ఎల్. నరసింహారావు గారికి
10. సుమ్మటూరి శాస్త్రి నాటక సేవ అవార్డు - శ్రీ కే.జి. రాంప్రసాద్ గారికి
11. వంశీ వి. శ్రీరామశర్మ అవార్డు - వక్త, సాహితీకారులకు - శ్రీ ఎ.ఎస్. మూర్తి గారికి.
12. వంశీ బర్కిలీ కార్టూనిస్టు అవార్డు - ప్రఖ్యాత వ్యంగ్యచిత్రకారులకు 'చదువుల్రావు' సృష్టికర్త - శ్రీ బి.వి. సత్యమూర్తి గారికి.

ఈ బహుమతులను నవంబరులో జరిగిన సభలో బహూకరించారు.

2. "RAJA LAKSHMI FOUNDATION" AWARD..

నవంబరు 19న మదరాసు రాణీ సీతై సభాభవనంలో ప్రఖ్యాత జర్నలిస్టు "శ్రీ జి.కె. రెడ్డి" గారికి ఈ బహుమతి నిచ్చారు. శ్రీ సి. సుబ్రహ్మణ్యం (VP- Bharatiya Vidya Bhavan) అధ్యక్షత వహించిన ఈ సభకు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు ముఖ్యాతిథిగా విచ్చేశారు. డా. బెజవాడ గోపాలరెడ్డిగారు మెమెంటోలను, పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీమతి డా. కే. రాజ్యలక్ష్మి గారు Citation బహూకరించారు. శ్రీ బి. ఎస్. ఆర్. కృష్ణ, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ డైరెక్టర్ శ్రీ జి.సి. భట్టాచార్య, తమిళనాడు ఇండస్ట్రీస్ కమీషనరు శ్రీ వి. సెల్వరాజ్, శ్రీ జి.కె.రెడ్డి విశిష్టతలను కొనియాడారు. శ్రీమతి షావుకారు జానకి Master of Ceremonies గా వ్యవహరించిన ఈ సభకు శ్రీమతి డి. శాంతిశ్రీ ఆహ్వానములను తెలుపగా శ్రీ రావికొండలరావుగారు వందన సమర్పణ గావించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ రమణయ్య రాజాగారు ప్రతి ఏడాదీ విశిష్ట వ్యక్తులకు ఈ బహుమతులనిస్తున్న విషయం పాఠకులకు విదితమే. "తెలుగు కళాసమితి" తరఫున శ్రీ జి. కె. రెడ్డి గారిని అమెరికాకు ఆహ్వానించి "కే.వి.రావు - జ్యోతిరావు" అవార్డును బహూకరించడానికి వలయు సన్నాహాలు జరుగుతున్నాయి.

3. వంశీసంస్థ - చైతన్యభారతి ప్రిన్సిపాల్, రీజనల్ ఇంజనీరింగ్ కాలేజ్ వరంగల్ సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసరు, ప్రఖ్యాత సాహితీప్రియుడు కవి అయిన డా. వి. మాలకొండారెడ్డి గారి 3 నలభై వసంతాల సాహితీ మహోత్సవం చేసి, ఆ తరుణంలో "కవికిరీటి" బిరుదు ప్రసాదించింది.


# LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

WE CARRY:

* GROCERIES
* SAREES
* SMALL ELECTRICAL 110/220 VOLTS APPLIANCES
* JEWELERY & 24 KT. GOLD

VIDEO RENTALS IN HINDI, TAMIL, TELUGU, KANNADA, MALAYALAM, PUNJABI AND BENGALI MOVIES AT ATTRACTIVE RATES.
WE HAVE THE LATEST MOVIES.

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M

(201) 227-3564



CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372

* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

# తెలుగు సాంస్కృతిక కేంద్రం

సమర్పించు

## సంక్రాంతి పండుగ వేడుకలు

జనవరి 17, 1987 శనివారం 3:00 గం॥కు
కనాకమాక్ మిడిల్ స్కూలు
పిస్కాటవే, న్యూజెర్సీ
పబ్లిక్ ఫోను నం. (201) 699-9827

ప్రత్యేకాకర్షణలు—

**ఈ ఇల్లు అమ్మబడును** — నాటిక
స్త్రీల కోలాటం, పిల్లల నృత్యములు,
జానపద గేయాలు, మొ॥

-- విందు భోజనం --

విరాళం: సభ్యులు — $5.00 (కుటుంబం — $15.00)
సభ్యేతరులు — $6.00 (12 సం॥ లోపు ఉచితం)

వివరములకు క్రింది వారిని పిలువండి —
మనోరమ తాడేపల్లి .. 463-8832
లక్ష్మి తంగిరాల .. ... 254-2669
రాధిక శాస్త్రి ... ... 361-1425

# TELUGU CULTURAL CENTER

(A Tax-Exempt Non-Profit Organization)

PRESENTS

## SANKRANTI FESTIVITIES

JANUARY 17, 1987 SATURDAY 3:00 P.M.
CONACKAMACK MIDDLE SCHOOL
PISCATAWAY, NEW JERSEY
Public Phone No. (201)-699-9827

SPECIAL ATTRACTIONS —

"**HOUSE FOR SALE**" — DRAMA
WOMEN "KŌLĀTUM", CHILDREN DANCES, FOLK SONGS, ETC.

--DINNER--

DONATION: Members-$5.00 ($15.00/Family)
Non-Members-$6.00 (Under 12yr free)

FOR INFORMATION, CALL
MANORAMA TADEPALLI 463-8832
LAKSHMI TANGIRALA 254-2669
RADHIKA SASTRY 361-1425

Directions: 287 North to South Randolphville Road Exit - After Ramp Make a Right - First Light Make Left on New Brunswick Road - After 3/4 Mile it Becomes Hoes Lane - Pass Centennial Avenue - At The Sixth Light and Piscataway Medical Center Make a Right on to Park Avenue - First Right on to Witherspoon Street - School is on Right After 1/8 of Mile.
287 South to Possumtown Road Exit - After Ramp Right - First Right Make Left on Centennial Avenue - Next Light Make Right on Hoes Lane - At the Sixth Light and Piscataway Medical Center Make Right on Park Avenue - First Right on to Witherspoon Street - After 1/8 Mile School is on the Right.
Verrazano-Narrows to 278 West to 440 South to Outerbridge Crossing to 287 North.
Lincoln & Holland Tunnel to New Jersey Turnpike to Exit 10 to 287 North.
Garden State Parkway South to Route 1 South to 287 North. Garden State Parkway North to 287 North.

## వార్తలు: (Continued):

4. నవంబరు 15, 16 వ తేదీలలో University of Maryland, Baltimore county లో Academy of Indian Music and Fine Arts వారిచే నిర్వహింపబడ్డ 3rd Annual INDIAN Music and Dance competitions లో 15 ఏళ్ళ లోపు పిల్లల కర్ణాటక సంగీత పోటీలలో మొదటి మూడు బహుమతులు మన సంఘ సభ్యులకు లభించాయి.
1st Prize: Master Anup Kaula, Paramus, NJ.
2nd Prize: Ms Maitreyi Sarma, Massachusetts.
3rd Prize: Ms. Lalitha Narayanaswamy, NJ
మొదటి బహుమతి $100 తో పాటు, certificate of Merit బహూకరించారు. నృత్యపోటీలలో మన సంఘ సభ్యులు కుమారి ఉప్పల కాంతి పాల్గొన్నారు.

5. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, న్యాయమూర్తి శ్రీ చల్లా కొండయ్య కమిషన్ సూచనల మేరకు, దేవాలయ భూములను, వంశపారంపర్యంగా వస్తున్న అర్చకుల భూములను అమ్మకం చేయడం ప్రారంభించింది. ఈ అమ్మకం ద్వారా లభ్యమైన ద్రవ్యం దేవాలయాల మరమ్మత్తులకు, అర్చకుల వేతనముల కొరకై వినియోగం చేయబడుతుంది. ఈ పరిస్థితికి నిరసన తెలుపుతూ అర్చకుల సంఘం ఒకరోజు సమ్మె చేసింది . . .

YOUTH: PLEASE SEND IN YOUR ARTICLES AND USE THIS MAGAZINE TO YOUR ADVANTAGE!!!!

*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**
**ATTORNEY AT LAW**

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004 (evenings)**

## రంగు రంగుల వెలుగు జిలుగుల "దీపావళి" రాత్రి

నవంబరు 8వ జరుపుకున్న "దీపావళి కార్యక్రమం" దిగ్విజయము గాంచినదనే అభిప్రాయములు తెలుపుతూ పలువురూ అభినందించారు. ఆరోజున ధారాపాతముగా వర్షం కురుస్తున్నా మన వారందరూ ఎంతో దూరం నుండి విచ్చేసి, కార్యక్రమాన్ని ఆసక్తితో తిలకించి, ఆసాంతము వరకు వుండి, కళాకారులకు ప్రోత్సాహమివ్వడం ఎంతో ముదావహం. డాక్టరు రామకృష్ణ కొణ్ణాడ గారి ఆహ్వానం, తదుపరి శ్రీ తంగిరాల లక్ష్మీనారాయణ గారి ప్రార్థన, శ్రీ సి. ఎస్. శాస్త్రి గారి పరిచయంతో ఆనాటి కార్యక్రమం ప్రారంభమయింది. దీపావళి ప్రాముఖ్యాన్ని, ప్రశస్తతను శ్రీ రామచంద్రుల వాణీప్రసాద్ శాస్త్రి గారు విశదీకరించారు. కుమారీలు శ్రీరేఖ, శశికళ దయానిధి, భారతీ చిమ్మిరి, సంగీత తెంబుర్ని, లతా మల్లవరపు, బీనా నాయర్, అర్చన తంపి విజయప్రవీణ, కృష్ణప్రియ గూడపాటి, మాలా సత్యనారాయణ గార్ల నృత్య విన్యాసములు మనోజ్ఞంగా వుండినవి. తరువాత కుమారి రాధికా రామన్ కుట్టి పాడిన త్యాగరాజ కీర్తనలు, కుమారి విద్యా నాగరాజ్ వీణా వాయిద్యము పండుగను మంగళప్రదము చేసినవి. శ్రీ తంగిరాల గారు ఘంటసాల వారి గీతములను పాడి మధుర స్మృతులను గుర్తుకు తెప్పించారు. ఇవన్నీ ఒక ఎత్తైతే శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణ గారి దర్శకత్వంలో ప్రదర్శింపబడ్డ చిలిడిపాటి రాధాకృష్ణ విరచితమైన "దంతవేదాంతం" నాటిక మహోన్నతంగా ప్రదర్శింపబడ్డదనడంలో అతిశయోక్తి లేదు. నటీనటులు, కుమారి కిరణ్మయి, శ్రీయుతులు ఎర్రగుంట్ల రఘునాథరావు, అప్పాజోస్యుల శ్రీనివాసరావు, అప్పాజోస్యుల సత్యనారాయణ, తాడికొండ శివకుమార శర్మ, మరువాడ రాజేశ్వరరావు, రావినూతల రమణారావు గార్లు ఒకరికొకరు తీసిపోకుండా నటించి నాటికను రక్తి కట్టించారు. అప్పటికప్పుడు సృష్టించిన కొన్ని సంభాషణలు, విసుర్లు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించాయి. నెల్లూరు కళాపరిషత్ నాటికలకేది తీసిపోలేదని అందరూ ప్రశంసించారు. ఆరోజు కార్యక్రమ ప్రయోక్తలుగా శ్రీమతి గౌరి మూలికొండ, కుమారి అఖిల శాస్త్రి కార్యక్రమ వివరణ వినోదముగా చేసి కార్యక్రమమునకు శోభను చేకూర్చారు. ముఖ్యముగా PA సిస్టమ్ చివరిదాకా ఎటువంటి అంతరాయము కలుగకుండా అదుపులో వుండి కార్యక్రమమునకు జీవం పోసినది. ముందు ముందు కూడా ఇదే విధముగా, మన కార్యక్రమాల స్థాయి తగ్గకుండా ఇంకా ఆకర్షణీయంగా వుండేందుకు తోడ్పడి, ఇతర పద్ధతులను కూడా తమనుగుణంగా అమర్చి, మన వారందరి అభిమానాన్ని చూరగల ఆశిద్దాం..

— శ్రీ సి.యస్. శాస్త్రి
కల్చరల్ ట్రస్టీ




**INDIA BAZAAR**

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

**INDIA BAZAAR**

**NEW YORK**
42-65 Main St., Flushing, N.Y. 11355
**(718) 358-5252**
OPEN 7 days 10:00 AM to 7:30 PM

**NEW JERSEY**
170 South Main St., Metuchen, N.J. 08840
**(201) 549-8444**
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
**(201) 653-8116**
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

**GANESH GROCERIES**

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
**(718) 458-7100**
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
**(718) 961-9311**
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

**GANESH GROCERIES**

# ఉత్తర అమెరికా తెలుగులను ఉత్తేజపరచిన సనత్‌నగర్ సాంస్కృతిక సంఘం, హైదరాబాదు

మొట్టమొదటి సారిగా ఒక నాటక బృందం ఉత్తర అమెరికా పర్యటించిన కీర్తి శ్రీ కోకా రామకృష్ణారావు నాయకత్వాన సనత్ నగర్ సాంస్కృతిక సంఘమునకు దక్కింది. వారు సెప్టెంబరు 6 నుండి నవంబరు 2, 1986 వరకు తూర్పు, మధ్య U.S.A. లో 17 కార్యక్రమములు, 2 ఉచిత కార్యక్రమములు, 2 హరికథా కాలక్షేపములను ప్రదర్శించారు. ఈ బృందం తెలుగు కళాసమితి ఆహ్వానంపై విచ్చేసింది. ఇందులో పాల్గొన్నవారు: శ్రీయుతులు ఈరంకి సీతారామయ్య, పయ్యపరాజు గోపాలరాజు, ఏలేశ్వరపు సుబ్రహ్మణ్యశాస్త్రి, పిచ్చికళ వేంకట సుబ్బారావు, గోపిశెట్టి కేశవరాము (వేంకప్) గార్లు. కార్యక్రమములు: పౌరాణిక ప్రదర్శనలు: శ్రీరామాంజనేయ యుద్ధం/ శ్రీకృష్ణ కర్ణ సంవాదం/ సత్యహరిశ్చంద్ర, సాంఘిక నాటక: "ఏక్ దిన్ కా సుల్తాన్"; హరికథ (శ్రీకృష్ణ గారడీ / ఉత్తర గోగ్రహణము), వేణుగానము, లలిత సంగీతము మొదలగునవి. ఏ చోట, ఏ కార్యక్రమమును ప్రదర్శించినా అలనాటి ఆంధ్ర వైభవము, తెలుగు సంస్కృతి, తెలుగు కీర్తికి ప్రతీకలుగా నున్నవని ప్రతినోటా వినడమయినది. పద్యగానము, కార్యక్రమ వివరణ, కార్యక్రమ స్వభావములు మహోన్నతముగా నున్నవని, కళాకారులు గొప్పగా అభినయించారని పలువురు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా శ్రీ పయ్యపరాజు గోపాలరాజుగారి పద్యపఠనము, శ్రీ శాస్త్రిగారి హరికథా కాలక్షేపము, హాస్య సంభాషణలు, శ్రీ సీతారామయ్యగారి నటన, శ్రీ సుబ్బారావుగారి వాచికము బాగున్నవని ప్రశంసించారు. కేశవరాము గారి పాత్రాలంకరణ యథోచితముగా ఉందని అన్నారు. కొన్ని సమయములలో బస్సు ప్రయాణమైన వెంటనే కార్యక్రమమును ప్రారంభించవలసి జరిగినా, అలసట పైకి కనిపించనీయకుండా ప్రేక్షకులనానందపరచడం ఈ బృందం యొక్క కళాభిమానమునకు తార్కాణం. ఉత్తర అమెరికా ఆంధ్రుల తరఫున ఈ బృందమునకు తెలుగు కళా సమితి మరోసారి అభినందనలు తెలుపుతున్నది. పలుచోట్ల ఈ బృంద విజయానికి కారణభూతులయిన తెలుగు సంఘములకు, కార్యకర్తలకు, కార్యనిర్వాహకులకు తెలుగు కళాసమితి, ప్రతినిధులు డా. కే. వి. రావుగారు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ముఖ్యంగా అనేక ప్రయాసలకోర్చి సమయానికి తగు సహాయమొనర్చిన డా. A.N.V. Rao మరియు డా. ఈమండి (TAMPA) గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ బృందం తమ హార్మోనియమ్‌ను తె.క.స.కు బహూకరించినందుకు తె.క.స. కృతజ్ఞతలనందజేస్తున్నది. PROGRAM CENTERS: METUCHEN (N.J.), CLEVELAND, OHIO; PITTSBURGH, PENNSYLVANIA; COLUMBUS, OHIO; CHICAGO, ILLINOIS; MINNEAPOLIS, MINNESOTA; MILWAUKEE, WISCONSIN, ST. LOUIS, MISSOURI; TEMLE-AUSTIN, TEXAS; DALLAS, TEXAS; HOUSTON, TEXAS; NEW ORLEANS, LOUISIANA; ATLANTA, GEORGIA; TAMPA, FLORIDA; MIAMI, FLORIDA; WASHINGTON (D.C. & MARYLAND), QUEENS, NEWYORK; (FREE PROGRAMS AT INDIANAPOLIS, INDIANA; MADISON, WISCONSIN; 2 PROGRAMS AT ST. LOUIS, MO: The tour has been quite a success. Thanks once again —— తెలుగు కళా సమితి.

— (కే.వి.రావు, తె.క.స.)


ANN CAIAZZO REALTY, INC.
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment propert
- Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

Each Office is Independently Owned and Operated

N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP
EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

Vivek Bendre
VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704
NEW YORK, N.Y. 10017
TEL: 212/557-1114/15/54
TLX: WU 128250

# శృంగార తరంగిణి

పఇపుర ఓవ్విఅ ణిజ్జఇ విచ్చు అదట్ఠేత్తి
జారవేజ్జ ఘరవ్ం!
ణి ఉణిస హీకర ధారిఅ భుఅజు అలందోలిణీ
బాలా!!
(గాథా సప్తశతి)

"అమ్మో! తేలుకుట్టింది!
అబ్బో! తేలుకుట్టింది!
తేలంటే తేలుగాదు. ఎఱ్ఱతేలు - కుఱ్ఱతేలు
అమ్మో! నేనే దొరికానా? దీనికి!"
'అయ్యయ్యో! ఎక్కడ కుట్టిందే ఎక్కడ?
----ఇక్కడా?'

"కాదిక్కడ! అమ్మో! ఇదిగో యిక్కడ! ఇక్కడంటే యిక్కడేనా ఎక్కడెక్కడో ప్రాకుతూంది! నర

# మాయదారి తేలు

నరాల్లో నిండుతూంది. ఏమేమో చేస్తూంది!"

ఆమె ఒకసారి చేయి చూపిస్తుంది. ఒకసారి కాలు చూపిస్తుంది. మరోసారి వేలు చూపిస్తూంది.

"పాపం! ఈ బాధలో అసలెక్కడ కుట్టిందో కూడా తోచటం లేదు"

"అయ్యో! ఎంతగా కుట్టిందో!"

"అబ్బో! ఎక్కడెక్కడ కుట్టిందో!"

"అమ్మో! ఎన్నిసార్లు కుట్టిందో!"

——చూపరుల సానుభూతులు పెరిగిపోతున్నాయి.

ఆమె చేతులు విదిలిస్తూంది. కాళ్ళు కదిలిస్తూంది. ఎద నదిరిస్తూంది. రెప్పలాడిస్తూంది. ముఖం చిట్లిస్తూంది.

"ఏం తేలోనమ్మా మాయదారి తేలు"

ఆమె ఆయాసపడుతూంది. గసపెడుతూంది. నసపెడుతూంది.

ఎప్పుడూ ఆమెతో కలిసి తిరిగే స్నేహితురాలు ఓదారుస్తూంది.

అబ్బ! కాస్త ఓపిక పట్టవే ఏదో మందు వేయిద్దాం'

ఇలా ప్రక్కకు తిరిగి "ఏమండీ! మగవాడై వుండీ, మొగుడైవుండీ కూడా - మీ భార్య అలా బాధపడుతూంటే ఏమీ పట్టించుకోరేం? ఔనులెండి! యింటిదాని ఆలనా పాలనా ఎప్పుడు మీరు చూచుకున్నారు గనుక!? అందుకే రోజులిలా మండిపోతున్నాయి! ఆ చేసే వైద్య మేదో నేనే వేయిస్తాను. పద! పదవే! పక్క వీథిలో మంచి వైద్యుడున్నాడు. ఆయన యువకుడు. ఉత్సాహవంతుడు. ఏ అర్థరాత్రిలో వెళ్ళినా రోగిని కాదనడు. పద! పద!!"

ఇంటి యజమాని సమాధానం కోసం కూడా చూడ లేదామె. ఆమెను తన రెండు చేతులతో పట్టి భుజాన వేసుకుని గబగబ వెళ్ళిపోయింది.

ఈ సవ్వడికి చుట్టు పట్టు అమ్మలక్కలందరూ గుమి గూడారు.

'ఏమే! కోడలా! అసలూ నిజంగా ఈ పిల్లకి తేలు కుట్టిందంటావా?" ఓ అత్త ప్రశ్న!

"ఊ! చెబుతూందిగా నరనరానికి ప్రాకిందని. పాపం అదెంత ఘాటైనతేలో!" ఎగతాళిగా ఓ కోడలి సమాధానం.

"మొగుడు అదవా - ఎదవా అయితే——
నంగనాచులిలాగే చేస్తారు! ఏమంటావొదినా?"

"అదవైతే మాత్రం - అందరూ యిలా వుంటారా వొదినా! వాళ్ళ వాళ్ళ పుటక అలాంటిది గానీ!" మరో పతివ్రత ఓ అభిప్రాయం విసిరింది.

"హక్కా! అసలు నీకే సంగతి తెలుసా?" బొంగురు గొంతుకతో ఏదో చిదంబర రహస్యం చెప్పబోతూంది ఓ చిట్టెమ్మ.

"ఆ వైద్యుడు -- అసలు మంచోడు కాదంట--
ఆడాళ్లంటే ----"అర్థోక్తిలో ఆపేసింది.
ఇంతలో————

క్రమం తప్పకుండా శ్రద్ధగా గంటకోసారి మందు వేయించుకోవాలిట. అందుకై ఈ రాత్రి వైద్యుడి యింట్లోనే వుండాలిట."

ఓ కుఱ్ఱవాడీ కబురు యింటి యజమానితో చెబుతూండగా అంతా బొమ్మల్లా నిలబడి విన్నారు.

ఒకరికి అశక్తి! — ఒకరికి ఆసక్తి!!
ఒకరిది రక్తి! — మరొక్కరిది యుక్తి!!

ఆహా! లోక మంటే యిదేననిపించింది.

—మాడుగుల నాగఫణిశర్మ




NJ కార్టూన్ పోటీలలో బహుమతి పొందినది.

మా సంస్కృతీ రక్షణే తెలుగు జ్యోతి ఆశయం


# CORAL & JADE NOVELTY

## 80-35, 159TH ST., JAMAICA N.Y. 11432

## 22KT JEWELRY FROM MADRAS, DELHI & LONDON

BANGLES: GOLD, PEARLS, MEENA
EAR RINGS, PENDANTS RING SET
ALSO SETS IN PRECIOUS STONES
MANGALSUTRAS, VARIETY OF
JHUMKA EAR RINGS AND
**WEDDING SETS**

PRESENT PRICES FROM $ 15.70 TO $ 19.50 PER GM.

OM PENDANTS WITH LAXMI, DURGA
GANESH, HANUMAN, SAI BABA ETC.
BABY RINGS & CHAINS, GENT'S RINGS
ALL PURPOSE CHAINS, AND MANY
MORE TO CHOOSE FROM

**24 KT BANGLES & CHAINS**

ALL READY TO WEAR JEWELRY

## FASHION JEWELREY SETS (G.P)

WITH RICE SHAPE PEARLS, COLORED CUBIC ZIRCONIA, CRYSTAL SETS
SETS WITH SEMI PRECIOUS STONES & MANY NECKLACE DESIGNS
OVER 100 DIFFERENT KIND OF EAR RINGS TO CHOOSE FROM

**OPEN 7 DAYS BY APPOINTMENT ONLY**

**SHANTA BHAT (718) 591 5154**
APPROX. 3 MILES FROM HINDU TEMPLE, FLUSHING.

**MAIL ORDERS ACCEPTED.**

HINDU RELIGION

## The Present Age-KALI YUGA

Dr. Venkat Kanumalla
Flushing, NY

The present age, Kali Yuga is described extensively in the Bhagavatam and the following are a few features of this age.

By the force if the all-powerful time, righteousness, veracity, purity of mind and body, forgiveness, compassion, longivity, bodily strength and keenness of memory will decline. Wealth alone will be the criterion of pedigree, morality and merit. Might will be the only factor determining righteousness and fairness. Trickery alone will be the motivating force in all business dealings. Capability of affording sexual delight will be the only criterion of masculine or faminine excellence. The sacred thread (yajnopavitam) will be the only mark of brahmanhood. Asramas (Bacherlorhood, married, forest dwelling and renounced sanyasis) could be known only by external appearances and not by practices. Justice will have every chance of being vitiated because of one's ability to gratify those who are administering it. Voluble speech will be the criterion of scholarship. Want of riches will be the sole test of impiety and hypocrisy will be the touchstone of goodness. Filling one's belly will be the only end of human pursuit and skill is supporting one's family. Virtuous deeds are done with the only object of gaining fame. Robbed of their wealth by the greedy and merciless rulers, people will resort to mountains and forests and subsist on leaves and roots and the like. Oppressed by famine and heavy taxation, people will perish through drought, cold, storms, flooding, snowfall and mutual conflict.

As Kali Yuga advances (which is only 5087 years old of its 432,000 years of duration) people will be tormented by hunger, thirst, ailments and worry and their life span will be reduced to 30 years. Religion will be replaced by heresy to a large extent and people will resort to theft, mendacity, wanton destruction of life and so on. Cows will be reduced to the size of goats and their yields will also go down. Sanyasis will revest to family life, relationships will be only on the side of the wife, plants get stunted in growth and trees reduced to the size of shrubs and bushes. Clouds will mostly end in flashes of lightning with no rain and when things are so chaotic, the supreme Lord Narayana will incarnate as KALKI in the house of Mahatma (noble-soul) Vishnuyasa in the village of Sambhala. Riding a divine horse, Devadutta, exhibiting His eight divine powers and possessed of endless virtues and matchless splendour, Lord Kalki will traverse the globe and exterminate with His Sword in tens of millions robbers wearing the insignia of royalty. With the Lord thus establishing a right order, people will once again become pious and then begins the virtuous age of Satya Yuga. (When Moon, Sun, and Jupiter rise together in one zodiacal sign and the constellation Pushya is in the ascendant, Satya Yuga begins). Until the advent of Lord Narayana as Kalki, people of this age will not generally worship Him as their minds are perverted by heretics. BUT there is one great virtue of this age Kali Yuga (the storehouse of all evils). By merely chanting the names and glories of Lord Sri Krishna, people are freed from all sins and reach the Supreme Lord. Whatever is achieved in Satya Yuga by meditation on Lord Vishnu, in Treta Yuga by sacrifices and in Dwapara Yuga through worship, the same result of obtaining liberation from the cycle of births and deaths is attained in this Kali Yuga by simply chanting the names and singing the glories of the Supreme Lord HARI.

---

*Please send us the questions of the following nature. — Thanks.*

### ANSWER TO PROBLEM OF THE MONTH (Telugu Jyothi NOV '86 P27)

Q : Which letter <u>begins</u> with the fewest words and which letter is <u>found</u> in the fewest words ?

A : Words beginning with letter "X" are the fewest; words having the letter "Z" are the fewest !

---

### PROBLEM OF THE MONTH (Answer in next month issue)

Q : Name World's largest city situated more than a mile above sea level ?

# ముఖమల్ దుప్పటి - నందం రామారావు

దిలీప్ బొంబాయిలో ప్రముఖ పారిశ్రామికవేత్త. ఆయనకు లేని వ్యాపారమంటూ లేదు. నలభై ఐదు సంవత్సరాల అందగాడు.

ఎక్కడ ఏ ఫంక్షన్ జరిగినా ఆయన వుంటాడు. ఆయన యిచ్చే విరాళాలూ వుంటాయి!

దిలీప్‌తో పాటు బొంబాయిలో ప్రకాష్ కూడా వుంటున్నాడు.

ప్రకాష్‌కు గొప్ప చదువుంది. ఐతే. ఆ చదువుకు తగ్గ ఉద్యోగం మాత్రం లేదు. అందుకే ప్రకాష్ అప్పుడప్పుడు దిలీప్‌కు పనుల్లో సహాయపడుతూ ఉంటాడు. అందుకు ప్రతిఫలంగా కొద్దో గొప్పో 'డబ్బు' అందుకుంటూ వుంటాడు.

ప్రకాష్ భార్య చాలా అందగత్తె.

అందాన్ని నిర్వచించడం అనేక రకాలు గనుక ఎవరిష్టమొచ్చినట్టు వారు ఆమె అందాన్ని వూహించుకుంటారు.

ఆమె అందం గురించి విన్నవారేగాని చూసిన వారు లేరు!

అప్పుడామె బొంబాయిలో లేదు!

ఆంధ్రాలో ఒక మారుమూల గ్రామంలో పుట్టింట్లో వుంటోంది.

ఇంకో నాలుగు రోజుల్లో బొంబాయి వస్తుందని తెలిసింది.

* * *

బొంబాయి వస్తుందనుకున్న అందాల రాశి. వెన్నెల బొమ్మ రానేవచ్చింది.

ప్రకాష్ ప్రక్కన దీపను చూసిన అందరూ ఎంతో మెచ్చుకున్నారు. ముచ్చటైన జంటని అంతా అనందించారు.

ఏ ముహూర్తంలో చూశాడోగాని దిలీప్ ఆమెను చూసిన దగ్గరనుంచి నిద్రపోలేదు!

ఇంత అపురూప సౌందర్యవతి ప్రకాష్‌కు భార్యగా వుండడం, ఆమె చేసుకున్న మహాపాపమని వాపోయాడు. దీప పొందు పొందడమే ఈ జీవితానికి గొప్ప పరమార్థమని విశ్వయించుకున్నాడు.

దానికోసం ఆలోచనలు చేశాడు. ఆ ఆలోచనల ఫలితమే ఓ రోజు ప్రకాష్ ఇంట్లో పరిచయం—

"ఈమె నా భార్య దీప" అంటూ పరిచయం చేశాడు ప్రకాష్.

"నమస్కారం."

పరిచయాలు కలిగాయి.

"మీలాటివారు మా ఇంటికి రావడమే గొప్ప అదృష్టం. నిజంగా ఈ రోజు నాజీవితంలో శుభదినం" అన్నాడు ప్రకాష్.

దిలీప్ నవ్వి వూరుకున్నాడు.

ముగ్గురూ ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఇంతలో ఎవరో ప్రకాష్ కోసంవచ్చారు.

వొచ్చినాయన వదిలిపెట్టకుండా ప్రకాష్‌ను రమ్మంటూ కూర్చున్నాడు.

"ఇంట్లో అతిథి వున్నారు. రావడం కుదరదు." అన్నాడు ప్రకాష్.

"మీరలా అంటే కుదరదు. చాలా అర్జెంటు. ఒక గంటలో మిమ్మల్ని పంపించేస్తాను." అంటూ ప్రాధేయపడుతున్నాడు.

ఈ మాటలు విన్న దిలీప్ అక్కడ వుండడం బావుండదని లేచి—

"మిస్టర్ ప్రకాష్! మరోసారి మనం కలుసుకుందాం వస్తా" అంటూ వెళ్ళబోయాడు.

నిజం చెప్పాలంటే రాత్రికి డిన్నర్ ఏర్పాటు చేశాడు ప్రకాష్. దిలీప్ కోసం. ఇప్పుడు దిలీప్ వెడితే ఎలా?

"క్షమించండి దిలీప్‌గారూ! నేను ఓ గంటలో వస్తాను. ఈలోపు మీరు నా భార్యతో మాట్లాడుతూ వుండండి" అన్నాడు ప్రకాష్

"నో నో ప్రకాష్. నేను వెళ్ళాలి."

"పరవాలేదండి. ఆయన తొందరగానే వొస్తారు. మీకోసమని ప్రత్యేకంగా భోజనాల ఏర్పాటు కూడా చేశాం. వుండండి." అంది దీప.

"అవును సార్! ఎంతో కాలానికి రాకరాక మీరు మా ఇంటి కొచ్చారు. నేను త్వరగానే వొస్తాను. వుండండి." అంటూ చెప్పి ప్రకాష్ బయటకెళ్ళిపోయాడు. వచ్చిన మనిషితో.

ఆ గదిలో ఇద్దరే వున్నారు!

ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో తెలియక ఇద్దరూ మౌనంగానే వుండిపోయారు.

గదిలో పరచుకున్న వెలుతురు దీప అందాన్ని రెట్టింపు చేసింది

దిలీప్ తలెత్తి దీపకేసి చూశాడు. అదే సమయంలో ఆమె కూడా తలెత్తి దిలీప్‌కేసి చూసింది.

ఇద్దరూ ఒకరినొకరు చూసుకుని సిగ్గుపడ్డారు.

ఈ అందమైన దీప ఈ ఒక్క రాత్రికి నా సొంతమైతే ఎంత బావుడ్ను!" అని చాలా సార్లు అనుకున్నాడు దిలీప్!

అతను జేబులోంచి సిగరెట్ తీసి లైటర్ కోసం జేబులు వెతుక్కున్నాడు. అది కనిపించకపోవడంతో —

"సారీ! లైటర్ మరిచిపోయాను. అగ్గిపుల్ల వుంటే యిస్తారా?" అన్నాడు.

దీప గబగబా మరో గదిలోకెళ్ళి అగ్గిపెట్టె తీసుకొచ్చి దిలీప్ కిచ్చింది.

అగ్గిపెట్టె తీసుకుటూ వుండగా దీపం చేతి వ్రేళ్ళు తగిలి దిలీప్ అదోరకమైన ఆనందం పొంది—

"థాంక్స్" అన్నాడు.

అతని థాంక్స్ కు దీప తలఎత్తి సుతారంగా నవ్వింది.

"మీరు మరోలా భావించనంటే ఒక్క మాట!" అన్నాడు దిలీప్.

"చెప్పండి!"

"ఏం అనుకోరుగదా!"

"అనుకునే మాటైతే మాత్రం వొద్దు!!

"అలా కాదు. నా మనసులోని మాట చెప్పక తప్పదు!" దిలీప్ అన్నాడు.

మళ్ళి సుతారంగా నవ్వింది దీప.

"మీరు చాలా అందంగా వుంటారుదీపా!

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

**It is the quality of service that makes the difference.**

- **Checking and Savings Accounts (at New York Branch)**
- **Certificates of Deposit including Euro dollar deposits**
- **Remittance Facilities**
- **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

మఖ్‌మల్ దుప్పటి

నా దృష్టిలో మీకు ప్రకాష్ ఏ మాత్రం సరిపోలడు. మీలో అద్భుతమైన సౌందర్యం వుంది!"

"మీరిలా మాట్లాడ్డం బావుండలేదు!"

"అలాకాదు ఇది నా మనస్సులో మీ పట్ల ఎంతో కాలం నుంచి వున్న అభిమానం"

"ఉండండి ఇప్పుడే వస్తాను" అంటూ దీప లోపలికెళ్ళింది.

ఆమెకు కోపం వచ్చి వెళ్ళిపోయిందేమోనని దిలీప్ కొంచెం కంగారుపడ్డాడు.

దాదాపు పదిహేను నిముషాలు గడిచిన తర్వాత దీప టీ కప్పుతో వచ్చి–

"తీసుకోండి" అంది.

"టీతోనే సరిపెడదామనుకుంటున్నారా?" అన్నాడు దిలీప్ నవ్వుతూ.

దీప మరోసారి సుతారంగా నవ్వి. "ఆయన వచ్చేసరికి ఆలస్యమవుతుందేమో. రండి. మా ఇల్లు చూపిస్తాను" అంది దీప.

టీ త్రాగిన తర్వాత దీపతో గదులు చూడ్డానికి లేచాడు దిలీప్.

"ఇది మా వంట గది."

"చాలా బావుంది."

"ఇటు రండి. ఇది మా గెస్ట్ రూం."

"చాలా బావుంది."

"ఇదిగో. ఇది ఈమధ్యనే కొన్నాం" టేప్ రికార్డర్. కలర్ టీవీ చూపించింది.

"చాలా బావుంది!"

దీప నవ్వింది.

"అటు వెడదాం. రండి."

ఇద్దరూ ప్రక్క ప్రక్కనే నడుచుకుంటూ మరో గదిలోకెళ్ళారు.

"ఇది మా బెడ్‌రూమ్" నవ్వుతూ అంది దీప

"చాలా బావుంది"

"మీకన్నీ బాగానే వున్నాయా!"

"అవును దీపా. మీతోపాటే ఇవన్నీ బావున్నాయి" అంటూ దీప చేతిని మృదువుగా పట్టుకున్నాడు దిలీప్.

దీప ఆ చేతిని విడిపించుకోవడానికి ప్రయత్నం చేసింది - కానీ దిలీప్ ఆమె చేతిని గట్టిగా పట్టుకుని- "ప్రియమైన దీపా! ఐ లవ్ యు" అంటూ ఆమె భుజంమీద చెయ్యి వేసి దగ్గరకు లాక్కున్నాడు. అంతే!

తైమెంతయిందో తెలియదుగానీ ఆ గదిలోకి సన్నటి వెన్నెల మాత్రం వరుచుకుంది కిటికీగుండా. వచ్చటి ముఖమల్ దుప్పటిమీద దిలీప్. దీపా పడుకుని వున్నారు. నగ్నంగా పడుకున్న వారి శరీరాల మీద వెన్నెల హాయిగా విశ్రాంతి తీసుకుంటోంది!

"మీరీ సహాయం చేసిపెడితే మిమ్మల్నీ జన్మలో మరచిపోలేను. మీ ఆసరాతో మా కుటుంబం కూడా ఒక స్టేటస్‌కి వస్తుంది."

"ష్యూర్. తప్పకుండా దీపా! రేపే లక్ష రూపాయలు నీకిస్తాను. ఇంత డబ్బు ఎక్కడిదని ప్రకాష్‌కు అనుమానం రాదా?"

"ఆ విషయాలు నేను చూసుకుంటాను."

"అలాగే. లక్ష రూపాయలు తప్పకుండా రేపిస్తాను మరి నే వెళ్ళరానా."

"రేపు కలుస్తావుగదా డియర్" దిలీప్ లేచి మరోసారి దీపను ముద్దుపెట్టుకుని వెళ్ళిపోయాడు.

* * *

"ఇదిగో ప్రకాష్! దిలీప్ ఇచ్చిన లక్ష రూపాయలు. నావాటా నాకిస్తే నే వెళ్ళిపోతాను"

"తప్పకుండా దీపా! నాకోసం శ్రమపడి ఆంధ్రాలో ఎక్కడో మూరుమూల వున్న గ్రామంనించి వచ్చి నా భార్యగా చాలా చక్కగా నటించావ్. చదువుకుని వుద్యోగం రాక. కుటుంబాన్ని పోషించడంకోసం ఇలా భార్యగా నటించడం. నీలాటి వారికి పరాయి రాష్ట్రాల్లో చాలా తేలిక. మళ్ళీ ఎప్పుడైనా అవసరం వొస్తే నీ దగ్గరకే వొస్తాను. ఇక్కడి వరి దృష్టిలో నువ్వు పుట్టింటి కెళ్ళినట్టు. ఇక్కడి వాతావరణం. నీకు నీకు పడలేదు. కొంతకాలం పోయినతర్వాత మళ్ళీ వొస్తావ్. ఇదీ నీ గురించి నే చెప్పే కథ" అన్నాడు ప్రకాష్.

"చాలా బావుంది ప్రకాష్. నేనీ రాత్రికే వెళ్ళిపోతాను."

"అలాగే."

ప్రకాష్ ఇచ్చిన పాతిక వేల రూపాయలు సూట్‌కేస్‌లో సర్దుకుంది దీప.

దిలీప్ తన ఎ.సి. గదిలో కూర్చుని పకపకా నవ్వుకుంటున్నాడు - మరో లక్ష రూపాయల దొంగనోట్లు మార్కెట్‌లోకి వెళ్ళినందుకు దీప ద్వారా!

* * *

ప్రతి మనిషీ బ్రతకడానికి కష్టపడాలి. దిలీప్‌లా. దీపలా బ్రతకడం కూడా ఒక కష్టమే అదీజీవితమే. అనేవాళ్ళు వుండొచ్చు. అలా అనుకునే వారికో నమస్కారం!

—నందం రామారావు




Professional Quality Transfer of VIDEO TAPE through

**DIGITAL SYSTEM**

(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)

FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.

Transfer done at very competitive rates.

NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




**Ask for Sam**

**R.K. VIDEO DUB INC.**

60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377

CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)

IN N.Y. STATE, CALL

(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757

IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181

Ask for Rita or John

IN FLORIDA, CALL (305) 372-9443

V R D   S Y S T E M S

CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

తెలుగుకళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన కథ.

# చేటపెయ్య

ఆ ఇంట్లో ఇందాకనే ఓ ప్రాణి కన్ను మూసింది. 'అయ్యోపాపం!' అంటూ పెదాల చివర్నించి అనేసినవాళ్ళే తప్ప, ఆ ప్రాణి గురించి మనస్ఫూర్తిగా బాధపడిన వాళ్ళెవరూ లేరు-ఒక్క అచ్యుతరామయ్య



గారు తప్ప. ఆయన బాధకు ఒకటికాదు, రెండు కారణాలున్నాయి.

* * *

అచ్యుతరామయ్యగారు అంబాజీపేట సంతలో ఆ మేలురకం గేదెను కొని నాలుగు సంవత్సరాలవుతోంది. కొనుక్కొచ్చిన కొత్తలో అది రెండుపూటలా రెండు శేర్లు పాలిచ్చేది. తర్వాత క్రమేపీ పాలు తగ్గి, వొట్టిపోయింది. పంచాయితీబోర్డు పక్కనే వున్న 'కృత్రిమ పశు గర్భోత్పత్తి కేంద్రం' కు పంపితే అది చూలుకట్టి ఆ పైన కోడెదూడను కంది. కానీ ఏం లాభం? పుట్టిన దూడ నాల్రోజులకే చచ్చిపోతే, ఆ గేదె ఇంక పాలుచేపకుండా ఎవరికీ ఇవ్వకుండా ప్రాణంమీదకు తెచ్చుకుంది. మందు, మాకు వాడి దానికి నయం అయ్యేసరికి మూడు నెలలు పట్టింది. కళాకళల్తో ఓ పూట పాలిచ్చి, మరో పూట తన్నేసేది. అచ్చంగా దాన్నే నమ్ముకోలేక పాలవాడిని, వాడు పోసే నీళ్ళనీ నమ్ముకోవల్సి వచ్చేది.

సరే, ఇప్పుడు మళ్ళీ చూలుకొచ్చింది కదా అనుకుంటే-ఏదో సామెత చెప్పినట్టు ఇప్పుడూ ఇలాగే అయింది. మళ్ళీ దానికి ప్రాణంమీదకు వస్తుందేమోనని అచ్యుతరామయ్యగారికో బాధ. అంతేకాదు-చిన్నమ్మాయి ఎడపిల్లాడితోసహా పురిటికొచ్చి కనడానికి సిద్ధంగా వుంది. ఆ పిల్లాడికే కాదు, మంచంలో వున్న తన రోగిష్టి భార్యక్కూడా పాలు చాలా అవసరం. ఇది కూడా ఆయన బాధకు కారణమే.

* * *

"ఒరేయ్ మన్యం! సాయంత్రం వచ్చే టపుడు ఓ చేటపెయ్య తయారుచేసి తీసుకు రారా, లేకపోతే ఇది ప్రేణం మీదకు తెచ్చు కునేలావుంది" అన్నారు అచ్యుత రామయ్య గారు సేద్యగాడ్ని పిలిచి. ఆయన సలహా తు.చ. తప్పకుండా పాటించి, సాయంకాలం వచ్చే టపుడు ఎండుగడ్డితో తయారుచేసిన దూడ బొమ్మను తీసుకొచ్చాడు మన్యం "ఇదుగో బాబూ, చేటపెయ్య" అంటూ. "అది పట్టికెళ్ళి ఆ గేదెపక్కన పెట్టి,

కొంపెల్ల విశ్వం

పాలేమన్నా చేపుతుందేమోచూడు" అన్నా రాయన.

వాడు ఆయన సలహా అక్షరాలా పాటించాడు. క్రితంసారి జరిగిందంతా గుర్తుచేసుకుని ఆరోగ్యం పాడయిపోతుందని భయపడి

వచ్చేనెల కథలు: 12. సంగీత జ్ఞానము
1. పొలికేక
Rs 100 బహుమతి పొందినవి.

మీ అభిప్రాయములను వ్రాయండి

పోయిందో, లేక నిజంగానే గడ్డిదూడను
రక్తం పంచుకుపుట్టిన పెయ్యదూడని నమ్మి
తెలీదుకానీ, అట్టే మారాం వేయకు
పాలిచ్చేసింది. ఆ వేళేకాదు, ఆ మ
ఎకి మర్యాదూ కూడా.
అమృతరామయ్యగారు త
కానీ ఆయన కొంపమీద
ముంచుకొచ్చింది — ఆ
వించింది. పుట్టిన ఆ
రామయ్యగారి గు
అశాంతి!
అమృతర
దక్క లేదుకా
అధికంగానే
తీసివేయడా
'గేద్దా
చేసి గేదెపా
రాలు చచ్చిపోతే, నా కు ... నేనడిగాను."
వృధా అంపుపోవడం ఎందుకు? మన్యంగాడి పెళ్ళాం బిడ్డని కని చనిపోయింది కదా! ఆ బిడ్డకు స్తన్య పానం ఇవ్వకూడదూ! ఆ బిడ్డకు తల్లి పాలూ దొరుకుతాయి. ఈ తల్లికి పాలు తాగే ఓడ్డా దొరుకుతుంది' అంటూ గొణుక్కున్నారాయన.

AL ************************

Boy PRAVIN DIBBA ...ransplant at the ...sota Hospital. Pravin's ...nd Prasamma Dibba live in ... LIVER FUND has been esta-... the auspices of CHILDREN'S ...SOCIATION to meet about ...ur help is appreciated. "Children's Transplant Associa-... Dibba Liver Fund" and mail to ...ndavolu, 17 Willow Lane, Irving-... 10533, Phone: (914) 591-5064

************************************

## బేవర్స్

మన్యకి అద్దం వసుతూ రయ్... నుకువచ్చి ఆగింది సూపర్
... ఆలస్యం — రిక్షా వాళ్ళు ... పాంఖిస్తాను.

కాని...."
నోట్లో చుట్టలిప్ప విసిరి పారేసి రిక్షా వాళ్ళంతా బస్సు దగ్గిర గుమిగూడారు.
ఆ రష్‌లో ఎవరు దిగుతున్నారో తెలీటం లేదు ...
"తప్పుకోండి.... తప్పుకోండి" అనే కండక్టరు మాట కాటోలు వినిపిస్తోంది.
సూపర్ డీలక్స్‌లో దిగిన పాసింజర్లు ...

Appeal to
We recei...
Babu Ve...
an ag...
Karur...
from
advi...
est i...
also hi...
Veluris...
but the ...
of almost
ling for
Several i...
this urge...
sis. We
becaus...
bon...
ti...

రక సలాది
విశాఖపట్నం

# అన్నిటికంటె మిన్న విద్యాదానం

## మీరు ఒక పేద విద్యార్థిని ఎందుకు చదివించకూడదు

చదువుకోవాలని ఆసక్తి వున్నా అవకాశం లేక, అవకాశం వున్నా డబ్బు లేక, ఎందరో బాల బాలికలు బికారులుగాను, బాల కార్మికులుగాను తయారవుతున్నారు. మతానికి కులానికి తావులేదు ఈ విషయంలో. అన్ని మతాలలోను, కులాలలోను ఉన్నారు పేద విద్యార్థులు. మామూలుగా చదువు కోటానికి వచ్చే వారితో కలిపి సామరస్య భావంతో ఒక ఇంగ్లీషు మీడియం స్కూలు నడపాలని వంశీ నిర్ణయించింది. 1985లో ప్రారంభించిన ఆ స్కూలుకు ప్రపంచం మీద ఉన్న గౌరవంతో ప్రముఖ చిత్రకారులు ప్రస్తుతం చికాగోలో స్థిరపడిన గుడివాడ వాస్తవ్యులు ఎస్. వి. రామారావు పేర ఎస్. వి. రామారావు వంశీ స్కూలు" ప్రారంభించబడింది.

ఫీజు కట్టలేని అశక్తులకు కేవలం రు. 5/- లే (నెలకు) ఫీజుగావసూలు చేయటం జరుగుతుంది. ఆ విధంగా మతం కులంతో సంబంధం లేకుండా 100మంది పేద విద్యార్థినీ విద్యార్థులకు అవకాశం కల్పించడం జరిగింది. 5రూ॥లు కూడా నెలల తరబడి బాకీ పడుతున్నవారున్నా రనడంలో అతిశయోక్తిలేదు. సాహితీ సాంస్కృతిక రంగాలలో విశిష్టసేవ చేసిన "వంశీ" ఈ పథకాన్ని ఎంతో వ్యయప్రయాసల కోర్చి చేపట్టింది.

"వంశీ"కి చేయూత నివ్వవలసిందిగా, ఒక పేదవిద్యార్థికి విద్యాదానం చేసి, అతడ్ని ప్రతిభావంతుడైన భావిభారత పౌరుడిగా తీర్చి దిద్దవలసిందిగా దాతలకు విన్నవించుకుంటున్నాం.

ఒక విద్యార్థికి సంవత్సరానికి అయ్యే ఖర్చు రూ. 500/-

మీ చందాలను పంపవలసిన చిరునామా:

Chairman,
Vamsce Cultural & Edu. Trust (Regd:)
C/o S. V. Rama Rao Vamsee School
1-8-726/41, Achhayyanagar, Nallakunta,
Hyderabad- 500 044. A. P. India.

మన సంఘసభ్యులు కొంతమంది వంశీ నడుపుతున్న ఈ పాఠశాలను చూసి వచ్చి, అక్కడ జరుగుతున్న విద్యాబోధన ఆపాఠశాల ఆశయాలు ఎంతో వున్నతంగా వున్నాయన్నారు. "ADOPT A STUDENT" కే ఒరవడిలో సంవత్సరానికి $50 కన్నా ఎక్కువ కాదు. మీ విరాళాలను అందజేయండి. మీ అభిప్రాయములను తెలియజేయండి. క్ర.ర.


# FORTH MARKETING

*143-01 HOLLY AVENUE*
*FLUSHING, NEWYORK - 11355*

GROWERS ** WHOLESALERS ** RETAILERS
*of all Tropical Vegetables & Fruits*

FRESH VEGETABLES JUST PLUCKED FROM GARDEN AVAILABLE EVERY WEEK

DRUMSTICKS ••• PAPRI ••• EGG PLANT ••• BITTER GOUARD
LONG BEANS ••• WINTER MELON ••• CHINESE SQUASH
INDIAN SQUASH ••• PICKLE MANGOES
FRESH CURRY & CORRIANDER LEAVES
AND MANY MORE

**VISIT OUR STORE WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS**

*Monday thro Friday : 9a.m. to 7 p.m.*
*Saturday, Sunday & Holiday : 9a.m. to 8p.m.*

**We are just located adjacent to the HINDU TEMPLE SOCIETY OF NORTH AMERICA**

*(718) 445-5700 Bus.* *(718) 353-7678 Res.*

# Primary Care Medicine Update 1987

January 8, 9 & 10, 1987

Tirupathi • A. P. • India

Sponsored by:

**Telugu Physicians of North America**
An Autonomous body of
Telugu Association of North America (TANA)
in cooperation with
Ministry for Medical & Health
Government of Andhra Pradesh

## ■ PURPOSE

To update and Improve the medical knowledge and skills of practicing primary care physicians in Andhra Pradesh with special emphasis on diagnosis and treatment of common day to day medical problems encountered by them.

To develop channels of communication and foster friendship between Telugu physicians of North America and practicing physicians and health care planners of Andhra Pradesh.

## ■ FOR FURTHER INFORMATION:

**IN U.S.A.**

Dr. R. Sankaram
Chairman:
TANA Physicians
1301 Galaxy Drive
Newport Beach
California 92660
714-646-5161 Res.
714-848-3755 Off.

Dr. R.S. Prasad
President:
TANA
17511 Harvest Ave.
Cerritos
California 90701
213-402-3220 Res.
714-772-6116 Off.

**IN INDIA**

Dr. Kakarla Subba Rao
Director:
The Nizam's Institute of Medical Sciences
Hyderabad
Andhra Pradesh
500 482
Phone 37227 · 233 489

Dr. M. Venkata Swamy
Special Officer:
Super Specialty Hospital
Tirupathi
Andhra Pradesh
Phone 08574-2643

## REGISTRATION FORM

*Primary Care Medicine Update - 1987*
January 8, 9, & 10, 1987
Tirupathi • A.P. • India

Name ______________________
Last First

Address: ______________________

Phone * ______________________
Residence Office

Type of Practice:

- ☐ Goverment Service ☐ PHC
- ☐ Private Practice
- ☐ House Surgeon ☐ P.G. ☐ Student
- ☐ Other (Specify)

## REGISTRATION CATEGORY

| | |
|---|---|
| Registration from U.S.A. | ☐ $100 |
| Indian Registrant | ☐ Rs.200 |
| Medical Student | ☐ Rs.50 |

Amount enclosed $________ Rs.________

Please make checks payable to:
**"TANA PHYSICIANS"**
and mail to:

**In U.S.A.**
Dr. R. Sankaram
1301 Galaxy Drive
Newport Beach
California 92660
(714) 646-5161 Res.
(714) 848-3755 Off.

**In India**
Dr. Kakarla Subba Rao
Director:
The Nizam's Institute of Medical Sciences
Hyderabad
Andhra Pradesh
500 482
Phone 37227 · 233 489

TFAS IS AN ASSOCIATE MEMBER OF TANA. PLEASE PARTICIPATE ACTIVELY.

## PROGRAMME

**■ January 8, 1987 - Thursday**

- Inaugural Session
- Hypertension
- Diabetes Mellitus
- Asthma
- Panel Discussion "Coronary Artery Disease"
- Congestive Heart Failure
- Pneumonias
- Entertainment Programme

**■ January 9, 1987 - Friday**

- Cancer Screening
- Arthritis
- Common Eye Problems
- Sexually Transmitted Diseases
- Acne
- Panel Discussion "Diabetes Mellitus"
- Headaches
- Acute Poisoning
- Banquet

**■ January 10, 1987 - Saturday**

- Common Dermatological Problems
- Family Planning
- Common Gyn. Problems
- Well Baby Care
- Toxemias of Preganancy
- Panel Discussion "Pre Natal Care"
- Diarrheas & Dehydration in Children
- AIDS
- Valedictory Session

**■ Workshops**

- Cardio Pulmonary Resuscitation
- Suture Techniques
- ECG Interpretation

స్వాభిమానం కేతనంగా; సామరస్యం స్పందనంగా
తరలిపోతూ నిత్యనవ చైతన్య దీప్తిని పెంచుకో.
తేనియలొలికే తీపి పంచే తెలుగులో మాటాడుకో
తెలుగు జాతి సమైక్యగీతి పదేపదే నువ్వు పాడుకో ,, ఓరే!
సి. నారాయణ రెడ్డి

## వెలుతురు జండా

నీరవ నిశ్శబ్ద నిశి మైదానంలో- ఒళ్ళు విరుచుకుంటూ
లేస్తున్న కాంతి కెరటం
విప్లవిస్తుంది - దీపాల అరుణిమతో!
చీకటిని తరిపి, ముంచెత్తి
కడిగి - కరకెత్తుతూ ఉద్యమిస్తున్న కాంతి తుఫాను
గుండెల్లో
గుండె లోతుల్లో
చిరు దీపంగా ఒదిగిపోతుంది ...
దీపం కాస్తంత కాంతిని చిలకరించినప్పుడే
మనిషిలో ఆశావళి నిద్ర లేస్తుంది....
అంతరంగంలో విశ్వాసాల అందాలు మ్రోగుతుంటే
ప్రాంగణంలో దీపం వయ్యారంగా కదలటమే
కాంతి త్యాగం....
ప్రాణం పోతున్నా కూడా సరే
దీపం
చీకటిపై యుద్ధం చేస్తునే ఉంటుంది; అంతిమ శ్వాసతో
మరో దీపాన్ని ముట్టించి....
వెలుగు పరిధి
వృత్తాకారంగా విస్తరించుకున్న ఈ యదార్థాన్ని
కళ్ళతో చూసి
గుప్పెడు గుండె గుండ్రంగా నవ్వుతుంది....
గూటి దివ్వెలు
కాగడాలకు మండటం నేర్పటంలో మానవత
చిగురించటం స్పష్టంగా
చూడగలం....
పిలి దీవుల కళ్ళు
దీపాలను పూస్తూ
ఆకాశం నిండా వెలుతురు జండా ఎగరేస్తుంటే
అది మానవుల తపస్సు
ప్రపంచ వైశాల్యంలో దీపమైన గుర్తుగా మిగిలి-
రగిలిన వెల్తురు వికాసం....

—సాంధ్యశ్రీ


**FOR SPECIALIZED & PERSONAL CARE**

**FROM NEWBORNS TO TEENS**

VIJAYA RADHAKRISHNA, M.D., F.A.A.P.

(Over 15 Years of Experience)

**OFFICE HOURS BY APPOINTMENT**

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816
**(201) 390-7552**

1034 Stelton Road
Piscataway
NJ 08854
**(201) 981-1399**

# SIXTH NORTH AMERICA TELUGU CONFERENCE

## JULY 11-12, 1987

Washington University Campus
St. Louis, Missouri

**INDO-AMERICAN HERITAGE**




SPONSORED BY
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
&
TELUGU ASSOCIATION OF ST. LOUIS

******

Convenor: Narasaraju Mantena
Co-Convenor: Gopichand Yalamanchili

571 Princeway Ct.
Manchester Mo. 63011
(314)-227-0229

### CENTRAL CO-ORDINATING COMMITTEE

**CONVENOR**
Narasaraju Mantena
(314) 227-0229

**CO-CONVENOR**
Gopichand Yalamanchili
(314) 878-7371

**TREASURER**
Rao V.Patibandla
(314) 739-3991

**ARTS, CRAFTS & HOBBIES**
Sudha Satyasagar
(314) 567-0085

**CATERING**
Rajyalakshmi G.Naidu
(314) 576-7114

**CULTURAL**
Sujatha Vinjamuri
(314) 532-5736

**FINANCE**
Raghunandan Dundoo
(314) 432-0281

**HOSPITALITY**
Kosuri Subbaiah
(314) 878-8596

**PANEL DISCUSSIONS**
Prakasa Rao Anantaneni
(314) 227-7803

**PUBLIC RELATIONS**
Prasad R.K.Valluripalli
(314) 532-8433

**SOUVENIR**
Gandikota V.Rao
(314) 997-7293

**VENUE**
Visweswara Rao Kaza
(314) 394-2368

**T.A.N.A.PRESIDENT**
Raghavendra S.Prasad
(213) 402-3220

**T.A.N.A. VICE PRESIDENT (REG.SOUTH)**
Prasad B.R.Dandamudi
(314) 227-3364

TFAS IS AN ASSOCIATE MEMBER OF TANA. WE REQUEST AND ENCOURAGE YOUR PARTICIPATION IN LARGE NUMBERS.... TFAS ...

## "OUR YOUTH IS OUR HERITAGE"

The Sixth North America Telugu Conference is dedicated to the Telugu Youth of North America.

St. Louis, the home town of Cardinals and the gateway of midwest is a historic place offering a lot of fun and excitement.

### • PUBLIC RELATIONS & ALUMNI:

We encourage alumni gatherings at this conference. The Guntur Medical College and the Kurnool Medical College Alumni meetings are already scheduled. Other Alumni Organizations interested in setting up meetings should contact the **PUBLIC RELATIONS** committee Chairperson.

### • SOUVENIR:

We invite articles in English or Telugu relevant to the life of Telugus in North America or in Andhra Pradesh. Young adult section will be a special feature highlighting the 1987 St. Louis issue. Please send your manuscripts typed in double space if in English or in legible Telugu by **NOVEMBER 30TH, 1986.**

Illustration entries are invited for an 8 1/2" by 11" black and white drawing to serve as the front cover of the **SOUVENIR.** The illustration should contain the St. Louis Gateway Arch as a prominent background and should have some relevance to Telugu Community. Successful entry, as judged by Souvenir Committee will receive a **$150 award.** Please send the entries before **NOVEMBER 30, 1986** to the **SOUVENIR** committee chairperson.
Advertisements from business organizations and individuals will be appreciated.
RATES: Inside Full page: $300
Half page: $200
For further information, Please contact the **SOUVENIR** committee chairperson.

### • VENUE:

Space is available at the conference for commercial booths Persons interested in setting up commercial exhibits should contact the **VENUE** committee chairperson.

### • PANEL DISCUSSIONS & ESSAY CONTEST:

Articles are invited either in English or Telugu from youngsters in the topics listed below. The material should not exceed six pages (typewritten, double-spaced) and should be supported by adequate references. Each entry should include the name, address, phone number and age group (10-15 years or 16-21 years).
Suggested topics are:

1) Origin and History of Andhras
2) Arts and literature of Andhras
3) The History of India before Christ
4) The Religions of India.

Please send the articles to:
**"ESSAY CONTEST"**
**2725 Creekmont Lane**
**St. Louis Mo. 63125.**

We are planning to arrange panel discussions by youth on topics that are relevant to our youth in U.S. We welcome suggestions on topics for these discussions. Please contact the **PANEL DISCUSSIONS** committee chairperson.

### • CULTURAL:

Cultural Committee invites your participation in the programmes. A block of time is set aside for North American residents. Group items are encouraged. Interested persons should send the audio or video tapes for preview as soon as possible to **CULTURAL COMMITTEE** chairperson.

### • FINANCE:

We request all the members of Telugu community to contribute generously to make this event a great success. We appeal to members to become Grand Benefactors in large numbers. Donors may choose to send the contribution in two installments to get tax benefits in 86 and 87.

### • ARTS & CRAFTS:

We are planning to have a display of Paintings, Indian Fabrics, coin collections, and other collectible items. Please contact the **ARTS & CRAFTS** chairperson for additional information.

### • HOSPITALITY:

A limited number of 2 bed room apartments with kitchen at $30 / night and Dormitory rooms at $14 / night are available on the university campus. They will be reserved in the order of requests received.

We also made arrangements with nearby hotels for special rates. Please specify that you are attending the TANA conference, when making reservations.

| HOTEL | Rates Single | Double | Suite |
|---|---|---|---|
| 1. Holiday Inn<br>7730 Bonhomme Ave<br>CLAYTON, Mo. 63105<br>Phone: 1-800-HOLIDAY or 1-314-863-0400 | $45 | $50 | $70 |
| 2. The Clayton Inn<br>7750 Carondelet<br>CLAYTON, Mo. 63105<br>Phone: 1-800-392-0448 (in Missouri) or 1-800-325--6130 or 1-314-726-5400 | $50 | $50 | ----- |
| 3. The Cheshire Inn & Lodge<br>6300 Clayton Rd.<br>CLAYTON, Mo. 63105<br>Phone: 1-800-392-7378 (in Missouri) 1-800-325-7378 or 1-314-647-7300 | $65 | $65 | ------ |

## REGISTRATION & DONATION FORM

**SIXTH NORTH AMERICA TELUGU CONFERENCE**
(Non-Profit Organization)

July 11-12, 1987
Washington University Campus

NAME: ______________________ (Last) (First)

SPOUSE: ______________________ (First Name)

CHILDREN: Number ________ Ages ________

GUESTS: No. ______ Relationship ________

ADDRESS: ______________________ (No.) (Street)

______________________ (City) (State) (Zip)

PHONE: ( ) ______________________ (Area Code) (Number)

ALUMNI: ______________________ (Self) (Spouse)

CAMPUS ACCOMMODATION:

☐ Apartment ($30) ☐ Room ($14)

### REGISTRATION CATEGORY

| | |
|---|---|
| *Grand Benefactor | $ 1,000 |
| *Benefactor | $ 500 |
| *Grand Patron | $ 300 |
| *Patron | $ 200 |

*Includes Registration for Family

Registration:
Early: Before April 15th 1987 — $100 / family $50 / Single
Late: Before May 15th 1987 — $125 / family $65 / Single

Amount enclosed: $__________

Please make check payable to :
'Sixth North America Telugu Conference'
and mail to:
Rao V. Patibandla
11837 Smoke Rise Ct.
Mayland Heights, Mo. 63043

# వ్యాధులతో యుద్ధం - శ్రీమతి విజయలక్ష్మి రామకృష్ణన్

Rapid city, South Dakota

(1972 ఆంధ్రజ్యోతి నుండి కృతజ్ఞతలతో)

## చీకటి రోజులు

వ్యాధిగ్రస్తులను ఓదారుస్తూ "మనుష్యులకు కాకపోతే రాళ్ళకు రప్పలకు రోగాలు వస్తాయా!" అనడం వింటూ వుంటాము. జబ్బు లేని జీవితం అంటూ వుండదు. అనాదినించి తప్పనిసరైన ఈతిబాధలు రోగాలు. వ్యాధులు మనుష్యుల పాపాలకు ఫలితంగానో, లేకపోతే చిల్లర దేవుళ్ళ కోపతాపాలకు చిహ్నంగానో స్వీకరించడం ప్రపంచంలోని అన్ని దేశాలలోను జరిగింది. మొదటగా యిటువంటి నమ్మకాల్ని వ్యతిరేకించింది గ్రీకుదేశస్థుడైన హిప్పోక్రటీస్. వాతావరణ మార్పులు, భోజనపానాదులు జబ్బులకు ముఖ్యకారణాలుగా నమ్మాడతడు. తర్వాత వారో (varro) అనే రోమన్ వేదాంతి వ్యాధులు మనిషినుండి మనిషికి ప్రాకడం గమనించి, వ్యాధులకు కంటికి కనపడని ప్రాణులు కారణంగా పేర్కొన్నాడు. యిదంతా BC నాటి కథ. వ్యాధిగ్రస్తులను సంఘం బహిష్కరిస్తూ వచ్చింది. అంటరానివాళ్ళుగా చూసింది. కుష్ఠువ్యాధి పీడితులను జనం కంటపడకుండా తరిమారు. క్రీ. శ. 900 తర్వాత ప్లేగు దేశదేశాలను చుట్టివుండి చెలరేగింది. యూరప్‌లో ప్లేగుకు ప్రత్యేకంగా వైద్యాలయాలు 1467 నుంచి వెలిశాయి. తర్వాత ప్రత్యేకత వహించింది సిఫిలిస్. యూరోపియనులు ఎమెరిగాని వాళ్ళలాగ: సిఫిలిస్ ఆఫ్రికానుంచి వచ్చిందని కొందరంటే, కొలంబస్ పరివారం అమెరికా నుంచి తెచ్చారని కొందరన్నారు. సైన్యాలకు పట్టిన పెద్ద జబ్బుగా తయారైంది. ఆ కారణంగా ఫ్రెంచివారు యీ వ్యాధిని "స్పానిష్ జబ్బని" స్పానిష్‌వాళ్లు "ఫ్రెంచిజబ్బని" పిలిచేవారు. ఫ్రొకాస్టోరియస్ (Frocastorius) అనే ఇటాలియన్ వైద్యుడు హాబీగా పద్యాలు వ్రాస్తుండేవాడు. తాను వ్రాసిన పద్యాలలో సిఫిలిస్ అనే పశువుల కాపరిని వ్యాధిగ్రస్తుడిగా వర్ణించాడు. అతని జబ్బు లక్షణాలన్నీ గల వ్యాధికి సిఫిలిస్ అనేపేరు స్థిరపడిపోయింది. తర్వాత ప్రపంచాన్ని భయపెట్టిన వ్యాధి కలరా. ఆసియానుంచి సంక్రమించిందంటూ కలరాను ఏషియాటిక్ కలరా అన్నారు. కలరా దెబ్బతిన్న తర్వాత మనుష్యులు మంచినీటికి పరిశుభ్రత ఎంత అవసరమో తెలుసుకున్నారు. ఊరంతటికి ఒకటో రెండో బావుల పరిస్థితినుండి ప్రతి యింటి వెనక దూరంగా డ్రైన్ కట్టడం నేర్చుకున్నారు. ఇంజనీర్ల పరిశోధన ఫలితాన యీనాటికి, అర్థరాత్రి అరమైలు నడవాల్సిన అవస్థ తప్పింది. కలరా తర్వాత పెద్దసమస్య ప్రసూతి జ్వరం. వేలాది స్త్రీలు బిడ్డను చూసుకున్న తృప్తి తీరకుండానే శాశ్వతంగా కన్ను మూసేవారు. వియన్నా డాక్టరు సెమ్మెల్‌వీస్ Semmelweis ప్రసూతి జబ్బు, డాక్టర్లు, నర్సులు, మంత్రసానులు సరిగ్గా చేతులు కడుక్కోకపోవడంవల్ల వస్తుందని వాదించాడు. తక్కిన డాక్టర్లు మండిపడ్డారు. మాట వినని సెమ్మెల్‌వీస్‌ను హాస్పిటల్‌నుంచి వెళ్ళగొట్టారు. మంచికోసం గొంతు చించుకున్న ఆ డాక్టరుకు మతిస్థిమితం తప్పింది చివరిరోజుల్లో!

## కారణాన్వేషణ

కంటికి కనుపడని శత్రువుల ఉనికి, లెన్సుల ఉపయోగం తెలిసేవరకూ నమ్మారుకాదు జనం. 13వ శతాబ్దంనుంచి లెన్సుల ఉపయోగం ప్రారంభమైంది. షుమారు 1600లో జేన్‌సెన్ (Jansen) అనే కళ్ళజోళ్ళ వర్తకుడు రెండు లెన్సులు గొట్టంలో అమర్చే టెలిస్కోపు తయారైంది. లెన్సులు దొరగ్గానే చదువుకున్న వాళ్ళకు నక్షత్రాలవంక దృష్టిపడింది. భూమిమీద బ్రతుకుతున్నామన్న ధ్యాస రాలేదు. జేన్‌సెన్‌తోపాటు ఇంకో హాలెండు దేశస్థుడికి మైక్రోస్కోపు పిచ్చివుండేది. ఆయనపేరు లీవెన్‌హాక్ (Leewenhock) పాపం అతడు మరీ మట్టి మనిషి. ఆకాశంకేసి చూద్దామనుకోకుండా రక్తం, రసి, ఉమ్మి, మలం వగైరాలన్నీ పరీక్షించి, తానుచూసిన వింతజీవుల రూపు వర్ణిస్తూ లండన్ రాయల్ సొసైటీకి ఉత్తరాలు వ్రాసేవాడు. వ్యాధులకు, ఈ వింత జీవులకుగల సంబంధం ఫ్రెంచి శాస్త్రజ్ఞుడు లూయీ పాశ్చర్ ప్రయోగపూర్వకంగా నిరూపించాడు. పాశ్చర్ చిన్నప్పటినుండి పెద్దయ్యాక ప్రొఫెసరు కావాలని కలలు కనేవాడు. మంచి ఉపాధ్యాయుడిగా పేరుపొందాక అతనికి, ఎవరో చెప్పిన సంగతులు మరెవరికో వివరించడంలో తృప్తి తగ్గింది. తను స్వయంగా ఏదో కనిపెట్టి ఆ సరదా నలుగురితోనూ పంచుకోవాలన్న

## విజయలక్ష్మి రామకృష్ణన్

తపన పెరిగింది. ఆ సమయంలో అతనికి పారిస్ నుంచి, డిజాన్‌కు (Dijon) స్ట్రాస్‌బర్గ్ యూనివర్సిటీలో తాత్కాలిక కెమిస్ట్రీ ప్రొఫెసరుగా ట్రాన్స్‌ఫరయింది. స్ట్రాస్‌బర్గ్ యూనివర్సిటీలో పాశ్చరుకు పరిచయమైన ఫిజిక్సు ప్రొఫెసరు కాస సరదా పురుషుడు. ఆయన సహవాసంలో పాశ్చర్ వైన్ రుచిమరిగాడు. ఆ రోజుల్లోనే పాశ్చర్‌కు మేరీ లారెంట్ (Marie Laurent) పరిచయమైంది. ఓ మంచిరోజు చూసి పాశ్చర్ లారెంటుకు "తనకు డబ్బులేకపోయినా, మంచి తెలివి, ఆరోగ్యం, పనిని వున్నాయని, సైన్సు అకాడమీవాళ్ళు తన పేపర్లు ప్రచురించారని — వగైరా వగైరాలతో రెస్యూమె పంపిస్తూ "మీ అమ్మాయంటే నా కిష్టం. మేమిద్దరం కలిసి బ్రతకడం మీకిష్టమేనా" అంటూ ఉత్తరం వ్రాశాడు. కాబోయే మామగారికి. పెళ్ళయిన వెంటనే పాశ్చర్‌కు లిల్లీకి (Lille) ట్రాన్స్‌ఫరయింది. ఆ వూళ్ళో వైన్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు పరిశీలించవలసిందిగా పాశ్చర్‌కు మినిష్టరుగారి ఉత్తరువయింది. కోపంవచ్చిన క్రొత్తపెళ్ళి కూతురు మేరీ, వాళ్ళ నాన్నకు "లూయీ ప్రొద్దస్తమానం సారాబుడ్డీదగ్గరే వుంటాడు" అని ఉత్తరం వ్రాసింది.

(ఇంకా వుంది)


# KAMALA ENTERPRISES
## INDIAN GROCERY STORE
## (ROUTE 27)

**251 FRENCH STREET**
**NEW BRUNSWICK, N.J. 08901**
**(201) 246-8262**

**Y.S. MURTHY**

- Full Line Of Indo-Pak And West Indies Groceries
- Gold (Bangles, Coins & Chains)
- Jewelry (Semi-Precious Stones, Crystal, etc.)
- Sarees
- Video Movies (Tamil Telegu,
- Malayalam & Hindi Movies For
- Rent From $1.00 A Day
- Fresh Vegetables Every Week Including Karive Paku

కరివేపాకు

**OUR PRICES CAN'T BE BEAT**

CHECK OUT OUR "SALE PRICES" ON SELECTED ITEMS EVERY WEEK.

- ASK FOR OUR MONTHLY PAYMENT PLAN AT NO INTEREST.

**OPEN SEVEN DAYS A WEEK**
**RAIN OR SHINE**
**STORE HOURS:**

MONDAY THRU FRIDAY
10 A.M. TO 8:30 P.M.
SATURDAY & SUNDAY
8:00 A.M. TO 8:30 P.M.

Conveniently Located

SPECIAL

FOR $30.00 purchase Small S.S. Tumbler
FOR $60.00 purchase large Stainless Steel Glass

CALL FOR DELIVERY INFORMATION.

## ANSWERS TO THIS MONTH'S TELUGU JYOTHI QUESTIONS

K.V.Rao

1. Adolf Hitler owned 8,900 acres land in the state of Colarado !
2. If you have guessed it as New York, you are wrong. It's Alaska !
3. New Jersey wanted to auction Statue of Liberty and went to court for such, as New York did not pay them water bill of $ [illegible] million over a period of some years !
4. In spite of Government predictions, Wyoming is the least populated. In 1984, Govt predicted that it will overtake Alaska in population, as more and more gas and oil sites were discovered.
5. Idaho.
6. Florida. Florida does not have any big mountain ranges, but range of 'highest and lowest'in ground levels, is best seen in Florida.
7. Pennsylvania is called the Keystone state, because in the original 13 states, it had 6 states to the south and 6 states to north/East and was themiddle 'key' state.
8. Alaska.
9. California's Los Angeles international airport !
10. Idaho and Montana.
11. New York and Massachussets in 1780.
12. Maine from Massachussets and West Virginia from Virginia.Latter split to join the Union furing the civil war.
13. You must have guessed this right. First comes California, then comes New York. Finger Lakes area of NY has always a good crop of grapes.
14. Hawaii and Alaska.
15. New Hampshire and Loiusiana.
16. Boston (Massachussetes) and Providence (Rhode Island).
17. Georgia and Missisipi.
18. Alaska, Texas, Montana, and New Mexico.
19. New York, Florida (Miami), California (Los Angeles) and Illinois (Chicago).
20. California, Illinois, Minnasota, New Mexico, Oregon and Utah.

Well, how did you do ? You get 20 right, you are more than genius, get 15 or more right, you are a genius, get 10 or more right, you are superb above 7, more than average; above 5 is average; and below 5 is first generation Indians' average!

INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

RAM KOLLURI

CERTIFIED FINANCIAL PLANNER

**CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.**

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

# జన్మ లక్ష్యము - ఆత్మసాక్షాత్కారం

ఈనాడు ప్రపంచమతాలు (World Relegions) ముఖ్యంగా నాలుగు : బౌద్ధమతము, పార్సీమతమూ, క్రీస్తు మతము, ఇస్లాము. ఈ నాలుగు మతాలూ పుట్టక ముందు కాలంలో ఉండేది "మతం" కాదు! జ్ఞానం!! అందుకనే దానికి ఒక ప్రత్యేకమైన "మతము" అన్న పేరులేదు. ఈనాడు దీనిని మనం "ఆధ్యాత్మిక విజ్ఞానము" అనిచెప్పుకోవచ్చు.

ఎందువల్లనంటే, ఈనాడు "మతాలుగా" చలామణీ అవుతున్నవన్నీ ఒక "ప్రవక్త" (Prophet) యొక్క జననం తరువాత అతడి పేరుమీద ఏర్పడినవే — గౌతమబుద్ధుడు, జొరాష్టరు (Zorastar) క్రీస్తు, మహమ్మదు వంటి ప్రవక్తల వ్యక్తిత్వాన్ని ఆధారం చేసుకొని—వారిపేరున ప్రపంచంలో ప్రచారం కాబడినవే ఈనాలుగు మతాలూ!

కాని, వేదమతం మాత్రం అలాగ ఒక వ్యక్తి జన్మతో ప్రారంభించినది కాదు. దీనికి ఒక ప్రత్యేకమైన పేరు లేదు. "హిందూమతం" అని ఈనాడు దీనికిపెట్టిన పేరుకూడ విదేశీయులు తగిలించిన పేరుమాత్రమే! సింధునదిని దాటి భారతదేశంలో ప్రవేశించి దీన్ని —"సింధుదేశము" అన్న పేరు ఉచ్ఛారణ దోషంవల్ల హిందూదేశంగా మార్చి ఆదేశంలో ఉన్న మతం కాబట్టి హిందుమతంగా, విదేశీయులు పెట్టిన పేరేఇది.

అందుకే వేదంలోనూ, ఉపనిషత్తులోనూ, భగవద్గీత లోనూ కూడా ఎక్కడా ఇది ఫలానా మతం అన్నపేరు కూడా కనబడదు. అంతేకాదు ఇతర మతాలలో కనిపించే మతం లక్షణాలు హిందూ మతానికి కనిపించవు. అవి ఏవంటే—

1. ఈ మతం పుట్టిన ఫలానా కాలం అనీ, సంవత్సరము అనీ లేక పోవటం
2. ఒక మతగ్రంథము(Single Religious Book)
3. ఈమతంలోకి "మార్పిడి" (Conversion)
4. ఇతర మతాలను తనమంచి వేరుగా చూడటం

పై నాలుగు అంశాలూ హిందూమతంలో కనిపించవు! ఎందుకంటే ఇది ఏ ఒక్క ప్రవక్తా పుట్టినప్పటి నుంచీ ప్రారంభించిన మతంకాదు. హిందూమతానికి ఒక 'మతస్థాపకుడు' (Founder) లేడు! ఇది ఈ సనాతనమతంలోని విచిత్రం. అవతార పురుషులైన రాముడు, శ్రీకృష్ణుడు కూడా హిందూ మతాన్ని స్థాపించామని చెప్పలేదు. వారు జన్మించే నాటికే కొన్నివేల సంవత్సరాలుగా "ఈ సనాతనధర్మం" —నెలకొని ఉన్నది. అందువల్లనే హిందూమతం ఈనాటి ప్రపంచమతాల దృష్ట్యా చూస్తే నిజానికి 'మతం' కాదు. అందుకనే ఇతరులని హిందూమతంలోకి మార్చడం ఎలాగ అన్నవిధానం - వేదాలలో ఎక్కడా వ్రాసిలేదు! ఇతర మతాలన్నింటిలోనూ ఇతరులను తమమతంలోకి చేర్చుకోవడం కోసం పద్ధతులు చెప్పబడి ఉన్నాయి! ఇలా 'హిందూ' మతంలోకి మార్పిడి చేసుకునే పద్ధతి వేదాల్లో కానీ, పురాణాల్లో కానీ, ఉపనిషత్తులలో కానీ లేకపోవడం విశేషం. ఇలా ఈనాడు భూమ్మీద ఇంకొక మతమేదీ లేదు: వేదమతం అందుకే విలక్షణమైంది. ప్రపంచమంతటా మానవజాతి ఒక్క కుటుంబంగా (Single Family)గా అనుసరిస్తూ వచ్చిన ఆధ్యాత్మిక సత్యాల సమగ్ర స్వరూపమే ఈనాటి హిందూమతం. ఇది 'హిందూ మతం' అనడంకన్న 'సనాతన ధర్మం' అనికానీ లేక 'ఆధ్యాత్మిక విజ్ఞానం' అనిగానీ చెప్పడం నిజానికి ఎక్కువ దగ్గరగా ఉంటుంది. ఎందుకంటే మతంలోకి మార్పిడి ఉంటుంది. కానీ ఒక విజ్ఞానంలోకి 'మార్పిడి' (Conversion) ఉండదు ఒక వ్యక్తి ఒక సత్యాన్ని గ్రహించినపుడు అతనికి జ్ఞానోదయం Realisation) అవుతుంది. అప్పుడతనికి కలిగే జ్ఞానమే — ఆధ్యాత్మిక విజ్ఞానము.

ఆధ్యాత్మిక విజ్ఞానము:—

"ఆధ్యాత్మిక విజ్ఞానం" అంటే ప్రపంచంలో ఎవరైనా, ఏకాలంలోనైనా, ఏదేశంలోనైనాసరే, ఒకేవిధంగా దర్శించే "శాశ్వత సత్యం" అనిఅర్థం! ఇది పుస్తకాలలోని విజ్ఞానం కాదు.

మనిషి మానసికంగానూ, ఆత్మలోనూ పరిణతి పొందినపుడు అతనికి సహజంగా గోచరించే జ్ఞానమే ఆధ్యాత్మిక విజ్ఞానము. దీనిని మతం మార్పిడిలాగా ఇంకొకరు బయట నుంచి తగిలించే బురకా కాదు. మామిడికాయ పండి రంగూ, రుచీ మారినట్లు వ్యక్తియొక్క అనుభవం పండి జ్ఞానంగా ఫలించటమే ఈ ఆధ్యాత్మిక విజ్ఞానం యొక్క స్వభావం.

అయితే ఈ "ఆధ్యాత్మిక విజ్ఞానం" దేనికి సంబంధించినది? అదిమన వ్యవహారిక జగత్తునకు (Mundane World) సంబంధించినది కాదు. అంటే మన నిత్యజీవితంలో సంపాదించుకునే, తిండీ, బట్టా, ఇల్లూ, సంసారం, పిల్లలూ వంటి అవసరాలకు సంబంధించిన జ్ఞానం కాదది. దీనికి సంబంధించినది "లౌకికమైన తెలివి"—ఇది మనిషికి జీవితమే నేర్పుతుంది, జంతువులు కూడా సహజంగానే వేటాడటం, ఆహారం, సంతానం వంటివి సంపాదించుకోటం చేస్తున్నాయి. మానవుడి శారీరక జీవితం కూడా ఈ జంతువులకన్న ఏమీ వేరు కాదు. అందుకని ఆధ్యాత్మిక విజ్ఞానము ఈ శరీరానికి సంబంధించిన జ్ఞానంకాదు.

కంటికికనిపించని "తాను" :- పైకి కనిపించే ఈ శరీరం లోపల పైకి కనిపించని వ్యక్తిత్వం ఒకటి ఉన్నదని ప్రాచీన మహర్షులు తమ అనుభవం ఆధారంగా గ్రహించారు.

ఈ శరీరంలో ఉన్న వ్యక్తిత్వానికి "తాను" అన్న భావం ఉంటుంది. దీనికి "ఆత్మ" అని పేరుపెట్టారు. 'ఆత్మ' అనే సంస్కృత పదానికి- తాను అని అర్థం. మనిషికి ఒక వ్యక్తిత్వం ఈ శరీరం లోపల కంటికి కనిపించకుండా అదృశ్యంగా ఉండి శరీరంలోనుంచి ఎలా పని చేస్తున్నదో- సరిగ్గా అలాగే ఈ పైకి కనిపించే భౌతిక ప్రపంచం వెనకాలకూడా -ఒక మహత్తరమైన "తాను" (Personality) నిలచి ఉన్నదని వేదకాలపు ఋషులు కనుగొన్నారు. దీనికి కూడా 'ఆత్మ' అనే పేరు!

అయితే శరీరంలో వ్యక్తిగా జీవించే 'ఆత్మ' వేరు, ఈ ప్రపంచం అంతా వ్యాపించి కంటికి కనిపించకుండా పనిచేసే గాలివంటి 'విశ్వాత్మ' వేరు. ఒకటి నీటిబిందువు. ఇంకొకటి నీటి సముద్రం వంటిది!

పరిమితమైన 'తాను' కు 'జీవాత్మ' అనిపేరు. అపరిమితమైన ప్రపంచమంతా వ్యాపించి ఉండే వ్యక్తిత్వానికి 'జగదాత్మ' లేక విశ్వాత్మ లేదా "బ్రహ్మ" అని పేరు.

లోపలిగమనికయె సాధన .- యోగసాధకుడు బయట జరిగే వస్తువులను గమనించినట్లే తనలో జరిగే 'మార్పులు' గమనించినట్లయితే ఈ పైకి కనిపించే - పదార్థశరీరం లోపల క్షణానికి వెయ్యిరంగులు మారుతూ లోపలి 'మనస్సు' లేక తన "వ్యక్తిత్వం" పనిచేస్తూ ఉంటుంది. ఇలా బయటివైపుకు అన్ని వస్తువుల వైపు కరుగెత్తే మనస్సును ఒక్క వస్తువుమీద కేంద్రీకరించి లోపలికి చూడటం అలవాటు చేస్తే ఈ ఆధ్యాత్మిక విజ్ఞానం కలుగుతుంది. దీనినే 'అంతర్ముఖత్వం" అంటారు:

లోపలి విషయాలను గురించిన జ్ఞానమే ఆధ్యాత్మిక జ్ఞానము. మనస్సును లోపలికి త్రిప్పి అంతర్ముఖుడై తనను తాను దర్శించితే మెట్లు మెట్లుగా అనేక విషయాలు యోగికి గోచరమవుతాయి: ఇలా గోచరించే విషయాలు యేమిటో ఇక్కడ మనం సూచనగా పరిశీలిస్తే ఈ 'ఆధ్యాత్మిక విజ్ఞానము' యొక్క స్వరూపం యేమిటో క్లుప్తంగా తెలుస్తుంది. ఇలా తనలో కనబడే పాటిని ఈ క్రింద పేర్కొంటాము.

(1) ఇంద్రియములు :— మన మనస్సు బయట ప్రపంచంలోకి ప్రసరించాలంటే — కన్ను, ముక్కు, చెవి వంటి 'ఇంద్రియాల' ద్వారానే ప్రసరించాలి. ఈ ఇంద్రియాలు శరీరానికి కిటికీల వంటివి.

ఒక ఇంటిలో వెలుగుతున్న దీపంయొక్క వెలుగు కిటికీలద్వారా బయటికి ప్రసరించినట్లే, మన శరీరంలో ఉన్న ఈ 'మనస్సు' — ఇంద్రియాలద్వారానే బయటికి పని చేస్తుంది! ఈమనస్సు వెనకగావుండి, ఆలోచనలు గమనించే 'చిత్తం' ఉన్నది. ఈ చిత్తము యొక్క స్వరూపము చిదాకాశం. ='చిత్ + అవకాశము' అంటే మన మనస్సులోకి చూచినపుడు కనిపించే 'ఆకాశం' ఇది! అంటే టెలివిజనులోని బొమ్మలు పడే అద్దం వంటి 'దర్పణం' ఈ చిత్తము! సినిమా తెరలాగ దానిపైన కదిలే ఆలోచనలు — తెరమీద బొమ్మలులాగ కదులుతూ ఉంటాయి: ఇలా కదిలే బొమ్మలతో ఆడుకుంటూనే, ఈ మనస్సు జీవితకాలం అంతా వ్యర్థంగా గడిపేస్తుంది.

(2) మనస్సూ — బుద్ధీ: ధ్యానం ద్వారా మనస్సును గమనిస్తూ వెడితే, మనస్సుకు పైన ఉన్న 'బుద్ధి' గోచరిస్తుంది. కేవలం ఆలోచనలువచ్చేది మనస్సు, మనస్సును గమనించేది బుద్ధి. 'ఇది నా మనస్సు' అని ఆలోచించేది ఎవరు?

కన్ను కన్నును చూడ లేనట్లు — మనస్సులో మనస్సును దర్శించటం సాధ్యం కాదు. బుద్ధిద్వారానే మనస్సును ధ్యానించటం సాధ్యం.

(3, అహంకారం లేక జీవుడు :- ఈ బుద్ధి వెనకాతల మన కోరికలను, ఇష్టాలనూ అనుభవించేది 'జీవుడు'. ఈ జీవుడు ఆలోచనలు, కోరికలు, సంస్కారాలు, వాసనలు అన్న ముసుగులతో కప్పబడి-ఇవుడు మాత్రం అహంకారం గానే దర్శనమిస్తాడు. ఈ అహంకారమే తర్వాత 'ఆత్మగా' వెలిగి సాక్షాత్కార మిస్తుంది.

ఆత్మ:- ఆలోచనలు గమనిస్తే మనస్సు అంతర్ముఖం అవుతుంది. అపుడు ఆత్మయొక్క స్వరూపం కనిపిస్తుంది. అంటే మనస్సు వెనుకకు పనిచేస్తుంది. అంటే మనిషికి లోపలి నుంచి బయటకి-పనిచేసే మనస్సు యోగికి— 'బయటినుంచి లోపలికి' పని చేస్తుంది (అంతర్ముఖత్వం).

అపుడు మనస్సు కాలంలో వెనక్కు ప్రయాణిస్తుంది. కాలంలో ముందుకు ప్రయాణిస్తే భవిష్యత్తూ (Future) - అదే మనస్సు కాలంలో వెనక్కి ప్రయాణిస్తే మనయొక్క గతజన్మలూ (Past) గోచరిస్తాయి; అపుడే ఈ జన్మలో అనుభవించే కష్టసుఖాలకు కారణమయిన గతజన్మలోని "కర్మ" ఏ విధంగా ఈ జీవితంలోని సుఖదుఃఖాలను కలిగిస్తున్నదో ప్రత్యక్షంగా అర్థమవుతుంది.

దివ్యదృష్టి: -ఇంకా ఈ అంతర్ముఖమైన యోగ దృష్టిలో చూస్తే లభించే "ఆధ్యాత్మిక విజ్ఞానం"లో ముఖ్యమైనఅంశాలు:—

1) ఈ ప్రపంచంయొక్క పుట్టు గతంలో జరిగిన చరిత్ర- టెలివిజన్‌లో లాగ బొమ్మలతో కనిపిస్తుంది.

2) ఇపుడు జరుగుతున్న కర్మయొక్క "భవిష్యత్ఫలితాలు" — రానున్న భవిష్యత్తుగానూ, ముందు జన్మలుగానూ గోచరిస్తాయి: ఇది రానున్న కర్మ!

ఇలా గడచిన కర్మ యావత్తూ ఖర్చు అయిపోయినపుడు ఇన్ని జన్మలూ ఎత్తిన "ఆత్మ" స్వరూపం గోచరిస్తుంది.

ఈ "ఆత్మ" స్వరూపం ఎలా ఉంటుంది? ఇది వేయి సూర్యులలో సమానమైన తెల్లని కాంతి కలిగి దిక్కులు నిండించే ప్రకాశంవలె గోచరమవుతుంది. అన్ని వస్తువులను చూడటంవేరు- ఈ ఆత్మను చూడటంవేరు; ఈవిధానం చాలా చిత్రంగా ఉంటుంది.

అంతా తానై చూసేదృష్టి:- అన్ని వస్తువులను మనం వేరుగా ఉండిచూస్తాము. (బయటికి చూచే చూపులో బాహ్యదృష్టిలో) ఆత్మను దర్శించేటపుడు మనమే తానై చూస్తాము. అంటే అనుభవంలో చూస్తాము! అనుభవమే తానై చూచేదీ, చూడబడేది ఒకటై ఈ కనిపించే విశ్వమే తానై —చూచేవాడు వేరే లేక - చూచే పద్ధతియే ఆత్మ సాక్షాత్కారంలోని సొగసు.

మాయ:- ఈ ఆత్మను జన్మ పరంపరలలో కట్టివేసేది

(మిగతా 34వ పేజీలో)

రచన: 'డాక్టర్ ఇ. వేదవ్యాస IAS., Ph.D., భారతీయ ఆధ్యాత్మిక సంస్కృతీ సముద్ధరణ సంస్థ ప్రచురణ "సాధనా రహస్యాలు" (1984) నుండి కృతజ్ఞతలతో

పూర్తి పుస్తకం USCEF / CENTERS లో దొరుకుతుంది.

SECRETARY
2-2-1137/5-C
Nallakunta
HYDERABAD
500 044.

# వర్షంలో మనిషి... కోసఝుస్సె మురళి

CA

"వర్షంలో మనిషి" కథ సంకలనం నుండి.

* ఈ కథ మొదట సారి "ఆంధ్ర సచిత్ర వార పత్రిక 1967" లో ప్రచురింపబడింది కృతజ్ఞతలతో

## వర్షంలో మనిషి



పొడుగాటి పీడల పరుచుకుంటూ పోతున్నది సాయంత్రం.

రోడ్డుకు వారగా, జనసమూహంలో ఒంటరిగా చలపతి. ఆలోచన మోస్తున్న తల బరువుగా వంగింది. పీరసాన్ని మోస్తున్న కాళ్ళు నింపాదిగా నడుస్తున్నాయి. బిగ్గరగా చిన్నప్పుడు పక్కింట్లో పరుచుపరవం పాడుకొస్తున్న కుర్రది 'కరివేపాకు కోసియ్యవూ చలపతీ!' అని పిలిచి గట్టిగా, బింగా, అలా వత్తి ముద్దు పెట్టుకునే నాటిరాతాక గాలిపోయిన రబ్బరు బెలగల్లా చప్పబడిపోయాయి. కళ్ళు — అదృష్టహీనుడి వంతో నడిచాల్లా వెనక్కి వెళ్తున్నాయి; కనుబొమ్మల వసారాల్లో రోదనం దాక్కుంటున్నాయి. భుజాలు బరువుతో వాలివున్నాయి.

'ఓ జన్మలో చేసిన కర్మఫలం మరో జన్మలో అనుభవిస్తారు అంటారు. పోయిన జన్మలో ఎటువంటి పాపం చేస్తే యీ జన్మలో పడిపడయ్యావా!' అని ఆశ్చర్యపోతుంటాడు చలపతి. ఈ ఆశ్చర్యం ఈనాటిదీ నిన్నటిదీ కాదు. చలపతికి మూడు ముప్పయ్యేళ్ళబట్టీ దగ్గరనుంచి అతనితో వుంటోంది. దాని తోడువలన ఒంటరితనం అనేదేంటో ఎరక్కుండా వున్నాడు అతను.

చలపతి ప్రశ్నకు జవాబులా దూరంగా జరుగుతున్నది సాయంకాలం. వెంటవచ్చిన నీరెండలో అతని నీడ. స్వతంత్రానికి ప్రతినిధుల్లా ఆకాశంలో రెక్కలార్చుకుంటూ వెళ్తున్న పక్షులు.

తూర్పు దిక్కునుంచి నల్లటి మబ్బులు ప్రాక్కొస్తున్నాయి. చిన్నప్పుడు ఆరేడేళ్ళ వయసువాడు – యిలాంటి మబ్బుల్ని చూసి 'వాన వాన వల్లప్ప' ఆడుకునేవాడు. ఈ పెరా ఆ పెరా వుండే కుర్రవాళ్ళతో కూడి కాలేజి చదువు వయసొచ్చేసరికి – ఇంటర్మీడియట్ ఫేలయ్యేనాటికి — యిలాంటి మబ్బుల్నిచూసే ఏదో తియ్యనిబాధతో కూడిన ఊహలతో ఉక్కిరి బిక్కిరి అయ్యేవాడు. తన మేనకోడలు రమాదేవిని – ఆ అమ్మాయిని ప్రేమించానను కునేవాడు చలపతి – ఒంటరిగా ఏదో జలపాతమున్న ప్రాంతానికి తీసుకువెళ్ళి ఒళ్లో పడుకో బెట్టుకుని మేఘసందేశంలాంటి సాహిత్యం చెప్పాలని అనుకునేవాడు. ఆ రమాదేవి భార్య అయింతర్వాత – అంటే రాణి అయింతర్వాత – పిదప దాకా క్రొత్తగా చేరిన ఉద్యోగం దానవతు పని మూలాన ఎప్పుడూ తీరికే కుదిరింది కాదు. ఏదో రాత్రిళ్లు పక్కలో చేరినప్పుడు నిద్రబరువుతో వాలిపోతున్న కళ్ల మధ్య నుంచి అందిన చూపులో అందంకన్నా ఆవేశం ఎక్కువగా కనపడేది. ఏనాడి తిరక్కముందే అవిరకి దార్లి పుట్టడంతో ఊపిరి సలిపేదికాదు. మేఘాలు – వాటిలో సందేశాలు యిప్పుడు చలపతికి అందకుండా వయసు కుర్రాళ్ల వాకిళ్ల నాశ్రయించుకుంటున్నాయి. బహుశః వాళ్ల దార్లిని – వారి తర్వాత పుట్టిన లక్ష్మీదేవిని (యింకా ఎక్కడి లక్ష్మీదేవి ?) – ఆ తర్వాత కన్న చిట్టి తల్లిని ఆశ్రయించుకుంటున్నాయేమో ! ఈ రోజున యిదే మేఘాలు చూసి గొడుగ్గూడా కొనుక్కోలేకపోయిన యినేళ్ల జీవితంలోనూ అని చింతపడ్డానిక్కూడా ఓపికలేక పస్తుగా నడిచిపోతున్నాడు చలపతి.

మేఘాలు చినుకులై నేలమీద రాలుతున్నాయి పిల్లలు నవ్వు లాగా; గొడుగులున్నవాళ్లు ఒడుపుగా వ్యాయామం చేస్తున్నట్టు వానకు వేగంగా వచ్చిన గాలివిసురుకు విరిచెదరు కోసం. తోసేసుకుంటూ జనం గోడవారకూ. కొంపల వసారాల్లోకి. చెట్ల కిందకి (ఈ మున్సిపాలిటీ రోజుల్లో చెట్లు ఎక్కువగా ఎక్కడున్నాయిలెండి!) తప్పించుకుంటున్నారు. చలపతికి తప్పుకోవాలని అనిపించలేదు ఎందుకనో ! అతని పక్కనే నడుస్తున్న ఎద్దుకూడా వర్షంలోంచి తప్పుకోలేదు !

నగరంతా బండికట్టిన గుర్రంలా అయిపోయి, సాయంత్రంవేళ కాసేపు గాలి పీల్చుకుందామని బయటపడితే నానావా నవాలా అదే సమయానికి. జనానికి విసుగ్గావుంది. ఈ తంతు.

'ఏమిటయ్యా పెరప బ్రతుకు మనిషి జన్మెత్తాక బ్రతికితే ఏ పైలాంటివాగానో, రాజాగానో, అందికి మన ఆఫీసు మేనేజరు లాగానో బ్రతకాలిగాని, ఈ వర్షం బ్రతుకేమిటంట !'

'రెయిన్‌కోటు కొనుక్కునే రాజుకేవుగాని నైలాంటి గా మేనేజరులా బ్రతుకుతాం !'

గోడవ్రక్కను చేరిన ఎవరో యిద్దరు సంభాషణ – పడి వయసు వాళ్ళ సంభాషణ వినిపించింది చలపతికి.

వాళ్ళ దగ్గర ఓ క్షణం ఆగి మాట్లాడితే బాగుండునని అను కున్నాడు చలపతి. కానీ ఆగలేదు. అలా తడుస్తూనే పోతున్నాడు.

వర్షం – బరువుగా తడిసిన జడగా వడుతున్న నీళ్లవర్షం. జాబిల్లోంచి మొహం మీదకు జారుతుంటే గొంగళిపురుగు పాకినట్లున్న వర్షం.

రాణి ఏమేమిటో తెమ్మని చెప్పింది యింట్లోనుంచి బయలుదేరే ముందు. ఇంట్లో ఎదిగిన ఆడపిల్లలున్నట్లు, వాళ్ళకు పౌడరు, స్నో అవసరం వున్నట్లు రాణి అంటూండే మాటలు గుర్తొచ్చాయి చలపతికి.

'అలా కాలేజికెళ్ళే పెళ్ళెందుకు. ఆడపిల్లలు ఎంతగా ముస్తాబవు తుంటారో; వాళ్ళ వేషం చూడండిలా ఎన్ని కొత్తకొత్త హంగులున్నాయో తెలుస్తుంది. ఇంట్లో పెళ్ళికెదిగిన పిల్ల లున్నారని మనసుకు పట్టించుకుంటే కాస్త నలుగు కానులు వెనకేసుకొచ్చుంటే ......' ఆ మాటలన్నీ మరీ మామూలైపోయాయి. మొదటిసారి విన్నప్పుడు ఏదో జవాబియ్యాలోయి మాట్లాడ్డం అని వూరుకున్నాడు. మరి అస్తమానం అంటుంటే విసుగొచ్చి 'నోర్ముయ్' అనీ, 'దావు' అనీ పెళ్ళాన్ని కసురుతాడు. మరి పెంకెగి పోతుంటే మొగుడు, పెద్దవాడూ అనే లెక్కలేకపోతుంటే వస్తాడు గనకనా! అసలే అసమర్థుడు,

నచ్చుంటే హంగులు. ఆ సంగతి రాణికి తెలీదు గనకనా: వీరిగాడు వారిగాడ్ని. వారిగాడు పోరిగాడ్ని అన్నట్టు పక్కవారిటువ సారలో స్తే మన దుమ్ము కొంతయినా వస్తుంది. మన బరువు కాస్తయినా తగ్గుతుంది. ఏం చేస్తుందది? వాళ్ళు దాన్ని దులుపుతుంటే, అది తన్ని....అసలే 'పోషించలేనివాళ్ళు ఎందుకిన్నారంట—పుట్టగానే చంపి పారేయాల్సింది' అని పిల్లలు తల్లినీ తండ్రిని ఎదురుతిరిగి తిరగేసి రోజులా యివి అని ఒకటి రెండుసార్లు జాలిగూడా పడ్డాడు చలపతి........

వయసులో ఉన్నప్పుడోసారి వర్షంపడుతుంటే ఆ జల్లులు చూసి కోరవం గది మందానిక్కట్టిన మల్లెదండల్లా వున్నాయనుకున్నాడు చలపతి. యిప్పుడదే వర్షం చూస్తుంటే జైలు కటకటాల్లా ఉన్నాయనిపిస్తోంది.....

సంధైనాలుగేళ్ళక్రితం: ఆముదం దీపం వెలుగులో ఓ కాలు ఊగిసలాడుతున్న ఉక్కమేక మంచంమీద పడుకొని 'గుమాస్తా ఉద్యోగం చేసుకు బ్రతుకు నాయనా — మీ నాన్నలాగా వ్యవసాయం మాత్రం వద్దు' అని కనివరేసింది చలపతిని వాళ్ళమ్మ. పదేళ్ళవయసులో ఓసారి కాలవలో యీదబోయి చేతకాక నీళ్ళు తాగేసి చచ్చిపోవడానికి సిద్ధపడితే 'నీ నాటా దౌర్భాగ్యం యిక్కడే వుందిరా చలపతీ!' అంటూ బ్రతికించాడు సిద్ధాంతి సంచులు తినిపించి.

ఓసారి—వీధి చివర కలెక్టరు గారబ్బాయి కొనుక్కున్న ఫారిన్ దారపాని బొమ్మచూసి కావాలని మారాం చేస్తే నాలుగు చితకబాది ప్రపంచంలో జనం ఎందుకు పుడతారో, వాళ్ళ కర్మలంటే ఏమిటో మొదలైన గాఢమైన జీవిత రహస్యాలు తెలియజేశాడు వాళ్ళనాన్న. కొందరు ఆసామీలుగా పుడ్తారనీ. అది వాళ్ళ పూర్వజన్మ సుకృతం అనీ- మరికొందరు వాళ్ళకు గులాములై ఊడిగం చేస్తూ బ్రతుకుతారనీ- ఇది సృష్టి రహస్యమనీ. మరో జన్మలో మనమూ మహారాజులుగా పుట్టవచ్చనీ-భగవంతుడు యీ రకమైన బ్రతుకులు సృష్టించాడనీ అద్భుతమైన జ్ఞానబోధ చేశాడు ఆయన. అందుకనే కలెక్టరుగారికి వాళ్ళ నాన్న గులామైతే వాళ్ళబ్బాయికి చలపతి గులాంగా మిసలటం నేర్చుకున్నాడు. గుమాస్తా జీవితంలో అవసరమైన ఓర్పు అనీ ఆనాడే సంపాదించి వుంచుకున్నాడు. ఆనాటి కలెక్టరు గారబ్బాయి ఈ నాడు మేజిస్ట్రేటై న్యాయాన్ని వంచుతుంటే. చలపతి గుమాస్తాగా తన కుర్చీ మంచంలోని నల్లులకి రక్తం పంచిపెడుతున్నాడు.

చలపతి లాంటి గుమాస్తా స్త్రీని ప్రేమించడం విచిత్రమైన సంగతిలా అనిపిస్తుంది అదేం లేదు. చలపతి ప్రేమించక ముందే రమాదేవి అతని భార్యగా అయిపోయింది. అంటే ఆమె పూర్వజన్మ సుకృతం గుమాస్తా భార్యగా పుట్టమని ఆదేశించిందని అర్థం. తొలినాడు పలకరించుకున్నప్పుడు వాళ్ళిద్దరూ అలాగే అనుకున్నారు కూడా! అందుకనే రమాదేవి ఆరోగ్యానుతో ఛాయమానేసి గిరిట అయిపోయింది. చలపతి పరీక్ష అవటం మానేసి పెళ్ళికొడుకై పోయాడు....

'దీని తంతు నాకేమిటో అంతుబట్టటం లేదండి, మొన్న ఆ మహాతల్లి పెళ్ళైన రెండవ రోజునుంచి అలకేంటి మొదలు పెట్టింది. రెండు రోజులు జ్వరం కాసిందా! ఇందాక మీరు వెళ్ళినప్పటినుండి రెండు గంటలు కచేరీ చేసింది. ఏమిటో పిచ్చివాగుడు చచ్చిపోతాననంటుంది. పరీక్ష ఫేలవటంట, దాని పేపర్లు ఎవరో దొంగతనం చేసి పారిపోయారట. 'నన్ను పట్టి వాడమ్మ-నాన్న పట్టుకోనూగూడా లేదు'.... ఓ రోజు చలపతి ఇల్లు చేరిన వెంటనే రాణి చలపతి చెవిన వేసింది పిడుగు లాంటి వార్త. రాణి ప్రసంగంలో దొర్లిన మహాతల్లికో పెంత గొడవ. వాళ్ళనాన్న ఓ బడుగుర్ని కని పెద్దవాళ్ళ ముగ్గురికి పెళ్ళిళ్ళుచేసి, చిన్న వాళ్ళిద్దర్ని వదిలి-ఇద్దరూ మహాతల్లులే - వాళ్ళకిద్దరికి చెరో సదివేలూ ఆస్తి యిచ్చి చచ్చిపోయాడు. క్రితం సంవత్సరం చలపతి తమ్ముడిని రామేశానికి యిద్దరు మహాతల్లుల్లో పెద్దదానితో వివాహం జరిగేవరకూ వాళ్ళగురించి చలపతికేమీ తెలిసింది కాదు. పెళ్ళయ్యేవరకు —స్వతంత్రంగా వున్నంతకాలం—అక్కాచెల్లెళ్ళు కలిసేవున్నా పెళ్ళయ్యాక కొత్త బంధం మధ్య చిన్న దానికి ఊపిరి సలపలేదు! చలపతికి గుమాస్తా మన సత్యం మాత్రమే గాక. పక్కింటి పడిపోతున్న చూరు బాగుచేయించడం—అంటే బయటి బురద వంటిని పులుముకోవడం లాంటి పనులంటే మహా ఉత్సాహం—యింట్లో పుచ్చిపోతున్న వాస్తాం సంగతి అంతగా మనసుకు పట్టదు. ఈ రకంగా అనాథ అయిన ఆ బాలికకు— కాలికి బలవం కలుగుని—ఉద్యోగం సమ్పాందు చేయించుకునే స్థితికి తెచ్చుకుని లొట్టపోయిన కంటితో ప్రాణం మిగుల్చుకుని—తిరిగి పెళ్ళి సంబంధం కుదిర్చి స్వయంగా వివాహ మహోత్సవం జరిపించాడు. ఆ పిల్ల దబ్బులో వాలా చిక్కించు కున్నారన్నాడు. కిటవి వాళ్ళలాగే అంటూంటారనిపించింది. కిట్టనివాళ్ళెవరో కాను ఆ మహాతల్లులూ వాళ్ళ బాగోగులు పట్టించుకున్న సాసానబోని అక్క, బావయా మొదలయిన వారు.

చలపతి పెద్దకూతురూ, చిన్నకూతురూ ఒకేసారి స్కూల్ ఫైనల్ పరీక్ష వ్రాశారు. వాళ్ళు చదవడం చలపతి కెంతమాత్రం నచ్చిందికాదు. 'మన సంస్కారానికి. సాంప్రదాయానికి ఆడపిల్లలు చదవడం వరదా, చదివింతర్వాత పెళ్ళికి. పెళ్ళిని కట్టుకున్న మొగుళ్ళకి ఉద్యోగాలు వెయ్యాలనీ, చేయించాలనీ పోయేకాలం దాపురిస్తుంది' అని చలపతికి నిశ్చయమైన అభిప్రాయం. అయినా పెద్దాళ్ళు బాధ్యక్కి పోయేకాలం బుద్ధులు ఎవరో నేర్పాయి. తండ్రి వెదిరించడం నేర్చుకున్నాడు. చలపతికంటే అతనిభార్యది కొంచెం ముందుచూపు. గుమాస్తా భార్యగా బ్రతుకవిల్పిన దుర్గతి చదువుకుంటే పట్టేది కాదని ఆమె నమ్మకం. ఆ మాట పైకి అన్నప్పుడల్లా ఆవేశపడుతైన చలపతి గట్టిగా అరుస్తాడు ఇప్పుడిప్పుడే కొంచెం పిరికితనం పట్టుకుంది కానీ. లేకపోతే షెలుసులోకి లేకుండా ఎముకలూ కళ్ళ బొరుస్తాడు. పరీక్ష రాసింతర్వాత పెద్దది తప్పిపోయింది. చిన్నది పరీక్ష అయింది. పెద్దదానికి నాన్న పోలిక లొచ్చాయని అంటూం టాడుకూడా తిరుగుబాటుదారైన బొట్టి!

పైన చలపతి భార్య చెప్పింది పరీక్ష తప్పిన కూతురు గురించే. ఓరోజు పరీక్షతప్పినదానికి చలపతికి పెద్ద వాగ్వాదం జరిగింది కూడాను.

'ఏనాడైనా మర్యాదగా సినిమాకైనా వెళ్ళనువ్వావూ? వాళ్ళకీ వీళ్ళకీ మెహర్బానీగా సత్తు చెయ్యమంటే చేస్తావుగానీ. యింట్లోవాళ్ళు ఏమగుల్లా బ్రతుకుతున్నారే అన్న ఆలోచన లేకుండా అంట....' అంది లక్ష్మీదేవి.

చలపతి కంతగా వివేకంలేదని బంధువుల్లో అందరూ అనుకునే మాట! అందుకనే కాలోలు కూతురుతో సమానంగా రెచ్చిపోయాడు.

'నోర్ముయ్యవే: నోర్ముయ్యమంటున్నాను. పరీక్ష పాసవడం చేతకాదుగాని. తండ్రి నెదిరించమంటే తయారు. సిగ్గులేకపోతే సరి. ఏ నూతిలోనో దూకిచస్తే బాగుంటుంది-యిలా చేతకాని బ్రతుకు బ్రతక్క దావు ఒక్కసారి.'

'అవును! నన్ను చావమంటావు అనవూ బ్రతికుంటే పెళ్ళి చెయ్యాలిగా....'

ఇలా సాగింది వాళ్ళ యుద్ధం అని ప్రక్క యిళ్ళవాళ్ళు. చలపతి పెళ్ళాం కూడా అనుకుంటుంటారు.

ఇదిగాక—ఆ మహాతల్లి పెళ్ళి సమయంలో వాళ్ళు వీళ్ళని ఏదో ఎద్దేవా చేశారని ఒక మాట....ఇవన్నీ కలిసి చలపతి మొదటి ఆడ పంట లక్ష్మీదేవి బుర్ర చెరిచేశాయి. ఆ అమ్మాయి పిచ్చివాలకంతో యిల్లు గొల్లు మంటుండేది. ఆరునెల్ల క్రితంవరకూ పన్నెండురోజులపాటు ఎవరో గురువుగారు పూజలు చేశాడు — ఏదో కాళిని గ్రహం పట్టిందని-వారంరోజులపాటు యింగ్లీషు మందూ, పదిరోజులపాటు హోమియో మందూ, వేసిచూశారు. పన్నెండూ-ఏడూ-పదీ-ఇరవై తొమ్మిది రోజుల తర్వాత ముప్పయ్యోరోజున ఆయుర్వేదం వైద్యుడి దగ్గరకు తీసుకు వెళ్దామని అనుకుంటే లక్ష్మీదేవి కనిపించకుండాపోయింది. గొల్లుమన్నారు ఓపికున్నంతవరకూ! కూతుర్ని స్వంతచేతులతో చంపుకుంటున్నాడంటున్నా రందరూ అని చలపతికి అనుమానం అతని దగ్గరికొచ్చి. ఎవరూ అనకపోయినా! అనే వాగేవాడొగాని సంపుగ వాలకం మరీ మారిపోయింది మర్య. 'పాపం చలపతి!' అన్నట్టు తయారయ్యాడు. ఏదో ఆవేశంలో పిల్లల్ని ఏదో అంటారు కానీ, పిల్లలుపోతే భరించగల్గిన గుండె లెక్కడుంటాయని?

సరిగ్గా వెంకోజులక్రితం ఓ వింత జరిగింది. కారు మబ్బుల్లోంచి మెరుపు తళుక్కుమన్నట్లుందని అభివర్ణించారు. ఆరువికుంయినవాడు గొర్రెలి కడుపున సింక పుట్టినట్లుందని అనుకున్నారు పాతకాలపు వాళ్ళు. లేకపోతే చలపతి జన్మలో పెళ్ళిళ్ళు కూడా చేయగలడా అని! చలపతి రెండవ కూతురు శైలా అయింది. అంటే ఆమె ఎవర్నో ప్రేమించి దౌర్భాగ్యురాలయిందని కాదు. శైలా అనడం కన్నా ఏ శకుంతలా అనడం బాగుంటుందేమో! శకుంతల కథ దుఃఖాంతం కాదుకదా! చిట్టి కథ అంతం ఎలావుంటుందో ప్రపంచంలో గుమాస్తాల బ్రతుకులు చూస్తున్న వాళ్ళకి చెప్పడం కష్టం కాకపోయినా 'అపశకునం మాటలు' అంటారనే జంకుతో ఊరుకోవచ్చు. ప్రేమలో కథానాయకి అవడం మళ్ళప్రారంభం అనే అనుకోవాలి ఆధునికులూ, ఛాందసులూ కూడా!

వీధి మొగన వెంకట్రాయుడిగారింట్లో చిట్టిని చూసిన ఒక గుమాస్తా బ్రహ్మచారి ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలనుంది, కట్నాలు కావడెందుకు నాకు 'నా' అనేవాళ్ళెవ్వరూలేరు అని అన్నట్లు చలపతి పెళ్ళాం రాణి చెవిలో పడింది. పెదు కాలవల్లో చేపలు పట్టడంలాంటి జీవితంలో చిట్టి లాంటి కన్నెపిల్లలకు గుమాస్తాలకన్నా పెద్ద చేపలు ఎక్కడ్నించి దొరుకుతాయి కనుక! చిట్టికి ఆనందమే అయింది. చలపతిలాంటి వాన్నికి కూతురైందన్న దానికి ప్రేమలో పాత్ర దొరకడం ఎంత అదృష్టం, అని పించింది. ఓ పూట ప్రేమా, మరో పూట అన్నం తిని కాలం గడుపుకు రావచ్చని అనుకుందా చిన్నది. వయసులో వుంది మరి! చలపతి పెళ్ళానికి అందరి ఎక్కువల్లయింది. చలపతికి ఆనందమో. దుఃఖమో తెలియలేదు....

వర్షంలో పూర్తిగా తడిసిపోయాడు చలపతి. చలిగా ఉన్నట్లుంది కూడా! అయినా ఆగదల్చుకోలేదు చలపతి. కసిగావుంది అతనికి. 'వెధవది! తను పుట్టిందగ్గర్నుంచి కురుస్తోంది యీ వాన .... దీనికా భయపడ్డం!' అనుకుంటున్నట్లున్నాడు.

వర్షం ఆగేటట్టులేదు. బజార్లో చలమయ్యశెట్టి దుకాణం చేరేసరికి పై బట్టలే కాకుండా లోపలి రక్తం గూడా తడిసి నీరుగారిపోతుందేమో! అసలే రక్తం తక్కువ మనుషులకి. ఉన్నదికాస్తా నీళ్ళల్లో కల్పలరి పోతే వెల్లాట్నా పాపం మంచంలో మనిషి నాశ్రయించుకున్న నల్లులు గతేంకాను ? మనిషిని మోసం చేస్తే తిరిగిమోసం చెయ్యగలడు. నోరు లేని జీవాల్ని మోసంచేస్తే పాపంకదూ.... చలపతి విచిత్రంగా నవ్వుకున్నాడు.

మనోరమ టాకీసు దగ్గరకు వచ్చాడు చలపతి. ఏనాటిదో పాత సినిమా—భీదలపాట్లు—ఆడిస్తున్నారు. ఏనాడు చూశాడో సినిమా. చూస్తే బాగానే వుంటుందనిపించింది. కానీ బట్టలన్నీ తడిసిపోయాయే! అదీ కాక 'హౌస్‌ఫుల్' బోర్డు పెట్టేశాడు టాకీసు వాడు. జనం టాకీసు వదలి వెళ్ళిపోతున్నారు, కాస్త చినుకు తగ్గడం చూసి. ఎవరో ఆడ మనిషి అదేపనిగా చూస్తున్నది చలపతికేసి. వర్షంలో తడవలేదుగామోసు, ఆరేసిన బట్టలా వుంది. చవకరకం సెంటువాసన. నల్లగా వున్నా నిగనిగలాడుతున్న శరీరం. కొత్త రకం ముస్తాబు. చూస్తుంటే సరదాగానే అనిపించింది. మరీ అలా చూస్తుంది బజారు మనిషేమో అనుకున్నాడు చలపతి.

ఒక్క క్షణంపాటు, చలపతిలో యిరవై ఏళ్ల వెనక్కి....

పయసు-పక్త్రం-వేడి-ఆరది-ఒదుపైన గుండెలు, కితకితలు పెట్టే గుండెలు. తడిసిన బట్టం కతుక్కున్న చిక్కని శరీరం. ఆవిపోయే నివ్వుల్లాగా సెగలు.

ఆ పల్లని మనిషి, ఆడమనిషి, మరో రిక్షా లాగి అతను. యిద్దరూ రిక్షాలో వెళ్ళిపోయారు.

'ఛ! కాలుజారితే భగవంతుడు క్షమిస్తాడా. రాముడు పుట్టిన గడ్డ మీద పుట్టడం రూదాసు' అనో. ఆ అర్థం వచ్చేట్లుగానో అనుకున్నాడు చలపతి.

టాకీసుదగ్గర ఓ క్షణం ఆగిన చలపతి మళ్ళీ బయలుదేరాడు. చీకటి కూడా అలుముకుంటోంది. కొంచెం వర్షం తగ్గిందికనక, జనం కాస్త అటూ యిటూ తిరుగుతున్నారు రోడ్డుమీద.

(34వ పేజీలో ముగింపు)

రామయ్యశెట్టి దుకాణం ముందు జనం గలాటాగా కూడారు. ఎవ్వరో యిద్దరు రోడ్డుమీద నిలబడి తిట్టుకుంటున్నారు. ఒకతన్ని చలపతి ఎరుగును. శెట్టిగారి గుమాస్తా వెంగళప్ప. పేరుకు విరుద్ధంగా వాడు శెట్టి జరిపే దాంట్లో సగం దొంగవ్యాపారానికి అయ్యువట్టు అంటారు. రెండవ అతను ఎవ్వరో. పాపం గౌరవనీయుడులాగానే వున్నాడు. శెట్టిని ద్రమ్మురా వున్నారు. 'పెంటిమ్మల ధర్మమా అంటూ ఈ శెట్టి వాకిలి నచ్చింది. అహోహహోచేసి ఓటి కొనుక్కుంటే తీపు బండిని వారివల్ల తుక్కుగా వారొచ్చు. దాబుగానూ వుంటుంది.... వెంగళప్పలాగా మొరటు మాటలు వాతలం లేదు........ అప్పుడప్పుడు యింగ్లీషు వాడుతున్నారు.

చలపతికి గొడవేమిటో అర్థమయ్యేసరికి అరగంట పట్టింది. శెట్లీను అతను విన్న వచ్చి కిలొన్నర పంచదార తీసికెళ్ళాట్ట. ఇచ్చిందానికంటే రేటు కిలోకు ఎక్కువగా కాదుమిద ప్రాకాట్ట వెంగళప్ప... ! 'సత్యహరిశ్చంద్రుడి తాతలాంటి నాకు దొంగతనం అంటగడ్తావా నాయాల, ఎక్కువ తీసెక్కి ఇమ్మాలం తగు తెప్తావా....' అనే అర్థంలో వెంగళప్ప వైరిగేస్తున్నాడు: 'దొంగ వ్యాపారం చేస్తే భగవంతుడు నీ నోట్లో కర్ర కొట్టక పోతుకే' అని హూకరేస్తున్నారు ఆ పెద్దమనిషి. ఈ ప్రపంచంలో భగవంతుడంతటి బంహిమదు మరెవ్వరూ ఉండరని ఆ క్షణంలో అతనికి తట్టలేదు. కలెక్టరు దగ్గర పెర్సనల్ ఫ్యూన్‌కున్న పరపతి కూడా లేని వాడు కదా పాపం. అరగంట ఓపిగ్గా గడిచింతర్వాత. ఆ శెట్టి వతన్ని. అవతే నిముగ్గా వున్న జనం సహాయంతో తెంచేలు చేసి గెంటేసి పంతపని చేశాక వెమ్మదిగా వెంగళప్ప దృష్టి నాకర్షించాక చలపతి తన జాబితా యిచ్చారు.

'కనగనవప్పు'

'లేదండి హోవుల్లోకి కూడా రాకటం లేదు. ఏంటి గిరాకీ.......... అమ్మాయిగారికి పెళ్ళని యిన్నాం....మరి అంత అవసరవంటే మీ రడుగుతున్నారుకనక....కిలో ఆరురూపాయలు.........'

'కందిపప్పు'

'కిలో మూడురూపాయలు....ఎంతా?'

'చింతపండు'

'కిలో ఐదురూపాయలు.... మనింట్లో పేరిటంగాని వావరంటే కిలో ఆరురూపాయల రెయిదరకం వుంది....'

అలా సాగింది వ్యవహారం. క్షణానికి రెణ్ణిరెండుసార్లు కొట్టుకుంటున్న చలపతి గుండెలపలు ఆగిపోయాయి ధరల దాటికి..... తనకొచ్చే మొత్తం రెండువందల యాభై రూపాయలకి .... ఈ ధరలకి .... ఏంటి కొనేది.... ఆ బాబ్జీగారు కూడా ఏదో ఉద్యోగం చూసుకుంటే.... ఉద్యోగం చేసుకుంటే ఊరుకో బర్డొతుందా .... వారికీ పెళ్ళి కావద్దూ .. సమస్య బరువుగా తోచింది. ముప్పై రూపాయలిచ్చి కొన్న సరుకుల పంపి అంతకంటే చాలా తేలిగ్గా షంపి.

'ఏమయిపోయింది. బియ్యం లేకను యివ్వాళ యియ్యం. యింకా లేవు కంపు. ఎల్లుండి రండి' అంటూ తలుపులువేసే ప్రయత్నంలో పడ్డాడు శెట్టి తన బంగంతో సహా.

'ఇంట్లో ఒక్క గింజ లేదు....'

'ఈ మాటలన్నీ యివి యివి యిపిగేసి పోయిందండి. అయిపోయిందా ఎవరు కూర్చుండమన్నారనీ .... మధ్యాహ్నం దాకూడదూ. ఓ పిల్లల్నిక్కడే పోస్తు చెయ్యకూడదాని !' అంటూ యికిలించారు శెట్టి. ఆ హాస్యం విని నవ్వే ఓపిక ఎవరికుందని....'

'చదువులూ, ఉద్యోగాలూ మానేసి ఈ షాపుంవగ్గర కూర్చుందాం యింక. పెదన రోజులొచ్చినద్దాయి.' అంటూ నీరసంగా యుద్ధంలో ఓడిపోయిన సైనికుల్లా మొలాలు వేలాడేసుకుని వెళ్ళిపోతున్నారు ప్రజలు.

'హూకొప్పిగోతే పంపెల్లాకేసుకోండి' అన్నాడు శెట్టి. వెళ్ళిపోతున్న వాళ్ళలో ఎవరికో పణ్ణ మండింది.

'చూడండి ! మంత్రిగారి దామ్మర్దిలా ఎంత పొగరు. కుంపట్లు ఆర్పేసుకోడం కాదురా .... నీ కొట్లో కుంపట్లు పెదిగిస్తాం .. రండయ్యా! వీడి పొగరణుద్దాం...'

పదిమంది. పదిహేనుమంది .... పాతిక మందిదాకా శెట్టి కొట్టు మీద వడ్డారు. యిద్దరు శెట్టిని, యిద్దరు వెంగళప్పని గట్టిగా పట్టుకు వాయగు మోదారు. కొట్లో కుర్రాళ్ళు వరుగె త్తిపోయారు. మిగిలినవాళ్ళలో ఒకళ్ళు గొంటని దగ్గర కూర్చుని బిల్లు రాశారు. మరొకరు డబ్బు లెక్కపెట్టారు. ఇద్దరు తూకాలు చూశారు. అరగంటలో అందరూ బియ్యం, పంచదార తీసుకెళ్లారు .... ఆ సమయానికి పోలీసులు వచ్చారు .... పోలీసుల్ని చూసి వెంగళప్ప గింజుకోడం మొదలెట్టాడు .... కొట్లాట - పంచాయితీ .... అరెస్టు .... ముగ్గుర్ని తీసికెళ్లారు పోలీసులు. దూరంగా నిలబడి చూస్తున్న చలపతికి దారా .... నీరసంగా వుంది - ఈ వ్యవహారం చూస్తుంటే బ్రతుకు .... ఆకలి .... దరిద్రం .... కొట్లాటలు .... కిలో .... ఆరురూపాయలు .... ఏడ్రూపాయలు .... మండిపోతోంది .... బ్రతుకా యిది ....

చలపతి ఒంటిమీది బట్టలు ఆమరున్నాయి నెమ్మదిగా .... యింటి మొలంవట్టాను బరువైన అడుగేస్తూ ....

........ యింట్లో కోలాహలంగా వుంది. ఆడంగులందరూ హడావుడిగా వున్నారు. చలపతి వుంటున్న అద్దె యింట్లో మూడు ముల్ల గదుల్లాంటి వున్నాయి మొత్తం మీద. అరవై రూపాయలిస్తున్నాడు వెంకోబారి .... అదీ తక్కువ అంటున్నారు ఉదారులైన యింటి యజమాని. ఒక గది కారోజు ప్రత్యేకమైన శోభ వచ్చింది. అది కౌతవం గదెంది.

తాటాకు విసినకర్రతో విసురుకుంటూ అక. విసుగు ఆవేశం - అన్నీ ఒకటై ఎదుట చూస్తూ కూర్చున్నాడు గుమాస్తా చలపతి గుమాస్తా అల్లుడు. చలపతి యింట్లో ఆ రోజు ప్రొద్దున్న వివాహం జరిగింది.

'పెళ్లికూతురా రావే !' అంటోంది ముత్తయిదువ.

'సిగ్గులు దొంతరై పోయింది కదే మన చిట్టి ....' అంటూ ముచ్చటలు పోయింది. గారంగా ఏదో తలచుకుంటున్నట్లా కావిడ.

ఓణీలు వేసుకుంటున్న అమ్మాయిలు ఆత్రంగా చూస్తున్నారు.... "మీరు పొందే అవతల్లక్ష్మి ...." అని కమురుతున్నారు చీరలు కటుకున్న పెద్దవాళ్ళు వాళ్ళని! నవ్వుతూ దూరంగా వెళ్తున్నారు వాళ్ళు....వాళ్ళకేదో తెలిసీ తెలియనట్లుంది వరదా పడుతున్నారు.

భుజాన వంచి వేసుకుని. తరిహారి బట్టంతో విరిగున్నమ్మం ఒక్కటున్న చలపతి భార్య కంటపడ్డాడు.

'ఇదేం పోద్యమండీ.... రేపో ఎల్లుండో తెమ్మన్న సరుకులు ఈరోజే తెచ్చారా కొంప మునిగిందనుకుని. ఇంట్లో వుండమంటే వూరేగ వెళ్ళారా.... ఛఛ.... నా కర్మ కొద్దీ దొరికారు కదండీ...'

'కర్మకొద్దీనే దొరికామే ఒకరి కొకరు. దూరుకు పట్టుకున్న సొగలా ఈ దరిద్రపు బ్రతుకు బ్రతుకుతున్నాం'. అన్నాడు చలపతి వినుగ్గా।

'చాల్లే ఊరుకోండి.... ఇంట్లో శుభకార్యం జరుగుతుంటే దరిద్రం ఓడుతూ ఏవిటా మాటలు?'

'సౌర్మయ్....' నీరసంగా అన్నారు చలపతి.

భార్య తలలో పూలచెండు చూస్తుంటే చలపతికి ఎవరో కడుపులో తెలుకుతున్నట్లయింది. ఒకసారి అతనూ, భార్యా పడచివాళ్ళయిపోయినట్లు అనిపించింది.

'ఆ పూలు కూడా ఎందుకే ముడిచావ్? ముసిలిదానివగుంట.... మనకి సింగారాలు కూడానా....నా....'

'తమరు లోపలికి దయచేయండి ...' అంటూ విసురుగా కూతురు మచ్చట్లు చూసేందుకు వెళ్ళిపోయింది చలపతి పెళ్ళాం.

'ఇంక దాన్నొదిలెయ్యండ్రా।' అని ఎవరో పచ్చరీసం చూసిందారు........చిట్టి లోపలికెళ్ళిపోయింది.... .... కౌతవం గదిలోకి వెళ్ళిపోయింది. ఈ దూమ్మీద పుట్టినందుకు తన కడుపున పట్టుదు పుడితే ఇచ్చిన దేవుడి ఋణం తీర్చుకోవచ్చునని వెళ్ళింది.

చలపతి కడంతా కడుపులో తిప్పుతున్నట్లు వుంది.

కౌతవం గదిలో తన కూతురూ, అల్లుడూ....

'ఏ అనందతీరాంకో వెళ్ళిపోదాం, అందాలమేడల్లో పాడుకుంటూ.. బంగారు బ్రతుకుల్లో ఆడుకుంటాం' అనుకుంటూ ఒకళ్ళ నొకళ్ళు మోసం చేసుకుంటారు. అని ఊహించుకుంటున్నారు చలపతి.

'ఎవరు ఏం చెప్పగలరమ్మా ...అమ్మాయి వచ్చిన వేళావిశేషం వల్ల అల్లుడు పెద్ద గుమాస్తా అయి....ఆఫీసరైనా అవచ్చు....'అంటున్నారొకరు.

"ఆఫీసరు ప్యూన్ కాకుండా వుంటే చాలు" చలపతి ఊహ!

"మీ చిట్టి కడుపున కలెక్టరే పుట్టొచ్చు. మీ మనవడు . కలెక్టరైనా కావచ్చు. కాదంటే తల్లీ ....ఇప్పుడు కలెక్టరు అయినవారు ఒకప్పుడు అమ్మ దగ్గర 'అ ఆ'లు నేర్చుకున్నవారే కాదంటే . తల్లీ....భగవంతుడు మంచి వాళ్ళని అన్యాయం చెయ్యడు సుమా....' ప్రపంచంలో ఎంత దాతృత్వం. కరుణ ఉన్నాయి!"

"నా దొంతు మా వంశాలు ఏడు వడతలు వేసి చిప్పినా కలెక్టరు లేరు. వారి ప్యూన్ కూడా పుట్టలేదు ఇంతవరకూ!"

"ప్రపంచమంతా పెద్దవాళ్ళే నన్నమాట ...అందుకే కలెక్టర్లు, మంత్రులు కొంచెంమంది మాత్రమే వున్నారు...." జ్వరం తగిలినట్లనిపించింది చలపతికి,...

వచ్చిన వాళ్ళందరూ వెళ్ళిపోయాక. 'బొమ్మలపెళ్ళిలా అయింది. నా తల్లికి !' అనుకుంటూవచ్చిన చలపతి భార్య మంచంమీద కట్టెలా పడున్న చలపతిని ఓ క్షణం చూసి, 'వెర్రిబాగుల మనిషి' అనుకుంటూ, దావచుట్టలా వాలిపోయిన పిల్లల్ని .... మూర్తి. సీత. ..రాముడు, వెంకుగాడు, బుల్లిది అని పేరు పేరునా జనుగుర్ని లెక్క పెట్టుకుని. అప్పుడే సినిమా నుండి వచ్చిన దాన్ని చూసి అన్నం పెట్టడానికని వంటింట్లోకి వెళ్ళింది. చలపతి మరి అన్నానికి లేవలేదు. ఆ రాత్రి

కలత్తగా నిద్రపోయాడు చలపతి ఆ రాత్రి.

నిద్రనిండా కలలు .... కలంనిండా .... మనుషులు .... వర్షంలో తడుస్తూ . ఎండల్లో ఎండుతూ పైకప్పుమీద వాలిపోతూ .... మనుషులు పిచ్చిమనుషులు.... రేషన్ షాపు .... పాలబూతు ..సీదలపాట్లుసినిమా.... సినిమా దగ్గర పడుచుర్చి .... బెజవాడ స్టేషన్ దగ్గరొచ్చేటప్పు డెదురయ్యే కొండల్లా దాని గుండెలు..... కలెక్టరు .... పోలీసులు .... మంత్రులు మంత్రసాన్లు .... పోయిన లక్ష్మీదేవి .... ఒకరేఖిటి. అందరూ కనబడ్డారు. చివరి కలలోకం కట్టరు మనవడు....

తెల్లవారకట్ట ఐదుగంటలప్పుడు మెలకువ వచ్చింది, కౌతవం గది తలుపు తెరుచుకుని, దేనికి పంటంటి బిడ్డనిచ్చేందుకు తన ప్రయత్నం తను చేశాననే తృప్తితో బయటపడింది చిట్టి తల్లి .... తెరచివున్న తండ్రి కళ్ళవంక సిగ్గుతో చూసి తల వంచుకువెళ్ళింది.

'మొహం కడుక్కోండి ....నీళ్ళు పెట్టాను' చలపతి మొహం కడుక్కున్నారు.

'వేడిన్నీళ్ళున్నాయి. నీళ్ళు పోసుకోవడం కానీండి నాన్నా!'

చలపతి స్నానం అయింది.

'చిన్న సినిమాహాల్లో బ్యాంకు మేనేజరు కొడుకు స్నేహితుడట్యాట నాన్నా.... బ్యాంకులో ఖాళీయున్నాయట'

'ఉద్యోగం దొరకొచ్చునన్నమాట'—చలపతి ఆలోచన.

'అల్లుడు కూడా తయారుగా వున్నారు. భోజనానికి లేవండి.'

చలపతి భోజనం కానిచ్చాడు.

వంకాయ పెరుగుపచ్చడి .... .... చలపతికి యిష్టం....ఉల్లిపాయ పులుసు.... చలపతికి ప్రాణం.... పెరుగు ... చలపతికి వరం....

'ఇదుగో తమలపాకు వేసుకోండి'

తాంబూలం వేసుకున్నాడు చలపతి.

పంచె మరోసారి ఊడదీసి చక్కగా కుచ్చెళ్ళుపోసి కట్టుకున్నారు చలపతి. తల దువ్వుకుని, చెప్పుల్లో కాళ్ళుదూర్చి తిరిగ్గా బయలుదేరాడు.

'చిట్టితల్లి కడుపున కలెక్టరే పుడ్తాడేమో!' అనిపించిందెందుకో చలపతికి.

'నేనూ వస్తున్నానండి! అంటూ అల్లుడుకూడా చెప్పులేసుకున్నాడు.

'ఈ రోజు సెలవుపెట్టక పోయావుటోయ్?'

'లేదండి! యివ్వాళ. ఓవర్ టైమ్ కూడానూ!'

'వర్షం వచ్చేట్టుందే!' అన్నాడు ఆకాశం కేసి చూసి అల్లుడు..

ఓసారి వెనక్కి తిరిగి చూశాడు. చిట్టితల్లి కళ్లు, అల్లుడి కళ్ళు, కలెక్టరుగారి క్యాంటీన్ కళ్ళ నకళ్ళు.

'పెద్దగా పడేటట్లు లేదు !' అంటూ అడుగేశారు చలపతి.

సన్నటి తుప్పర పడుతోంది.

వర్షంలో తోడుగా వెళ్తున్నారు గుమాస్తా చలపతి, గుమాస్తా అల్లుడు.

గత మూడు సంవత్సరాలుగా "తెలుగు జ్యోతి" నిరాటంకంగా ప్రచురింపబడుతున్నది. ఇందులో ప్రచురింపబడుతున్న వ్యాసములు, కథలు, వ్యంగ్య చిత్రములు, వార్తలు, హాస్య సంభాషణలు, గేయములు, ప్రత్యేక వ్యాసముల గురించి మీ అభిప్రాయములను తెలుపండి. మీకు ఉపయోగం చేకూర్చే విధముగా జ్యోతిని తీర్చి దిద్దుతాం. ప్రయత్నం చేస్తాం. మీ రచనలను తప్పక పంపండి.

BE ACTIVE & PARTICIPATE

కాలంలో బంధించేది, శరీరంలో ప్రవేశపెట్టేది "మాయ" అనబడే ఒక విచిత్రమైన శక్తి!!

ఈ మాయ దాని ప్రభావాన్ని మనపై ముఖ్యంగా ఆరు విధాలుగా చూపెడుతుంది.

[illegible]

1. కోరిక
2. భయము
3. అసహ్యము
4. దుఃఖము
5. సుఖభోగము
6. మృత్యువు.

ఈ ఆరు భావనలు అంతరాత్మని కట్టిపడేసి జీవునిగా బద్ధుని చేస్తున్నాయి. (పశుభావాలు; ఆరు శత్రువులు).

పంచకోశాలు : ఈ మాయవల్ల నే శరీరంలో చక్రాలూ, నాడులూ ఏర్పడుతున్నాయి. దీపం చుట్టూ లాంతరుగ్లాసు వలె ఆత్మను చుట్టుకొని, 'సూక్ష్మశరీరము' - కారణ శరీరము మనోమయ శరీరము, 'విజ్ఞానమయ శరీరము' - ఇలా ఉల్లిపాయలోని పొరల్లాగ ఏర్పడతాయి. వానివల్ల నే జన్మ మరణ బాధలు కలుగుతాయి. ఇవి పంచకోశాలని వేదము తెలుపుతోంది.

అనేక జన్మలలో విజ్ఞానిగా, సాధకుడిగా, ముందుకు ప్రయాణించే జీవుడు తనమనస్సు పావనం చేయబడి స్వార్థం పోయి అంతరాత్మగా నిలచి, తన గతకర్మ నశించి ఆత్మ సాక్షాత్కారాన్ని చేరుకోగలడు. అది లేనివాడు సుడిగుండంలో చిక్కుకున్న తెప్పలాగ గుండ్రంగా తిరుగుతూ కాలంలో చిక్కుకుని జననం, మరణం అనే సుడిలో లాగబడి భయం, బాధలు అనబడే 'నరకం' లోకి తన్నుకుపోబడుతున్నాడు.

శరీరానికి జరిగే సుఖదుఃఖాలు తనకే జరుగుతున్నట్లు భయపడతాడు. మరణిస్తున్నానని దుఃఖిస్తున్నాడు. క్రమంగా బాధలు భరించలేని తీవ్రతను పొంది జీవితాన్ని నరకం చేస్తాయి. ఇది మోక్షానికి వ్యతిరేకమైన స్థితి. బంధము మోక్షానికి వ్యతిరేకము.

జీవించడానికి కావలసిన తెలివితేటలలోనే బ్రతుకుతూ ఈ జీవితానికి సంబంధించని ఆధ్యాత్మికత అనేది ఒకటి ఉంటుందని, అది బ్రతుకు తెరువుకు సంబంధించినది కాదన్నీ, కానవరో, ఎందుకు పుడుతున్నాడో అనుభవంతో తెలుసుకునే విజ్ఞానమని తెలియకపోవడమే ఈ మర్త్యకష్టాలతో నిండిన భయంకరమైన బంధస్థితి (జీవుడు బద్ధుడు) జీవిత లక్ష్యం గురించి యోచనలేనివానికి ఈ నరకం తప్పదు.

జీవిత లక్ష్యం :- 'జీవిత లక్ష్యం' అంటే మనం పెట్టుకున్న లక్ష్యం అనికాదు అర్థం! మనం ఏర్పాటు చేసుకున్న లక్ష్యం. ఉద్యోగం, చదువూ, తిండి ఈ శరీరానికి సంబంధించినవి. అసలు జీవితలక్ష్యం అంటే ఈ శరీరంలోపల, మన వెనుక, బుద్ధికిపైన అంతరాత్మ ఎలా వెలుగుతున్నదో తెలుసుకోవడం!! అది తానై అనుభవంలో ఐక్యభావం పొంది చూసేదే, తానై చూసే అమృతానుభవము ఇది.

అతిసూక్ష్మంగా, అతిక్లుప్తంగా ఆధ్యాత్మిక విజ్ఞానం గురించి చెప్పాలంటే దీనిలో వివరాలు, విశేషాలు శాఖలుగా విస్తరించి ఉన్నాయి. ఈ ఆత్మజ్ఞానం యొక్క వ్యాప్తియే ఆధ్యాత్మిక విజ్ఞానం! దాన్ని గురించి తెలిపేదే సనాతన ధర్మం. వేదకాలఋషులు అనుభవంతో దర్శించిన జాతి, మత, విభేదాలకు అతీతమైన శాశ్వతమైన "అనుభూతి" ఇదియే!.

సనాతన ధర్మమైన హిందూమతము యొక్క సందేశం ఇదే!!

దీన్ని అనుభవించినవాడు విశ్వవ్యాప్తి పొందిన మానవుడవుతాడు (Universal Man). అతడు ఏ ఒక్క కాలానికి, ఏ ఒక్క దేశానికి చెందడు. మానవజాతి యావత్తు అతడి శరీరమే. ఈ విశ్వం యావత్తూ అతని వ్యక్తిత్వమే. ఇదే సనాతన ధర్మంలోని రహస్యం.

# SAPNA SAREES & APPLIANCES

ONE STOP SHOPPING



FOR YOUR NEEDS

**LOW, LOW PRICES ON**

**110–220 Volts**

**Electrical &**

**Electronic Appliances**

అందమైన చీరలు
సరసమైన ధరలు

**Watches**
**Cameras**
**Vedeos • TV's**
**Luggages**
**Pens, etc.**

*Mail Orders Accepted.*

★ ★ **116 East 28TH Street** ★ ★

(Between Park & Lexington Avenues)

New York, NY 10016

**Tel: (212) 689–6182**

Sam and Raj

Appliance Discount Center

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES—UP TO 45% OFF

•

LARGE SELECTION OF SONY TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & COM CORDERS

•

CANON COPIER

•

OPEN 7 DAYS

(718) 651-6969

(718) 446-1004

WE CARRY ALL OF THESE ITEMS — PLUS MUCH MORE
SELECTIONS AT VERY COMPETITIVE SAVINGS!

37-08 74th ST., JACKSON HTS., QUEENS

NEW YORK 11372